తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 159 పేజీలు: 12 వెల: 6.50





SHOWROOM: ANDHRA PRADESH: RENAULT GUNTUR Ph: 8860086167.

09-07pg2exHMNWJQEBPGOL_09-07pg2exHMNWJQEBPGOL.qxd 09/Jul/26 12:04 AM Page 1




బుధవారం ఇండొనేసియాలో ప్రంబనన్ ఆలయ పరిరక్షణ ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని మోడీ

# విజయవాడలో ఎన్ఐఎ సోదాలు

>> సోదాలు జరుపుతోంది. విజయవాడ వించిపేటకు చెందిన బైక్ డ్రైవర్‌మహమ్మద్ రహ్మతుల్లా షరీఫ్ సోషల్ మీడియా వేదికల ద్వారా జిహాదీ కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నట్లు గుర్తించి విజయవాడ టూ టౌన్ పోలీసులు ఈ ఏడాది మార్చి 22న అరెస్ట్‌చేశారు. విచారణలో భవానిపురానికి చెందిన మహమ్మద్ డానిష్ మహంతిపురానికి చెందిన మీర్జా సోహైల్ బేగ్‌లతో కలిసి వీరు ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రణాళికలు వేస్తున్నట్లు తేలింది. ఈ నెట్‌వర్క్ పరిధి ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించి ఉండటంతో, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మే 13, ఎన్ఐఎ విచారణ ప్రారంభించింది. ఈ ఏడాది మార్చి నెలలో విజయవాడలో అరెస్టైన ముగ్గురు ప్రధాన నిందితులకు ఎవరెవరితో సంబంధాలున్నాయో తెలుసుకునేందుకు సోదాలు చేస్తున్నారు. నిందితుల ఇళ్లు గతంలో వారు సంచరించిన ప్రాంతాలలో డిజిటల్ ఆధారాలు, కమ్యూనికేషన్ డివైజ్‌లు, ఆర్థిక లావాదేవీల పత్రాలను సేకరణపై దర్యాప్తు అధికారులు దృష్టి సారించారు. వించిపేట ప్రాంతంలో ఉగ్రవాద అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించడం వరుసగా ఇది మూడో పర్యాయం. ఈ ముఠాకు కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, బిహార్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లోని మొత్తం 13 మంది నిందితులతో సంబంధాలు ఉన్నట్లు స్పష్టమైంది. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ బేగం సహా ఇప్పటివరకు మొత్తం 12 మందిని నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులంతా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. కోర్టు అనుమతితో నిందితులను కస్టడీలోకి తీసుకున్న అధికారులు విచారణను మరింత వేగవంతం చేశారు. ప్రస్తుతం అరెస్టుఅయిన నిందితులంతా రాజమహేంద్రవరం సెంట్రల్‌జైలులో రిమాండ్‌లో ఉన్నారు.

# డైట్ ఛార్జీలు పెంపు

>> ఈయేడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపజేయాలని సిఎం స్పష్టం చేశారు. బలహీనవర్గాల విద్యార్థుల కోసం డైట్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు..**

సంక్షేమ శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సిఎం స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున గురుకులాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని వ్యాఖ్యానించారు. "హాస్టళ్ల స్థానంలో గురుకులాల నిర్మాణం చేపట్టేందుకు పెద్దపీట వేయాలి. రెసిడెన్షియల్ స్కూళ్లల్లో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో విశ్లేషించాలి. బయో డైవర్శిటీ పార్కుల తరహాలో గురుకులాలను నిర్వహించాలి. మెరుగైన వసతులు, మౌలిక సదుపాయాలతో గురుకులాలను నిర్మిద్దాం. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల మెయింటెనెన్స్ గ్రాంట్ ఇవ్వాలి. దీని నిమిత్తం రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. హాస్టళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ఉన్నత విద్య, పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఐఐటి, ఎన్ఐటి, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇప్పించాలన్నారు. పోటీ పరీక్షలకు గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. విద్యతో సమానంగా శిక్షణ అందించాలి. బెస్ట్ టీచర్స్ నియమించి క్వాలిటీ ట్రైనింగివ్వాలి. హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటూ ప్రతిభ కనబరిచే ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఈ మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ప్రారంభించండన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను మ్యాపింగ్ చేసి... నైపుణ్యం పెంచి పారిశ్రామిక అవసరాలకు వర్క్‌ఫోర్స్ సిద్ధం చేయాలి. హాస్టళ్లు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఓ వైద్య విభాగాన్ని ఏర్పాటు చేయాలి. సంక్షేమ హాస్టళ్లను ఎన్ఆర్ఐలు అడాప్ట్ చేసుకునేలా వారితో సంప్రదింపులు జరపాలి. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో పూర్వ విద్యార్థుల నెట్ వర్కింగ్ చేయాలి. రెసిడెన్షిల్ స్కూళ్లు, గురుకులాల్లో స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి విద్యా, వైద్య సేవలు అందించే వాళ్లకి అవకాశం కల్పించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.ప్రభుత్వ పరంగా అందించే సాయమే కాకుండా... వారి అభివృద్ధికి ఏమేం చర్యలు తీసుకోవానే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి. ఈ మేరకు వివిధ కుల కార్పొరేషన్ల బై లాస్ మార్చే అంశాన్ని పరిశీలించండి. బ్రాహ్మణ కార్పొరేషన్ విధానాలను మిగిలిన కార్పొరేషన్లు కూడా అవలంభించేలా చర్యలు తీసుకోవాలి. జీ రామ్ జీ ద్వారా అంగన్వాడీ భవనాలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. ఈ సమీక్ష సందర్భంగా సంక్షేమ శాఖల్లో తాము తీసుకున్న చర్యలను మంత్రులు, అధికారులు వివరించారు. కొందరు విద్యార్థులు హోం సిక్‌కు గురవుతున్నారని.. అలాంటి విద్యార్థుల కోసం తల్లిదండ్రులతో మాట్లాడేలా స్మార్ట్ కార్డ్ బేస్డ్ టెలీఫోన్ వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. తల్లిదండ్రులతో రోజులో 4 నిమిషాలు మాట్లాడుకునే సదుపాయం కల్పించామని తెలిపారు. సాస్కి కింద సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లలో రూ.120 కోట్లతో ఆర్వో ప్లాంట్లు, టాయిలెట్స్ సహా ఇతర మోళిక వసతులను కల్పించే పనులు చేపట్టామని వివరించారు. ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు పూర్తి చేశామన్నారు.ఈ నెలాఖరు నాటికి టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేస్తామని సీఎంకు అధికారులు వివరించారు.


బుధవారం సౌత్ కొరియా సియోల్ నుంచి రైలులో బుసాన్ ప్రయాణిస్తున్న మంత్రి నారా లోకేష్

# బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖ!

>> వెంచర్ క్యాపిటల్ అంతర్భాగాలుగా ఉన్నాయని చెప్పారు. కొరియాలో 398 దేశీయ శాఖలు, చైనా, భారత్, ఆగ్నేయ/మధ్య ఆసియాలలో 75అవుట్ లెట్లు కలిగి ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.దక్షిణ కొరియాలోని మూడు ప్రాంతీయ ఫైనాన్షియల్ హోల్డింగ్ గ్రూపులలో ఒకటిగా ఉన్న బిఎన్ కె ఫైనాన్షియల్ గ్రూప్ ఏకీకృత ఆస్తులు 101.9 బిలియన్లు (రూ.9.64 లక్షల కోట్లుగా ఉన్నాయి.)

**బుసాన్‌లో అపెక్స్ కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయ కేంద్రం..**

సౌత్ కొరియాలో ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్‌లో ఎపిఇడిబి ఆధ్వర్యాన అపెక్స్ - కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయక, అనుసంధాన విభాగంను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ ప్రారంభించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తిచూపే కొరియా సంస్థలకు, ఎపి ప్రభుత్వానికి మధ్య అపెక్స్ కొరియా అనుసంధానకర్తగా పనిచేస్తుందని మంత్రి లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో యూనిట్లను ఏర్పాటుచేసిన సంస్థలకు అవసరమైన సేవలను కూడా అపెక్స్ కొరియా అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఎపిఇడిబి సీఈవో సగిలి షన్మోహన్, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, పరిశ్రమలశాఖ కమిషనర్ శుభం బన్సాల్, సౌత్ కొరియాకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

**మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ తయారీ సంస్థ షూఆల్స్ ఫ్యాక్టరీని సందర్శించిన లోకేష్**

బుసాన్ లోని ప్రఖ్యాత మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ తయారీ సంస్థ షూఆల్స్ ఫ్యాక్టరీని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. రక్త ప్రసరణను ఉత్తేజపరచడం, కండరాల అలసటను తగ్గించడానికి మెడికల్ మాగ్నెటిక్ జనరేటర్లు, చిప్‌ల అంతర్నిర్మిత టెక్నాలజీతో షూస్ తయారీ విధానాన్ని మంత్రి లోకేష్ ఆసక్తిగా తిలకించారు.

**రైలులో బుసాన్ బయలుదేరిన మంత్రి నారా లోకేష్..**

పారిశ్రామికవేత్తలతో భేటీల అనంతరం తిరిగి సియోల్ రానున్న యువనేత. సౌత్ కొరియాలో ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్ నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సియోల్ నుంచి రైలులో బయలుదేరారు. బుసాన్ లో ఎపిఇడిబి ఆధ్వర్యాన ఈ ఉదయం అపెక్స్ - కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయక, అనుసంధాన విభాగంను మంత్రి లోకేష్ ప్రారంచారు. తర్వాత కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. అనంతరం బీఎన్‌కే ఫైనాన్షియల్, బూయాంగ్ గ్రూప్, హ్యుంగ్ సాంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి బృందాలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. పారిశ్రామికవేత్తలతో సమావేశాల అనంతరం సాయంత్రం షూఆల్స్ ఫుట్ వేర్ ఫ్యాక్టరీని సందర్శిస్తారు. అనంతరం బుసాన్ నుంచి రాత్రికి తిరిగి సియోల్ చేరుకుంటారు.

# తుంగభద్రకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో

## డ్యాం పైభాగంలో భారీ వర్షాలు

## హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం పై భాగంలో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రాయలసీమలోని హెచ్ఎల్సి, ఎల్ఎల్సి ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అనంతపురం జిల్లాలోని హెచ్ఎల్సి ఆయకట్టు రైతులు, కర్నూలు జిల్లాలోని ఎల్ఎల్సి ఆయకట్టు రైతులు తుంగభద్ర జలాల కోసం ఎదురు చూస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, విత్తనమే సరిగా వేసుకోని పరిస్థితి ఉండటం, విత్తనం వేసుకున్నా పంట సరిగా మొలకెత్తలేక పోవడంతో వర్షంపై ఆధార పడ్డ రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో జలాశయాల్లోకి కూడా నీరు రాకపోవడంతో గత కొద్ది కాలంగా ఆందోళనలో ఉన్న రైతులు, నీటి పారుదల శాఖ అధికారులకు తాజాగా తుంగభద్ర జలాశయం పై భాగంలో కురుస్తున్న వర్షాలు వారిలో సంతోషాన్ని కలిగిస్తున్నాయి. తుంగభద్ర జలాశయంలో మొన్నటి వరకు 105.788 టీఎంసీలకుగాను కేవలం 9. టిఎంసిల నీరు మాత్రమే ఉండేది. గత కొద్ది రోజులుగా తుంగభద్ర జలాశయంలోకి ఇన్‌ఫ్లో పెరుగుతూ రావడంతో బుధవారం నాటికి 11.217 టిఎంసిల నీరు నిల్వ ఉంది. బుధవారం నాటి టిబి డ్యాంలోకి వచ్చిన ఇన్‌ఫ్లోను పరిశీలిస్తే 24,009 క్యూ సెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఇదే వర్షాలు కొనసాగితే తుంగభద్ర జలాశయంలోకి నీరు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, రైతులు ఆశిస్తున్నారు. గత సంవత్సరం ఇదే సమయానికి రోజు 52,423 క్యూ సెక్కుల నీరు డ్యాంలోకి వస్తుంటే 61,145 క్యూసెక్కుల నీరు బయటికి వదిలారు. గత ఏడాది ఇదే రోజుకు టిబి డ్యాంలో 75.934 టిఎంసిల నీరు నిల్వ ఉండేది. దీనిని బట్టి గత ఏడాది వర్షాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. గత పదేళ్ల టిబి డ్యాం నీటి లెక్కలను పరిశీలిస్తే గత పదేళ్లలో సగటున ఈ రోజుకు 27.749 టిఎంసిల నీరు ఉండేదని లెక్కలు చెబుతున్నాయి. దీనిని బట్టి గత ఏడాదితో పోల్చినా గత పదేళ్ల నీటి లెక్కలను పరిశీలించిన ఈ ఏడాది టిబి డ్యాంలో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని చెప్పవచ్చు. అయితే గత వారం రోజులుగా తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తుండటంతో తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో పెరిగే అవకాశం కనిపిస్తోంది. జలాశయం పై భాగంలో తీర్థహల్లి, శివమొగ్గ, తదితర ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల నదులు ప్రవహిస్తున్నాయి. శివమొగ్గ పట్టణం వద్ద ఉన్న తుంగ నది ప్రవాహం దాదాపు బుధవారం నాటికి 40 వేల క్యూ సెక్కులకు చేరుకుందని తెలుస్తోంది. తుంగ, భద్ర నదుల నుంచి నీరు ఎక్కువగా వస్తుండటంతో హెచ్ఎల్సి, ఎల్ఎల్సి రైతుల ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తుంగభద్ర జలాశయంలో నీరు పెరిగితే అనంతపురం జిల్లాలోని మంచి నీటి పథకాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, మంచి నీటి పథకాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వవచ్చని అధికారులు ఆలోచిస్తున్నారు. ఇదే సమయంలో ఖరీఫ్ సీజన్‌లో అనంతపురం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సరైన వర్షాలు రాకపోవడంతో విత్తనం వేసుకున్న రైతులు ఒక విధంగా ఇబ్బంది పడుతుంటే విత్తనం వేయని రైతులు మరో రకంగా ఇబ్బంది పడుతున్నారు. అనంతపురం జిల్లాలో జూన్ నెలలో సగటున 61.2మి.మీ. వర్షం పడాల్సి ఉండగా, 68.4 మి.మీ వర్షం పడింది. అన్ని మండలాల్లో జూన్ నెలలో విస్తారంగా పడక పోవడం వల్ల ఎక్కువ మంది రైతులు వర్షాభావ పరిస్థితి వల్ల ఇబ్బంది పడుతున్నారు. జులై నెలలో ఇప్పటి వరకు సగటున 9.9 మి.మీ వర్షం పడాల్సి ఉండగా, ఒక మి.మీ వర్షం మాత్రమే పడి, 89.7 మి.మీ వర్షం తక్కువగా పడినట్లు నమోదైంది. అనంతపురం జిల్లాలోని 32 మండలాల్లో కేవలం 10 మండలాల్లో మాత్రమే ఒక మోస్తరు వర్షం పడినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఎక్కువ మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్ నెలలో ఉష్ణోగ్రతలు పూర్తిగా మారిపోయి ఎండా కాలం ఉన్నట్లు పరిస్థితులు తలదించాయి. జూన్ నెలలో ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల వర్షం సరిగా రాలేదని చెప్పవచ్చు. జులై నెలలో అప్పుడప్పుడు మేఘాలు పలకరించినా గాలి వేగం ఎక్కువగా ఉండటం వల్ల వర్షాల జాడే కనిపించడం లేదు. ఏ గ్రామంలో చూసినా రైతులు నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కరువు కాటకాలు వచ్చినప్పుడు గతంలో పాలక ప్రభుత్వాలు ఇన్‌పుట్ సబ్సిడి, పంటల భీమా కింద నష్ట పరిహారం యిచ్చి రైతులను ఆదుకునేది. ఆ దిశలో కూటమి ప్రభుత్వం ముందస్తుగా తగిన చర్యలు తీసుకునేందుకు గట్టి ప్రయత్నం చేయాలి. ఆ దిశలో అధికారులకు, వివిధ, సంబంధిత అధికారులకు, పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు ప్రత్యేకమైన ఆదేశాలు యిచ్చి యుద్ధ ప్రాతిపదికన అమలుకు శ్రీకారం చుట్టాలని రైతులు ఆశిస్తున్నారు.

# కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

>> మంత్రి కొల్లు రవీంద్ర దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లుపెద్ది రాజుతో కలిసి ఆరుగురి బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులను ఒక్కొక్కరికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో వారు ఒంటరివారు కాదని, కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన ప్రతి సహాయ సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.అలాగే గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం గత మూడు రోజులుగా నిరంతరాయంగా గాలింపు చర్యలు చేపట్టిన నేవీ, కోస్ట్ గార్డ్, ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు అన్ని సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది చేసిన సేవలను ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, బోటు అసోసియేషన్ సభ్యులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# భారీగా పొగాకు కొనుగోళ్లు

>> తోడు ఎగుమతులు కూడా తగ్గాయని తెలిపారు. అయినప్పటికీ కొనుగోళ్లు కొనసాగిస్తామని కంపెనీల ప్రతినిధులు వెల్లడించారు. పొగాకు బహిరంగ మార్కెట్ లేకపోవడం సమస్యను తీవ్రం చేశాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే కంపెనీలు 142 మిలియన్ కేజీలకు ఇండెంట్ ఇవ్వగా, రైతులు 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేశారన్నారు. దీంతో ధర పతనం కావడం, కొనుగోళ్లు లేకపోవడం జరిగిందని తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 17 రోడ్లకు పచ్చజెండా

>> ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని కలిసి విజ్ఞాపన పత్రాలు అందజేశారు,అయిన తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఫిబ్రవరి 18న చింతూరు ఐటిడిఎ కార్యాలయాన్ని ముట్టడించారు. దాంతో స్పందించిన చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీని పూర్తి చేయడంతో పాటు రహదారుల నిర్మాణానికి కావలసిన అనుమతులు తీసుకోని రావడంలో ఆయన చేసిన కృషి అభినదనీయం. పోలవరం జిల్లా చింతూరు ఐటిడిఎ పరిధిలో 1.చింతూరు మండలం కనుసులూరు నుంచి లక్కవరం వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం,2. చింతూరు మండలం నరసింగ పేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుందులూరు మీదుగా గుల్లేటి వాడ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం,3. చింతూరు మండలం సర్వేల నుంచి పేగ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం. ఈ రహదారి నిర్మాణం కోసం నష్టపోతున్న అటవీ భూమికి బదులుగా 23.8 హెక్టర్ల భూమిని చింతూరు మండలంలోనే కేటాయించారు. 4.చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి నుంచి మల్లంపేట వరకు 13 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా ఈ రహదారుల నిర్మాణం అటవీశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయింది. కొన్ని రహదారులు 2019లో టెండర్లు పిలవగా మరికొన్ని రహదారులకు 2020లో టెండర్లు పిలిచారు. ఇవి గాక చింతూరు ఐటిడిఎ పరిధిలోని 5.కూనవరం మండలం భగవాన్ పురం నుంచి కొత్త కారుమానుకొండ వరకు మరో రహదారి,6. ఎటపాక మండలం ఆర్ అండ్ బి రహదారి నుంచి గొల్లగుప్ప వరకు మరో రహదారి,7. పోలవరం జిల్లా దేవి పట్నం మండలం ఆకూరు నుంచి మామిడివలస వరకు మరో రహదారి, ఈ రహదారి నేషనల్ పార్క్ పరిధిలో ఉంది.8. పోలవరం జిల్లా రంప చోడవరం ఐటిడిఎ పరిధిలోని మారేడిమిల్లి మండలం వేటుకూరు నుంచి సిరిపురం వరకు 8 కిలోమీటర్ల రహదారి,9. పల్నాడు జిల్లా ఎస్సీ అగ్రహారం నుంచి చిన్నయ్యపాలెం వరకు రహదారి,10. కాకినాడ జిల్లాలో వెల్లంగి నుంచి పెద్దూరు వరకు,11. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం గురుగుమిల్లి నుంచి పూచికగొంది వరకు, 12. ఏలూరు జిల్లా పోలవరం మండలం వింజరం నుండి ఉద్దసపల్లి వరకు రహదారి నిర్మాణం, 13. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కెపి రోడ్డు నుండి వీరన్నపాలెం వరకు,14. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం చింతపల్లి నుంచి ఒరింక వరకు మరో రహదారి,15. ఏలూరు జిల్లా ఎల్ అండ్ డిపేట నుండి గుమ్మలూరు వరకు మరో రహదారి, 16. విజయనగర జిల్లా బొబ్బిలి మండలం కేశవయ్యవలస నుంచి ఎస్ఎం రోడ్ వరకు మరో రహదారి,17. విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం వీఎ రోడ్డు నుండి గుణపాడ్ వరకు రహదారి.మొత్తం ఈ రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ నుండి అభ్యంతరాలు ఉండడంతో ఈ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన అటవీ భూములను మరో ప్రాంతంలో అటవీ శాఖకు కేటాయించాల్సి ఉంటుంది. ఈ రహదారుల నిర్మాణానికి ఆటంకం లేకుండా ఉండటం కోసం కాకినాడ జిల్లా సముద్ర తీరంలో మడ అడవుల్లో అటవీ శాఖకు భూములు కేటాయించిన ఆ భూములు సముద్రమట్టం వల్ల మునిగిపోతుండటంతో అక్కడ అడవుల పెంపకం కుదరని అటవీ శాఖ అభ్యంతరాలు పెట్టింది.దాంతో రహదారుల నిర్మాణం ఆగిపోయింది. రహదారుల నిర్మాణం ఆగిపోవడంతో సుమారు 25వేల కోట్ల రూపాయలు నిధులు రాష్ట్రం నుంచి కేంద్రానికి తిరిగి వెళ్లిపోయాయని సమాచారం.చివరకు చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారితో పాటు పోలవరం జిల్లా కలెక్టర్ వివిధ జిల్లా కలెక్టర్లతో పాటు వివిధ శాఖల అధికారులు రహదారుల నిర్మాణానికి అవసరమైన భూమిని అటవీ శాఖకు అప్పగించడం కోసం ఉన్నత స్థాయిలో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లటంతో ఎట్టకేలకు సమస్యకు పరిష్కారం లభించింది.

# పల్లెల్లో కరెంట్.. కటకట

## వాన చుక్క లేక పంట వాడుతోంది

## పొలం చూడ బుద్ధి కావటం లేదు

**అనంతపురం, జులై 8, (ప్రభాత వార్త బ్యూరో):** ఎలినినో ప్రభావం పల్లెల్లో ఇప్పుడు అక్షరాలా కనిపిస్తోంది. టీవీల్లో, పేపర్లో ఎలినినో అదిగో ఇదిగో అంటుంటే ఏమో అనుకున్నాము ఇప్పుడు వానలే పడకపోవడం తో పొలాలు చూస్తే బాధేస్తుందని , పొలం వైపే వెళ్లడం లేదని రైతులు బాధ తో చెబుతున్నారు. సరిగా భూమి పదును కాకపోయినా అదును దాటి పోతోంది అని, విత్తనం వేసాక కొద్ది పాటి వర్షం వస్తే అవే మొలక ఎత్తుతాయని విత్తనం వేసి ఇప్పుడు ఇబ్బంది పడాల్సి వస్తోంది అని,భూముల్లో పంట సరిగా మొలక ఎత్తలేదని, మొలక ఎత్తింది కూడా వాడు పడుతోంది అని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాను.. ప్రభాతవార్త ప్రతినిధి మంగళవారం యాడికి మండలం లోని యాడికి, రాయలచెరువు,వి. కొట్టాల పల్లె,వేములపాడు లలో పర్యటించి పంట పొలాలు చూడడంతో పాటు కొందరు రైతులతో ముచ్చటించడం జరిగింది. రైతులు ఎక్కడ చూసినా నిరాశ నిస్సహాలతో ఉన్నారు. ఆ గ్రామాల్లో పత్తి పంట ఎక్కువగా వేశారు. గత మూడు నాలుగు ఏళ్లుగా పత్తి పంట దిగుబడిలో గాని, ఒక రకమైన గిట్టుబాటు ధరలు వస్తుండడంతో వేరుశనగ పంటను దాదాపు పూర్తిగా తగ్గించి పత్తి పంట వైపు అడుగు వేశారు. ఒకప్పుడు పెద్ద వడుగురు మండలంలో రైతులు పత్తి ఎక్కువగా వేసేవారు ఇప్పుడు పెద్ద ఒడుగూరుతో పాటు యాడికి, , తాడపత్రి రూరల్ తదితర మండలాల్లో రైతులు పత్తి సాగు వైపు ఎక్కువగా ముగ్గు చూపుతున్నారు . ఈ నేపథ్యంలో యాడికి మండలం లో పంటల పరిస్థితిని పరిశీలిస్తే పంటలు సరిగా మొలకెత్తడం లేదు. మొలకెత్తినవి వాడిపోవడం, ఎండిపోవడం జరుగుతోంది.. జులై, ఆగస్టు నెలలో సరైన వర్షాలు రావని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఏడాది పత్తి పంట పండుతుందా లేదా అన్నది వాళ్లలో అనుమానం వెంటాడుతోంది. సరిగా మొలకవేత్తని చోట మళ్లీ పత్తి విత్తనాలు పెట్టేందుకు కొందరు రైతులు ప్రయత్నం చేస్తున్నారు. కొందరు రైతులు సరిగా మొలకెత్తని ప్రాంతాలను చెడగొట్టి వేరే పంట వేసుకుని ఆలోచనలో ఉన్నారు. పంట నష్టపోతే ఈ ఏడాది అయినా ఇన్ సబ్సిడీ, బీమా కింద నర్స పరిహారం ఇస్తుందా అని ఆశించే రైతులు కూడా ఉన్నారు.. యాడికి మండలంలోని వి. కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులను ముచ్చటించగా రాచమల్ల లావణ్య అను మహిళా రైతు మాట్లాడుతూ మాకు ఉన్న భూమిలో ఎక్కువ భాగం పత్తి పంట వేశాం. విత్తనం వేసినప్పటినుంచి వర్షాలే రాలేదు. అందరు రైతులు విత్తనాలకు ,ఎరువులకు ఎక్కువగా ఖర్చు పెట్టారు. చిన్నపాటి వాన కూడా రాకపోవడంతో పసి పంట సరిగా లేదని అందరూ చెబుతున్నారని, అందుకు చేను మొహమే చూడలేదని, చేను చూస్తే బాధేస్తాదని అక్కడికి వెళ్లడం లేదని ఆమె ఆవేదనతో చెప్పారు. దస్తగిరి అనే మరో రైతు మాట్లాడుతూ చేనులో పంటలు చూస్తే కడుపు తరుక్కుపోతుంది ఇచ్చిన వేసినప్పుడు నుంచి దోస్లు పారే వర్షం కూడా రాలేదు. బండలు తరిసినట్లు చుట్టూ చూపుగా రెండు, మూడుసార్లు అయినా మొలకెత్తిన పత్తి మొక్కలు బతుకుతాయి అంటే ఆకాశంలో మేఘాలు రావడం గగనం అయిపోయిందన్నారు.

# నిరంజన్ మృతి

>> ర్శించిన సంగతి తెలిసిందే. మంచానికే పరిమితమైన నిరంజన్ పక్కన కూర్చుని, అతడిని ఆత్మీయంగా హత్తుకుని పవన్ కళ్యాణ్ ధైర్యం చెప్పారు. నిరంజన్ గతంలో పవన్ కళ్యాణ్ పాటలకు వేసిన డాన్స్ వీడియోలను చూసి మురిసిపోయారు. అంతా తనను ప్రేమగా 'చోటా గబ్బర్ సింగ్' అని పిలుస్తారని నిరంజన్ చెప్పగా.. పవన్ ఎంతో సంతోషించారు. ఈ క్రమంలోనే తామిద్దరం కలిసి 'ఓజీ' సినిమా చూద్దాం.. నేను ఒకవేళ 'ఓజీ 2' తీస్తే అందులో నువ్వే నా స్పెషల్ గెస్ట్‌ఖి అంటూ పవన్ కళ్యాణ్ నిరంజన్ ప్రేమతో మాటిచ్చారు. అదేవిధంగా నిరంజన్ కు పవన్ కళ్యాణ్ పలు బహుమతులతో పాటు తిరుమల శ్రీవారి ప్రసాదాలను కూడా అందించారు. అయితే, ఆ తీపి జ్ఞాపకాలు జరిగి రోజులైనా గడవకముందే నిరంజన్ ఈ లోకాన్ని విడిచి వెళ్లడం అటు కుటుంబ సభ్యులను, పవన్ అభిమానులను తీవ్రంగా కలచివేసింది.

**నిరంజన్ మృతి కలచివేసింది: డి.సిఎం పవన్**

హనుమకొండకు చెందిన నిరంజన్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కొద్ది రోజుల క్రితం నిరంజన్ ఇంటికి వెళ్లి కలిసిన క్షణాలు ఇంకా తన మదిలో సజీవంగా ఉన్నాయని పేర్కొన్నారు. అనారోగ్యంతో పోరాడుతూ తన కోసం ఎదురుచూసిన నిరంజన్ చిరునవ్వు ఎప్పటికీ మరువలేని జ్ఞాపకంగా నిలిచిపోతుందని పవన్ కల్యాణ్ తెలిపారు.

**నిరంజన్ కుటుంబానికి సోనుసూద్ పరామర్శ:**

హ్యానుమకొండకు చెందిన నిరంజన్ కుటుంబ సభ్యులతో ప్రముఖ సినీ నటుడు, సామాజిక సేవకుడు సోనుసూద్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. నిరంజన్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించిన ఆయన, అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.

## వారం - వర్జ్యం

09-07-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, పునర్వసు కార్తె
నవమి ఉ.10.34
అశ్విని మ.2.51
వర్జ్యం : ఉ.11.02-మ.12.33, రా.11.47-రా.1.16
దు.ఉ.10.01-ఉ.10.53,
2)మ.3.15-సా.4.07
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన పెట్టుబడులలో తొందర పాటు వద్దు. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

**వృషభం:** బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు. కొన్ని వాయిదా పద్ధతులలో వస్తువులను కొనుగోలు చేస్తారు.

**మిథునం:** అమ్మకాలు కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలు స్తబ్ధతగా ఉంటాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. తల్లిదండ్రుల విషయంలో ప్రత్యేక శ్రద్ధను వహిస్తారు.

**సింహం:** కళారంగాలలోని వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి వస్త్రలాభం.

**కన్య :** శ్రమించి అనుకున్న పనులు ఆలస్యంగానైనా పూర్తి చేసి నామమాత్రపు ఫలితాలు సాధిస్తారు. శుభకార్యాలు.

**తుల :** ఆర్థికంగా కొంత వెనుకబాటు కనబడిన కనీస అవసరాలకు లోటు ఉండదు. ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ సహాయ సహకారాలు అందరికి అందిస్తారు. గృహనిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**ధనుస్సు:** జీవితాశయాన్ని ఏ విధంగా నయినా సరే సాధించాలని దృఢ నిర్ణయానికి వస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు.

**మకరం:** కోర్టు కేసుల నుండి బయట పడతారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. స్పెక్యులేషన్ దూరంగా వుండండి.

**కుంభం:** ఎంతటి కార్యాన్నైనా దీక్ష, పట్టుదలతో సాధిస్తారు. మానసిక ప్రశాంతత కొంత లోపిస్తుంది.

**మీనం:** ఉన్నతాధికారులతో మాట్లాడే టప్పుడు సహనాన్ని, ఓర్పును వహించడం చెప్పదగినది. వృత్తి సానుకూలంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మళ్లీ మొదటికి!

>> వెనుకాడరు. అందుకే ఈ వ్యవహారం నా దృష్టిలో ముగిసిపోయిందని ట్రంప్ పేర్కొన్నారు.అమెరికా మంగళవారం నిర్వహించిన వైమానిక దాడులు గత పది రోజుల క్రితం జరిగిన దాడుల కంటే నాలుగు నుంచి ఐదు రెట్లు అధిక తీవ్రతతో జరిగినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో వాణిజ్య నౌకలపై జరిగిన దాడులకు శిక్షగానే ఈ వైమానిక దాడులు నిర్వహించినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. ఇరాన్ అత్యున్నత నాయకుడు ఖొమైనీ అంత్యక్రియలు ముగిసిన అనంతరం ఇరు దేశాల మధ్య తుది ఒప్పంద చర్చలు ప్రారంభం కావాల్సి ఉంది.

**మళ్లీ భీకరదాడులుచేస్తాం: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు**

ఇరాన్‌కు మరోసారి అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ రాత్రే మళ్లీ భారీ దాడులు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. అంతకముందే ఇరాన్‌తో ఒప్పందం ముగిసిందని వెల్లడించారు. అలా ప్రకటన వెలువడిన కొద్ది గంటలకే ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించారు. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు రేకెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే గురువారమే ఖమేనీ అంత్యక్రియలు జరగనున్నాయి.

టర్కీ రాజధాని అంకారాలో జరుగుతున్న నాటో శిఖరాగ్ర సమావేశం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్ ఇరాన్‌పై అమెరికా మరింత కఠిన వైఖరితో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. గత రాత్రి మేము ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేశాం. చాలా బలంగా దెబ్బ కొట్టాం. ఈరాత్రి కూడా మళ్లీ భారీదాడులు చేసే అవకాశంఉంది. ముందుగానే చిన్న హెచ్చరిక ఇస్తున్నా ఈరాత్రి వారిని గట్టిగా దెబ్బతీస్తామని అన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No. 12/2026-27/SE(South)/EE(South)/DB/GVMC / Dt : 06-07-2026
Number of Works - 4 Nos. Value of works : Rs. 239.93 Lakhs
Tender Opening Date : 08-07-2026
Closing Date : 23-07-2026
Note : Further details at http:// www.tender.apeprocurement.gov.in
O/o EE (South) Cell No. 8367780727
For COMMISSIONER, (GVMC)

సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
9-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 159 పేజీలు: 12 వెల: 6.50

ఎల్ నినో కట్టడికి ప్రత్యేక కార్యాచరణ
ఢిల్లీలో పెట్రోలు బాంబు దాడుల కుట్ర భగ్నం
9లో

# మళ్లీ మొదటికి!



## ఇరాన్‌తో ఇక చర్చల్లేవంటున్న ట్రంప్

## 'సీజ్‌ఫైర్' ముగిసిందంటూ ఫైర్

## అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు

## పెద్ద సంఖ్యలో దూసుకువెళ్లిన క్షిపణులు

**అంకారా,జులై 8:** అమెరికాఇరాన్ మధ్య యుద్ధ విరమణకు ఉద్దేశించిన తాత్కాలిక అవగాహన ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించారు. ఇకపై ఇరాన్‌తో చర్చలు కొనసాగించడం సమయ వృథా తప్ప మరేమీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతినిధులు చర్చలు కొనసాగించవచ్చని, కానీ వాటి ద్వారా ఎలాంటి ఫలితం వస్తుందనే నమ్మకం తనకు లేదని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు అమెరికా బలగాలు ఇరాన్‌కు చెందిన కీలక ప్రాంతాలైన బందర్ అబ్బాస్, సిరిక్ నౌకాశ్రయాలు, ఖెష్మ్ ద్వీపంపై భారీ వైమానిక దాడులు నిర్వహించిన కొన్ని గంటలకే వెలువడ్డాయి. ఈ మూడు ప్రాంతాలపై ఈ దాడులు జరిగినట్లు అమెరికా వెల్లడించింది. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. అదే సమయంలో ఇరాన్ చమురు విక్రయాలకు అనుమతించిన లైసెన్స్‌ను అమెరికా ప్రభుత్వం రద్దుచేసింది. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ బహ్రెయిన్, కువైట్‌లపై క్షిపణి దాడులు జరపడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. దీంతో యుద్ధ విరమణ ఒప్పందం పూర్తిగా కుప్పకూలే ప్రమాదం నెలకొంది. నాటో సదస్సు సందర్భంగా విలేకరులతో మాట్లాడినట్రంప్, "నాదృష్టిలో ఆ ఒప్పందం ముగిసిపోయింది. ఇక ఇరాన్‌తో వ్యవహరించాలని నాకు ఆసక్తి లేదు. వారితో మాట్లాడటం సమయ వృథాఅని అన్నారు. అంతేకాకుండా ఇరాన్ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు."వారు అత్యంతప్రమాదకర వ్యక్తులు. అణ్వాయుధాలు వారి చేతికి వస్తే వాటిని వినియోగించడానికి

>>2

## విజయవాడలో ఎన్ఐఎ సోదాలు

### ఉగ్రలింక్‌ల కేసు

### వివిధ రాష్ట్రాలలో 12 మంది అరెస్టు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** ఉగ్రలింకుల కేసులో ఎన్ఐఎ విజయవాడ వించిపేటపై కీలక దృష్టి పెట్టింది. ఆ దిశలో మరో సారి విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే బుధవారం తెల్లవారు జాము నుంచి ఆన్‌లైన్ టెర్రర్ రాడికలైజేషన్‌నెట్‌వర్క్ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ) విచారణ వేగవంతం చేసింది. విజయవాడలోని వించిపేట పరిసర ప్రాంతాల్లో ఎన్ఐఎ ముమ్మర

>>2

# హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంపు

## ఇక పెద్ద సంఖ్యలో గురుకులాల నిర్మాణం

## ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోని మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

## రూ. 100 కోట్లతో హాస్టళ్ల మరమ్మతులు

## సంక్షేమ శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు



బుధవారం సచివాలయంలో సంక్షేమశాఖలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకు తగినట్టుగానే వారికి అన్ని రకాల అవకాశాలు కల్పించాలన్నారు. మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలతో పాటు పౌష్టికాహారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు చెబుతున్నామన్నారు.. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులకు చెల్లించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని నిర్ణయించినట్లు వివరించారు.. ప్రస్తుతంఇస్తున్న డైట్ ఛార్జీల్లో 10శాతం పెంచాలని ఆదేశించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్ష సందర్భంగా విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచాలని సిఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని.. వచ్చే యేడాది నుంచి పెంచుదామని ఆర్థిక శాఖ అధికారులు సూచించినా...

>>2



కొద్దిరోజుల క్రితం తన అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన డి.సిఎం పవన్ (ఫైల్)

## పవన్ అభిమాని నిరంజన్ మృతి

### తీవ్రంగా విచారించిన డి.సిఎం పవన్, సోనుసూద్

**హన్మకొండ టౌన్ , జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి డిప్యూటీ సీఎం,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆత్మీయ వీరాభిమాని హనుమకొండ హనుమాన్ నగర్ కు చెందిన పొనుగంటి నిరంజన్ (17) బుధవారం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారు జామున తుదిశ్వాస విడిచాడు. గత కొంతకాలంగా అరుదైన జన్యు సంబంధిత (న్యూరో మస్క్యులర్) వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ ఆరోగ్యం మరింతక్షీణించడంతో కన్ను మూశారు. నిరంజన్ మృతితో హనుమకొండ లోని హనుమాన్ నగర్ తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. నిరంజన్ మృతితో తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగి పోయారు. ఆయన మృతి పలువురు ప్రముఖులు, వివిధ పార్టీలకుచెందిన నాయకులుసంతాపం ప్రకటించారు. పలు పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు హనుమాన్ నగర్‌లోని నిరంజన్ ఇంటికి వెళ్లి సంతాపం తెలిపారు. జూన్ 17న జనసేన చీఫ్

>>2

# అమరావతిలో బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖ!

## సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేష్ భేటీ

## ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్ అవకాశాలు పరిశీలించాలి

## బుసాన్‌లో పెట్టుబడిదారుల సహాయ కేంద్రం ప్రారంభించిన మంత్రి



బుధవారం బూ యంగ్ గ్రూప్ సిఇఒ ప్రెసిడెంట్ ర్యాన్ కాంగ్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్ ఎండీ లీ క్వాంగ్ జున్, బిఎన్ కె క్యాపిటల్ సిఇఒ సన్ డే జిన్, మేక్ ఇన్ ఇండియా కొరియా ఛైర్మన్ జంగ్ డియోక్ మిన్, ఎస్ బీ సన్ బో కంపెనీ ఛైర్మన్ డా.క్యూమ్ సిక్, హ్యుందయ్ మోటార్స్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ కోఆపరేషన్) చోయ్ సియుంగ్ హూన్‌లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. పెట్టుబడులు, నిధుల నిర్వహణ, కన్సల్టింగ్ సేవల ద్వారా స్టార్టప్‌లు, ఎస్ఎంఇలకు మద్దతు ఇచ్చేందుకు బిఎన్ కె వెంచర్ క్యాపిటల్ సంస్థ.. ఎపిలోని ఆర్‌టీఐహెచ్‌లో మెంబర్/మెంటర్‌గా చేరాల్సిందిగా ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి ప్రాజెక్టులైన అమరావతి, పారిశ్రామిక పార్కులు, విద్యుత్ మౌలిక సదుపాయాలు మొదలైన వాటికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్ అందించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, నౌకా నిర్మాణం, ఇంధన పరిశ్రమలకు చెందిన క్లయింట్‌లను వారి పెట్టుబడి/ఉత్పత్తి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న అమరావతిలో బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖను ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు.

బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్ ఎండీ లీ క్వాంగ్ జున్, బిఎన్‌కె క్యాపిటల్ సీఈవో సన్ డే జిన్ మాట్లాడుతూ.. బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్‌లో మూడు బ్యాంకులు (బుసాన్, క్యోంగ్నామ్, సేవింగ్స్), బీఎన్‌కే సెక్యూరిటీస్, క్యాపిటల్, అసెట్ మేనేజ్‌మెంట్, క్రెడిట్ఇన్ఫర్మేషన్, సిస్టమ్,

>>2

## భారత్ వృద్ధిరేటు 6.4%కే పరిమితం

### ఐఎంఎఫ్ వెల్లడి

**న్యూఢిల్లీ,జులై 8:** భారత్ ఆర్థిక వ్యవస్థ 2027 ఆర్థిక సంవత్సరంలో 6.4 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఏప్రిల్‌లో ప్రకటించిన 6.5 శాతం అంచనాతో పోలిస్తే ఇది స్వల్పంగా తక్కువ. అయితే 2028 ఆర్థిక సంవత్సరానికి భారత్‌వృద్ధిరేటును 6.7 శాతంగా ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఇది ఏప్రిల్‌లో ప్రకటించిన 6.5 శాతం అంచనాతో పోలిస్తే 20 బేసిస్ పాయింట్లు అధికం. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా కొనసాగుతుందని ఐఎంఎఫ్ పేర్కొంది. ఈ సందర్భంగా ఐఎంఎఫ్ వరల్డ్ ఎకనామిక్ స్టడీస్ విభాగం చీఫ్ డెనిజ్ ఇగాన్ మాట్లాడుతూ, తాజా ఆర్థిక గణాంకాలు అంచనాలకు మించి మెరుగ్గా ఉండటంతో పాటు, ఏప్రిల్ వరకు నమోదైన హైఫ్రీక్వెన్సీ సూచీలు దేశ ఆర్థిక కార్యకలాపాలు ఆశించిన దానికంటే మెరుగైన స్థితిస్థాపకతను ప్రదర్శించాయని తెలిపారు.



గల్లంతైన మత్స్యకార కుటుంబాలను బుధవారం పరామర్శిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

### రూ. 10 లక్షల చెక్కులు అందజేసిన మంత్రి కొల్లు రవీంద్ర

**విశాఖపట్నం, జులై 8 ప్రభాత వార్త:** విశాఖపట్నం తీరంలో జరిగిన బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారులకోసం నేవీ, కోస్ట్ గార్డ్, ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు సంబంధిత శాఖలు గత 72 గంటలుగా నిరంతర గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ వారి ఆచూకీ లభించకపోవడంతో, బాధిత కుటుంబాల పట్ల మానవతా దృక్పథంతో కూటమి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఈ నేపథ్యంలో బుధవారం రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ

>>2

# భారీగా పొగాకు కొనుగోళ్లు

## రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందే: సిఎం చంద్రబాబు

## టొబాకో బోర్డు వైఖరిపై సిఎం అసంతృప్తి



**అమరావతి, జులై 8,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల్లో నమ్మకం, ధైర్యం కల్పించేలా వెంటనే పొగాకు కొనుగోళ్లు పెద్దఎత్తున జరపాలని, ఇందుకోసం వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొగాకు కంపెనీలకు స్పష్టం చేశారు. ట్రేడర్లు కొనుగోళ్లు తగ్గించడం సరికాదని, కర్నాటకలో తలెత్తని సమస్య ఎపిలో ఎందుకు ఉత్పన్నం అవుతోందని సిఎం ప్రశ్నించారు. టొబాకో బోర్డు పనితీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు.

రైతులను ఇబ్బందిపెట్టేలా నడుచుకుని కంపెనీలు గుడ్ విల్ పోగొట్టుకోవద్దని, కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలకు మళ్లితే... తలెత్తే పరిస్థితి గురించి పొగాకు కంపెనీలు ఆలోచన చేయాలన్నారు. సచివాలయంలో బుధవారం పొగాకు కొనుగోళ్ల ప్రస్తుత స్థితిపై అధికారులు, ట్రేడర్లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మొత్తం 28 కంపెనీలు సమర్పించిన ఇండెంట్ వివరాలు, ప్రస్తుతం జరిపిన కొనుగోళ్ల శాతాన్ని సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ఇండెంట్ ఇచ్చి కొనుగోలు చేయకుండా ప్రభుత్వానికి సహకరించకపోతే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కిలోకు రూ.200 తగ్గకుండా, మొత్తం కొనుగోళ్లు జరిపితీరాలన్నారు. ముఖ్యంగా అతిపెద్ద మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు అయిన ఐటిసి లిమిటెడ్, గాడ్ ఫ్రే ఫిలిప్స్ (ఐ) లిమిటెడ్, వీఎస్టీ ఇండస్ట్రీస్ 95.50 మిలియన్ కేజీల పంట కొనుగోళ్లకు ఇండెంట్ ఇవ్వగా... ఇప్పటివరకు కేవలం 17.6 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేయడాన్ని తప్పుబట్టారు. ఈ సీజన్లో ఐదవ సారి ఇదే అంశంపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చిందంటే కంపెనీల నిరక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రైతులు డిమాండ్‌కు మించి పొగాకు సాగు చేయడం ప్రస్తుత సమస్యకు కారణమని ట్రేడర్లు సిఎంకు వివరించారు. ఇప్పటికే అవసరానికి మించి కొనుగోళ్లు

>>2

## 'సఖి' సెంటర్లతో మహిళలకు భరోసా

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త:** సమాజంలో పలు రకాలుగా హింసకుగురైన మహిళలకు సఖి (వన్‌స్టాప్ సెంటర్లు) కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్, జాతీయ మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాల లెక్చర్ గ్యాలరీలో 14 సఖి వన్ స్టాప్ కేంద్రాల సిబ్బందికి నిర్వహించిన ట్రామాఇన్‌ఫార్మ్ కేర్, మానసిక ఆరోగ్యం, స్వీయసంరక్షణ, హింసకు గురైన బాధితులకు సమర్థవంతమైన సేవలందించే విధానాలు తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సును ఆమె ప్రారంభించారు. డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ .. ఆపదలో ఉన్న మహిళలకు సఖి (వన్ స్టాప్ సెంటర్)లు చివరి ఆశ్రయ కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఒకే చోట వైద్య సేవలు, న్యాయ సహాయం, పోలీసు సహకారం, ఎఫ్ఐఆర్ నమోదు, కౌన్సిలింగ్ వంటి సమగ్ర సేవలను అందిస్తూ బాధిత మహిళలకు భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.



# 17 రోడ్లకు పచ్చజెండా

## అటవీశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయిన నిర్మాణం

## చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చొరవతో కదిలిన అనుమతులు

**పోలవరం, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అటవీ శాఖ అభ్యంతరాలతో 17 రోడ్ల నిర్మాణం నిలిచిపోయి దాదాపు 8 సంవత్సరాలు పూర్తి కావస్తుంది. మొత్తం 17 రోడ్లలో పోలవరం జిల్లాలోని చింతూరు ఐటిడిఎ పరిధిలో 6 రహదారులు ఉన్నాయి. ఈ రహదారుల నిర్మాణం ఆగిపోవడంతో అక్కడ గిరిజనులు పడుతున్న ఇబ్బందులను ప్రభాతవార్త ప్రచురించటంతో, ఆ రహదారుల పరిస్థితిని స్వయంగా పరిశీలించిన చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేయించడానికి ఉన్న ఆటంకాలను తొలగించడం కోసం అనేకసార్లు విశేష కృషి చేయడంతో రహదారుల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభమైంది. ఈ రహదారుల నిర్మాణం ఆవశ్యకత గురించి ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లటంతో రహదారుల నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఇవ్వటానికి అటవీశాఖ సుముఖత వ్యక్తం చేసింది. చింతూరు మండలం సర్వేల నుంచి పేగ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని పత్రికల్లో కథనాలు రావడంతో పాటు ఆ ప్రాంతానికి చెందిన గిరిజనులు అనేకసార్లు చింతూరు

>>2

## గ్రామ పంచాయతీలు 4 గ్రేడ్‌లుగా విభజన

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామపంచాయతీల పాలనా సంస్కరణల్లో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 13,351 గ్రామ పంచాయతీలను 4గ్రేడ్‌లుగా వర్గీకరించింది. రూర్బన్ పంచాయతీలు 359, గ్రేడ్1 పంచాయతీలు 3,082, గ్రేడ్2 పంచాయతీలు 3,163, గ్రేడ్3 పంచాయతీలు 6,747లుగా విభజించింది. పారిశుధ్య విభాగం, తాగునీటి సరఫరా విభాగాల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయించింది. కొత్త సిబ్బంది వేతనాలను పంచాయతీనిధులనుంచే ఖర్చు చేసేలా నిర్ణయంతీసుకుంది. 13,351 గ్రామపంచాయతీలను 4 గ్రేడ్‌లుగా వర్గీకరణ రూర్బన్ పంచాయతీలు 359, గ్రేడ్1 పంచాయ తీలు 3,082 గ్రేడ్ 2 పంచాయతీలు 3,163, గ్రేడ్3 పంచాయతీలు 6,747 విభజిస్తూ నిర్ణయం తీసుకుంది.

9-7pg4_9-7pg4.qxd 08/Jul/26 10:44 PM Page 1





వార్త

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

న- మార్షల్

# ప్రజాభిప్రాయానిదే పైచేయి!

ప్రజా జీవితాలను ప్రభావితం చేసే కీలక అంశాలపై ప్రతమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం ప్రజలకు ఇస్తే అలాంటి సందర్భంలోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని చెప్పుకోవాలి. ఈ మధ్యనే స్విట్జర్లాండ్ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి ప్రపంచానికే ఆదర్శంగా నిలబడింది. అదేదో సాదాసీదా విషయం కాదు. ఒకవేళ ప్రజలు ఔనన్నా కాదన్నా దాని అమలుకు బోలెడంత తతంగముంది. స్విట్జర్లాండ్ దేశ జనాభాను పది మిలియన్లకే పరిమితం చేయాలన్న ప్రతిపాదనను ప్రజలు తిరస్కరించారు. వలసలను నియంత్రించడం ద్వారా దేశంలోని గృహ సమస్య, రవాణా వ్యవస్థపై పెరుగుతున్న ఒత్తిడి నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల రీత్యా ఈ ప్రతిపాదనపై రిఫరెండం నిర్వహించారు. ఎన్నో అంశాలలో ముడిపడి ఉన్న జనాభా నియంత్రణ విషయంలో స్విస్ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారంటే వారి విజ్ఞతను మెచ్చుకోవాల్సిందే. వలసల నియంత్రణ, దేశీయ వనరుల పరిరక్షణ, మౌలిక సదుపాయాలపై పెరుగుతున్న ఒత్తిడి వంటి అంశాలపై ప్రభావితం చూపే ప్రతిపాదనను జనం గట్టిగా వ్యతిరేకించారు. 55 శాతం మంది వ్యతిరేకంగా 45 శాతం మంది అనుకూలంగా ఓటు వేశారు. ఆర్థికాభివృద్ధికి అవసరమైన నిపుణత కలిగిన విదేశీ కార్మికులు, యూరోపియన్ యూనియన్‌తో ఉన్న ఆర్థిక సంబంధాలు, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలను కూడా ప్రజలు పరిగణనలోకి తీసుకుని ఉంటారు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌కు వలసలు ఆగిపోయినట్లు భావించలేము. గృహాల కొరత, పెరుగుతున్న జనాభా ఈ దేశంలో చర్చనీయాంశమే. వలసలపై సమతుల్య విధానాలు, పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి నిర్మాణాత్మక చర్యల ద్వారా పరిష్కారం సాధ్యమని స్విట్జర్లాండ్ ప్రభుత్వం ప్రజలకు సంకేతాలు పంపినట్లయింది. తాజాగా రైట్‌వింగ్ పార్టీ ఆధ్వర్యంలో 'సస్టెయిన్‌బిలిటీ ఇనీషియేటివ్ ఆధ్వర్యంలో రిఫరెండమ్ నిర్వహించారు. ప్రజాభిప్రాయం స్పష్టంగా ఉన్నందున సరిపోయింది. లేకుంటే స్విట్జర్లాండ్ ప్రభుత్వం బాగా ఆపసోపాలు పడాల్సి ఉండేది. 2050 నాటికి దేశ జనాభా కోటి మార్కులను దాటకుండా రాజ్యాంగ సవరణ చేయాల్సి వచ్చేది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ జనాభా సుమారు 91 లక్షలుగా. జనాభా క్రమేపీ పెరుగుతుండే కొద్దీ వలస నిబంధనలు కుటుంబ పునరేకీకరణ వంటి అంశాల్లో నిబంధనలు కఠినతరం చేయాల్సి ఉంటుంది. కోటి జనాభాకు చేరితే యూరోపియన్ యూనియన్‌తో ఉన్న ఆర్థిక స్వేచ్ఛా కదలికలను పునర్నిర్వచించుకోవాల్సి వస్తుంది. వలసల కారణంగా దేశంలో ఇళ్ల కొరత, రవాణా ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణంపై తీవ్ర ఒత్తిడి పెరుగుతున్నందన్న జీవన ప్రమాణాలను కాపాడుకోవడమూ ముఖ్యమే. ఆది నుంచి స్విట్జర్లాండ్ ప్రభుత్వం, పార్లమెంట్, వాణిజ్యవర్గాలు జనాభా పరిమితి ప్రతిపాదనను వ్యతిరేకించాయి. ఈ మార్పులన్నీ దేశ ఆర్థికవ్యవస్థకు భారీ నష్టం చేకూరుస్తుందని, ఫార్మా, టెక్, ఫైనాన్స్ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికులపైనే దేశంఆధారపడి ఉంటుంది. ఒకరకంగా 'స్విస్ బ్రెగ్జిట్'కు దారితీయ వచ్చని వారి ఆందోళన. అభివృద్ధి, భద్రత, వలసలు, ఉపాధి వంటి సంక్లిష్ట అంశాలను భావోద్వేగాలతో కాకుండా దీర్ఘకాలిక జాతీయప్రయోజనాల దృష్టి లో కోరినట్లయితే ప్రజలే మంచి తీర్పుఇవ్వగలరని, ప్రస్తుత పరిణామం తేటతెల్లం చేసింది. కొన్ని సవాళ్లను ప్రజాస్వామ్యయుత చర్చలద్వారా సమగ్రంగా పరిష్కరించుకోగలరని స్విస్ ప్రజలు సంకేతమిచ్చారు. ప్రజాస్వామ్యంలో చర్చ, వాదన, విభిన్న అభిప్రాయాలు తప్పవు. ప్రపంచంలోని అనేక దేశాల్లో వలసల అంశం రాజకీయంగా అత్యంత సున్నితమైనదిగానే పరిగణించాలి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ వంటి దేశాల్లో కూడా వలసలపై తీవ్రమైన ప్రభావితం జరుగుతోంది. భద్రత, ఉపాధి, సంస్కృతి, జాతీయ గుర్తింపు వంటి అంశాలతో ఈ చర్చలు ముడిపడి ఉంటాయి. వేటికైనా ప్రస్తుత పరిస్థితులలో విధాన నిర్ణయాల ద్వారానే సమస్య పరిష్కారం దొరుకుతుంది. ప్రజల్లో ప్రజాస్వామ్యంపై విశ్వాసం, రాజకీయ చైతన్యం, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం ఉన్న సందర్భాలలో దేశాలు మరింత బలపడతాయి. స్విట్జర్లాండ్ అంటేనే ఓ విభిన్నత గోచరిస్తుంది. ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఎన్నికలతో ముగిసిపోదు. కీలక విధానాలు, రాజ్యాంగ సవరణలు, పన్నులు, పర్యావరణం, సామాజిక సంక్షేమం, వలసలు వంటి అన్ని అంశాలపై నిర్ణయాలన్నీ ప్రజలే నేరుగా తీర్పు చెప్పడం అలవాటుపడ్డారు. ప్రపంచ రాజకీయాల్లో వలసల సమస్యఎక్కువగా ఉంది. స్విట్జర్లాండ్ జనాభా తక్కువ మందే అయినా అత్యంత అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో ఒకటి. అందుచేతనే ఇలాంటి ఒత్తిడి తక్షణ మార్పును సూచించలేవు. నైపుణ్య ఆధారిత వలస విధానాన్ని అమలు అన్నిటికీ మేలు. స్విస్ ప్రజలు స్థానిక ప్రయోజనాలను కాపాడుకుంటూనే ప్రపంచీకరణ వలన కలిగిన ప్రయోజనాలను కూడా అంగీ కరించడం విశేషం. వలసలు, ఆర్థిక వ్యవస్థ, జాతీయ గుర్తింపు మధ్య నలిగిపోతున్న అన్ని అభివృద్ధి చెందిన దేశాలకూ ఈ తీర్పు వర్తిస్తుంది. 2002లో యూరోపియన్ యూనియన్‌లో ఒప్పందం తర్వాత జనాభా 25శాతం పెరిగింది. ఇందులో 28 శాతం విదేశీయులున్నారంటే వలసల ఒత్తిడి ఏమేరకు ఉన్నదో అర్థమౌతుంది. స్విట్జర్లాండ్ అనగానే వృద్ధుల దేశం. జనాభా ఇంకా పెరిగితే ప్రభుత్వం నుంచి తాము పొందే సౌకర్యాలపై వేటు పడుతుందనే భయంతో ఈ ఓటింగ్ ఈ మేరకు వచ్చిందనుకోవాలి. పట్టణ ప్రాంతాలు, ఫ్రెంచి కాంటన్లు 70 మంది ఈ ప్రతిపాదనను వ్యతిరేకించినవారిలో ఉన్నారు. కోటి జనాభా పరిమితితో యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందాన్ని తెంచుకోవడమంటే ఆత్మహత్యసదృశ్యమే అవుతుంది.

ఆత్మవిశ్వాసం లేకపోవడమే మన అపజయా లెన్నింటికో ప్రధాన కారణం.



సి.బావే

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి.జాన్సన్

## ప్రజావాక్కు



### గల్ఫ్ దేశాల్లో భారతీయ మహిళల ఇక్కట్లు!

ఈమధ్య కాలంలో ఉభయగోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాల నుండి పొట్ట కూటి కోసం, తమ కుటుంబాన్ని పోషించుకోవడం కోసంఎందరో గ్రామీణ మహిళలు స్థానిక ఏజెంట్ల మాటలు నమ్మి, నకిలీవీసాలతో సౌదీ అరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి యజమానులు ఏ మాత్రం మానవత్వం చూపకుండా భారతీయ మహిళల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నట్లు పత్రికల్లో ఎక్కువగా కథనాలువస్తున్నాయి. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతమంత్రినారా లోకేష్‌చొరవతో అక్కడ ఇబ్బందిపడుతున్న కొందరు మహిళలకువిముక్తి కలిగించి స్వదేశానికి తిరిగి వచ్చే ఏర్పాట్లు చేసినట్లుగా కూడా పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏజెంట్లను కట్టడిచేసి, సామాన్య ప్రజల జీవన, ఆర్థిక స్థితిగతులు మారేలా చర్యలు చేపట్టాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### మతోన్మాదం రెచ్చగొట్టే వారిపై చర్యలు తీసుకోవాలి

తాజ్ మహల్ కింద శివాలయం ఉందని ఎవరూ కోర్టులో కేసు వేశారు. అంటే దీన్ని పడగొట్టి మరల శివాలయం నిర్మించాలనా! బుద్ధిలేని ఆలోచన. దేశంలో 1947 ఆగస్టు 15 నాటికి పురాతన కట్టడాలు ఎలా ఉన్నాయో వాటిని అలాగే ఉంచాలని రాజ్యాంగం చెప్తుంది. వాటికింద ఏమి ఉన్నాయో అవసరంలేదు. శంకరాచార్యుడు ఆనాటి రాజులను ఆకట్టుకొని, బౌద్ధాన్ని నాశనంచేసి వాటి శిథిలాలపై హిందూ దేవుళ్ళ ఆలయాలు నిర్మించాడు. ఆపదమొక్కులవానిగా పేరుగాంచిన తిరుపతి వెంకన్న విగ్రహం ఒక పుటిజైనవిగ్రహమని, తరువాతవీరభద్రుని విగ్రహంగాను, రామానుజుని కాలంలో వేంకటేశ్వరుని గాను మారిందని " ది హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియన్ టెంపుల్స్ 'లో ప్రముఖ చరిత్ర కారుడు స్పష్టంగా వ్రాశాడు.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ఫసల్ బీమా యోజన అమలు చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా అత్యల్ప వర్షపాత నమోదు, ఎల్నినో ప్రభావం దృశ్య వర్షా ఆధారిత పంట దిగుబడి చాలా తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాద ఉంది. కావున రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేస్తే రైతులకు కొంతైనా మేలు జరిగే అవకాశం ఉంది.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### ఇవి బస్సులతో ప్రమాదం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ఇటీవల మరోసారి అగ్నిప్రమాదానికి గురైన జేబీఎం ఎలక్ట్రిక్ బస్సులను తాత్కాలికంగాసేవల నుంచి ఉపసంహరించుకోవడం సమయోచిత నిర్ణయం. ప్రయాణికుల భద్రత కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. విద్యుత్ బస్సులు పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యనియంత్రణకు ఉపయోగపడుతున్నప్పటికీ, తరచూ చోటుచేసుకుంటున్న బ్యాటరీ సంబంధిత అగ్ని ప్రమాదాలు ప్రజల్లోఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనలు ఆధునిక సాంకేతికతలో నాణ్యతా ప్రమాణాలు, థర్మల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థల పనితీరు, భద్రతా పరీక్షల విశ్వసనీయతపై మరింత లోతైనపరిశీలన అవసరాన్ని సూచిస్తున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల్లో బ్యాటరీల నాణ్యత, ఉష్ణ నియంత్రణ వ్యవస్థ, అత్యవసర భద్రతా పరికరాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. కేవలంఅగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయడం మాత్రమే సరిపోదు. ప్రమాదాలకు దారితీసే మూల కారణాలను గుర్తించి వాటిని శాశ్వతంగా నివారించే చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం నిపుణుల కమిటీతో పాటు ప్రముఖశాస్త్రీయ సంస్థలసహకారంతో జరుగుతున్న విచారణను వేగవంతం చేసి, దాని ఫలితాలను ప్రజలకు పారదర్శకంగా వెల్లడించడం అవసరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న లింగ వివక్ష

భారతదేశంలో ఆర్థిక, సాంకేతిక రంగాలు వృద్ధి చెందుతున్నప్పటికీ లింగవివక్ష రూపం మార్చుకుని కొనసాగుతోంది. క్షేత్ర స్థాయి పరిశీలనలు భిన్నమైన వాస్తవాలను చూపుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో సాంప్రదాయక పురుషాధిక్య ధోరణులు, బాల్యవివాహాలు, చదువు ఆపివేయడం వంటి సమస్యలు ఉన్నాయి. వ్యవసాయరంగంలో సమానంగా శ్రమిస్తున్నప్పటికీ మహిళా కూలీలకు తక్కువ వేతనాలు ఇస్తున్నారు. భూమిపై యాజమాన్య హక్కులు లేకపోవడం వల్ల మహిళలు ఆర్థిక స్వయంప్రతిపత్తి సాధించలేకపోతున్నారు.

- ఎన్.రామారావు, నల్గొండజిల్లా

### రైతులకు ఆసరా కల్పించాలి

ఈ సీజన్లో తెలంగాణలో ఎక్కువ మొత్తంలో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. తెలంగాణ గ్రామీణా ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణలోను తెలంగాణ వ్యవసాయంలో ఉత్పత్తి ఉత్పద్ధకతను పెంచడంలో పూడిక తీత పనులు ఉపయోగపడుతాయి. పభుత్వం దృష్టిపెట్టాలి. ఎక్కువ పంటలు ఉపాధి హామీ కింద వచ్చేట్టు చూసి రైతులకు ఎంతో కొంత ఆసరా కల్పించాలి.

- బి. అవినాష్, జనగామ

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విద్యార్థుల్లో విదేశీవిద్యపై తగ్గుతున్న మోజు

*విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, కఠినమైన వీసా నిబంధనలు, అధిక ఖర్చుల కారణంగా కోవిడ్19 తరువాత విదేశాలకు వెళ్లేవారి సంఖ్య తగ్గిందని ఇటీవలి గణాంకాలుసూచిస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో విదేశాలకువెళ్లే భారతీయ విద్యార్థులసంఖ్య 31శాతం తగ్గింది. 2023లో 9.08లక్షలుగా ఉన్న ఈ సంఖ్య 2025నాటికి 6.26లక్షలకు పడిపోయింది. కెనడా, ఆస్ట్రేలియా, యూకే, అమెరికాలో కఠినమైన వీసా నిబంధనలు, పెరుగుతున్న ఖర్చులే ఈ తగ్గుదలకు కారణం. అమెరికా, యూరో పియన్ యూనియన్ ఆర్థిక సవాళ్లు, ఏఐ కారణంగా ఏర్పడుతున్న ఉద్యోగాల అనిశ్చితి, వలస వ్యతిరేక ఉద్యమాలు మేధో వలసల తిరోగమనానికి ఉత్ప్రేరకంగా మారే అవకాశం లేకపోలేదు.*



యేచన్ చంద్ర శేఖర్

కొన్ని శతాబ్దాల క్రితం వరకు కూడా భారత్ ప్రపంచ జ్ఞాన కేంద్రంగా గుర్తింపు పొందింది. వాణిజ్యం, ఆధ్యాత్మికత, గణితం, తత్వ శాస్త్రం వంటి రంగాలలో దీని చారిత్రక ప్రభావం బాగా విస్తరించడంతో ప్రపంచవ్యాప్తంగా పండితులు ఇక్కడి ప్రాచీన విద్యా కేంద్రాలకు ఆకర్షితులయ్యారు. ఐరోపాలో ఆధునిక విశ్వ విద్యాలయాలు స్థాపించబడటానికి చాలా ముందు, ప్రాచీన భారతదేశం ప్రపంచ విజ్ఞాన కేంద్రంగా విలసిల్లడంతో వేలాది మంది విదేశీయులు భారత ఉపఖండంలో చదువుకోవడానికి వచ్చేవారు. ప్రత్యేకించి తత్వశాస్త్రం, వైద్యం, ఖగోళ శాస్త్రాలను నేర్చుకోవడానికి పండితులు ప్రమాదకరమైన భూ, సముద్ర మార్గాల గుండా ఇక్కడికి వచ్చేవారు. మారిన కాలమాన పరిస్థితుల కారణంగా 1990ల చివరి నుండి 2010ల మధ్య వరకు భారతదేశం నుండి మేధో వలసలు (బ్రెయిన్ డ్రైన్) అధికమయ్యాయి. స్వదేశంలో అవకాశాల లేమితో భారీ సంఖ్యలో ఇంజనీర్లు, వైద్యులు, ఐటీ నిపుణులు విదేశాలకు తరలివెళ్లారు. అమెరికాలో సరళీకృత హెచ్1బి వీసా విధానాలు, ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగం విస్తరించడం ఈ వలసలకు ప్రధాన కారణం. అయితే 'వికసిత్ భారత్' లక్ష్యంగా భారతదేశాన్ని మరోసారి తిరిగివిశ్వగురువు స్థానం లో నిలబెట్టాలన్న కృతనిశ్చయంతో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విదేశాల్లో ఉన్న అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులు, వృత్తి నిపుణులను తిరిగి భారతదేశానికి రప్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తోంది. భారతదేశం నుండి మేధో వలస 1960, 1970వ దశాబ్దాలలో బాగా ఊపందుకుంది. మొదట్లో స్వల్ప సంఖ్యలో శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజి నీర్లతో మొదలైన వలసలు, తరువాత ప్రపంచవ్యాప్తంగా అత్యంత నైపుణ్యంగల శ్రామికులకు డిమాండ్ పెరగడంతో మరింత వేగవంతమైంది. ఈ సామూహిక వలసలకు కారణాలు విదేశీ అవకాశాలు ప్రధానంగా దోహదమయ్యాయి. 1960 నుండి 1980 దశకాలలో భారతదేశంలో జటిలమైన లైసెన్స్ విధానాలు, నియంత్రణతో పాటు పెట్టుబడి దారుల అనుకూల విధానాలు లేకపోవడంతో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో, పరిమిత దేశీయ ఉద్యోగావకాశాలు ఉండేవి. ఆ సమయంలో మౌలిక సదుపాయాల కొరత కూడా ఉండేది. పరిశోధన, అభివృద్ధి కోసం తక్కువ బడ్జెట్ కేటాయింపులు, అగ్రశ్రేణి సౌకర్యాల కొరత స్వదేశానికి తిరిగిరావాలనుకునే పారిశ్రామికవేత్తలను, శాస్త్రవేత్తలను తీవ్రంగా నిరాశపరిచింది. అదే సమయంలో సబ్సిడీ విద్యలో అసమతుల్యత కారణంగా ఐఐటీలు, ఎయిమ్స్ వంటి అత్యంత పోటీతత్వ సంస్థలు ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసినప్పటికీ, వారి సేవలను దేశీయంగా వినియోగించుకోవడంలో మాత్రంచతికిలబడ్డాయి. సహజంగానే నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులు మెరుగైన జీతం, విలాసవంతమైన జీవనశైలి కోసం అభివృద్ధి చెందిన దేశాలు, ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్‌కింగ్‌డమ్ కెనడాకు వలసపోయారు. అంతేకాకుండా, పాశ్చాత్య దేశాలలోని అనుకూలమైన వలస చట్టాలు, దేశీయ కొరతను పూరించడానికి విద్యావంతులైన, ఆంగ్లం మాట్లాడడంతో పాటు కష్టపడేతత్తం గల భారతీయ నిపుణులకు అవకాశాలు మెండుగా ఉండడం, కూడా వలసలను బాగా ప్రోత్సహించాయి. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రయాణాలు, అనాదిగా కొనసాగుతున్న మేధో వలస ధోరణికి చక్కటి ఉదాహరణలు. భారతీయ నిపుణులు



ప్రపంచ ప్రతిభా రంగంలో ఆధిపత్యం చెలాయిస్తూ కీలక ఆర్థిక వ్యవస్థలలో స్థానిక ఉద్యోగుల కంటే అధిక మధ్యస్థ జీతాలను పొందుతున్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్, ఫైనాన్స్, ఆరోగ్య సంరక్షణ రంగాలలో భారీ ప్రతిభ కొరత కారణంగా, ప్రపంచం ప్రధాన కేంద్రాలలో భారతీయ నైపుణ్యంపై ఎక్కువగా ఆధారపడుతోంది. అమెరికాలో అధిక వేతనాలకు అవకాశంగల స్టెమ్, కార్పొరేట్ ఉద్యోగాలలో భారతీయులు ఆధిపత్యం చెలాయిస్తూ అమెరికా పౌరులకంటే 10 వేలు అధికంగా సగటున లక్షా నలభై వేల డాలర్లు సంపాదిస్తున్నారు. టెక్, సెమీకండక్టర్లు, ఏఐ రంగాలలో భారతీయులు విశేషంగా రాణిస్తున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లో కూడా భారతదేశానికి చెందిన స్కిల్డ్ వర్కర్ వీసా హోల్డర్లు స్థానికుల కంటే గణనీయంగా యేడాదికి సగటున 96,000 పౌండ్లు సంపాదిస్తున్నారు. జర్మనీలో ఆపర్చునిటీ కార్డ్ (ఛాన్సెన్‌కార్టే) వంటి కార్యక్రమాల ద్వారా భారీగా ప్రయోజనం పొందుతూ, భారతీయులు ఆటోమోటివ్ ,మెకానికల్ ఇంజినీరింగ్‌తో పాటు డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలలో కీలకంగా రాణిస్తున్నారు. పన్ను రహిత సంపాదన సామీప్యత కారణంగా యుఏఇలో భారతీయులు ఫైనాన్స్, టెలికమ్యూనికేషన్స్, క్లౌడ్ టెక్నాలజీస్ రంగాలలో రాణిస్తున్నారు. కెనడా, ఆస్ట్రేలియాలో నిరంతరం కొరత ఉండే హెల్త్‌కేర్, ఐటి రంగాలలో భారతీయులు పాయింట్ల ఆధారిత ఎక్స్‌ప్రెస్ ఎంట్రీ, స్కిల్డ్ పిఆర్ కార్యక్రమాల ద్వారా వలసపోతున్నారు. భారతదేశాన్ని దీర్ఘకాలంగా పీడిస్తున్న ఈ మేధో వలసను అరికట్టడంతో పాటు దానిని దేశాభివృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోంది. ప్రపంచంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు, ప్రయోగశాలలు, పరిశోధనా సంస్థలలో సేవలందిస్తున్న భారతీయ సంతతికి చెందిన ప్రతిభావంతులైన పరిశోధకులు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులువృత్తి నిపుణులను, భారతదేశంలోని కీలకప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు, జాతీయ ప్రయోగశాలలుపరిశోధనా కేంద్రాలతో కలిసి పరిశోధనలు చేయడానికి ఆహ్వానిస్తోంది. ఈ ప్రత్యేక చొరవకింద, విద్యా మంత్రిత్వ శాఖ ప్రధాన మంత్రి పరిశోధన పీఠం పథకం 2026" (ప్రైమ్ మినిస్టర్ రీసెర్చ్ ఛైర్ స్కీం 2026) కోసం 13 ప్రాధాన్యతా రంగాలను గుర్తించి దరఖాస్తులను ఆహ్వానించింది. 2026-27 నుండి 2030-31 వరకు 5సంవత్సరాల పాటు రూపొందించబడిన ఈ కార్యక్రమానికి రూ.200 కోట్ల బడ్జెట్ కేటాయించబడింది. ఫెలోషిప్‌లు, పరిశోధన గ్రాంట్లు, పునరావాస ఖర్చులుసంస్థాగత నిర్వహణ ఖర్చులను భరించడానికి ఈ ప్యాకేజీలు మూడు శ్రేణుల వర్గాలుగా రూపొందించబడ్డాయి. యంగ్ రీసెర్చ్ ఫెలోస్ రూ.4 కోట్ల వరకు, సీనియర్‌రీసెర్చ్ ఫెలోస్ రూ.6.50 కోట్ల వరకు, రీసెర్చ్ ఛైర్స్ రూ.14 కోట్ల వరకు పొందవచ్చు. స్వదేశానికి తిరిగివచ్చే నిపుణులకుఇక్కడ జీతభత్యాలు, పరిశోధనా మౌలిక సదుపాయాలు, పని చేసే స్వేచ్ఛ వంటివి ఏమి లభిస్తున్నాయనేది కీలకంగా మారనుంది. ప్రపంచ శాస్త్రీయ ప్రతిభకు భారతదేశం ఎంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతుందో ఈ అంశాలు నిర్ణయిస్తాయి. విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, కఠినమైన వీసా నిబంధనలు, అధిక ఖర్చుల కారణంగా కోవిడ్19 తరువాత విదేశాలకు వెళ్లేవారి సంఖ్య తగ్గిందని ఇటీవలి గణాంకాలుసూచిస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థులసంఖ్య 31శాతం తగ్గింది. 2023లో 9.08 లక్షలుగా ఉన్న ఈసంఖ్య 2025 నాటికి 6.26 లక్షలకు పడిపోయింది. కెనడా, ఆస్ట్రేలియా, యూకే, అమెరికాలో కఠినమైన వీసా నిబంధనలు, పెరుగుతున్న ఖర్చులే ఈ తగ్గుదలకు కారణం. అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆర్థిక సవాళ్లు, ఏఐ కారణంగా ఏర్పడుతున్న ఉద్యోగాల అనిశ్చితి, వలస వ్యతిరేక ఉద్యమాలు మేధో వలసల తిరోగమ

# ఎల్‌నినో ప్రభావం ఆహార ధాన్యాల ఉత్పత్తిపై పడనుందా?

జి. సత్యనారాయణరాజు

ప్రస్తుతం వాతావరణ శాస్త్రవేత్తలు, అంతర్జాతీయ వాతావరణ సంస్థలు ఎల్‌నినో గురించే తీవ్రంగా ఆందోళన చెందుతున్నాయి. 2026మధ్య నాటికి పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు చాలా వేగంగా పెరుగుతుండటంతో, ఈ ఏడాది సాధారణ ఎల్‌నినో కంటే ప్రమాదకరమైన 'సూపర్ ఎల్‌నినో'అంటే అత్యంత బలమైన ఎల్‌నినో ఏర్పడే అవకాశాలు 60శాతం పైగా ఉన్నాయని ప్రపంచ వాతావరణ సంస్థ, అమెరికాకు చెందిన ఎన్ఓఎఎ హెచ్చరిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రత సగటు కంటే 2లేదా అంతకంటే ఎక్కువ పెరిగితే దానిని 'సూపర్ ఎల్‌నినో' లేదా 'వెరీ స్ట్రాంగ్ ఎల్‌నినో' అని పిలుస్తారు. గత 140 ఏళ్లలోనే ఇది అత్యంత శక్తివంతమైనదిగా మారే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. సూపర్ ఎల్‌నినో వల్ల ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయి వేడి రానుంది. ఇప్పటికే గ్లోబల్ వార్మింగ్ వల్ల భూమి వేడెక్కుతోంది. దీనికి సూపర్ ఎల్‌నినో తోడైతే, 2026 ద్వితీయార్థం, 2027 ప్రారంభంలో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు మునుపెన్నడూ లేని విధంగా పెరిగిపోయి, తీవ్రమైన హీట్‌వేవ్స్ వీస్తాయి. సాధారణ ఎల్‌నినో వస్తేనే భారత్‌లో వర్షాలు తగ్గుతాయి. అదే సూపర్ ఎల్‌నినో వస్తే రుతుపవనాలు పూర్తిగా బలహీనపడి, దేశంలోని కేంద్ర, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో తీవ్రమైన కరువు ఏర్పడే ప్రమాదం ఉంది. ఆస్ట్రేలియా, ఇండోనేషియా, అమెజాన్ అడవు ల్లో పిడుగులు, అడవి మంటలు పెరిగే అవకాశం ఉంది. అలాగే భారత్‌తోపాటు ఆసియాదేశాలలో వ్యవసాయ దిగు బడులు దారుణంగా పడిపోయి ఆహారకొరత ఏర్పడవచ్చు. ఎల్‌నినోవల్ల ఒకవైపు కరవువస్తే, మరోవైపు తూర్పుఆఫ్రికా, అమెరికాలోని కొన్ని ప్రాంతాలు, పెరూ, ఈక్వెడార్ వంటి దేశాలలో అసాధారణ భారీవర్షాలు, వినాశకరమైన వరదలు ముంచెత్తుతుంటాయి. పసిఫిక్ మహాసముద్రంలో గాలి దిశలు వేగంగా మారుతున్నాయి. అక్కడ ఏర్పడిన కొన్ని అసాధారణ తుఫానుల వల్ల వేడి నీరు తూర్పు వైపునకు నెట్టబడుతోంది. దీనివల్ల ఎల్‌నినో తీవ్రత రోజురోజుకూ బలపడుతోంది. వాతావరణ నిపుణుల ప్రకారం రాబోయే ఆగస్టు, నవంబర్ అత్యంత కీలకంగా భావిస్తున్నారు. ఈ సూపర్ ఎల్‌నినో గనుక పూర్తిస్థాయిలో విజృంభిస్తేప్రపంచ ఆర్థికవ్యవస్థ, వ్యవసాయ రంగంపై దీని ప్రభావం చాలా కాలం పాటు ఉంటుందని ఆహార నిపుణులు ఆందోళనకు గురవుతున్నారు. ఎల్‌నినో ప్రభావం భారత ఆహార ఉత్పత్తి రంగంపై ఖచ్చితంగా పడనుంది. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం అంటే దాదాపు 92శాతం వరకూ నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తం ఆహారఉత్పత్తిలో దాదాపు 40ఖరీఫ్ సీజన్ నుంచే వస్తుంది. వర్షాలు సకాలంలో పడకపోతే, లేదా తక్కువగా ఉంటే ప్రధాన ఖరీఫ్‌పంటలైన వరి, పప్పుధాన్యాలు, సోయాబీన్, జొన్నలు, మొక్కజొన్న, పత్తిసాగుపై తీవ్రప్రభావం పడుతుంది. అదిరాబోయే రోజుల్లో ఆహార సంక్షోభానికి కారణం అవుతుంది. వర్షాలు తక్కువగా పడటంవల్ల నదులు, డ్యామ్‌లలో నీటి మట్టాలు పడిపోతాయి. ఇప్పుడు వర్షాలు పడకపోతే చాలామటుకు రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీకి చేరవచ్చు. రిజర్వాయర్ల నుంచి ఉత్పత్తిఅయ్యే విద్యుత్ కూడా తగ్గుతుంది. ఖరీఫ్ ముగిసిన తర్వాత వచ్చే రబీ సీజన్‌లో పండించే గోధుమలు, శనగలు, ఆవాలు వంటి పంటలకు జలాశయాల్లోని నీరే ప్రధాన ఆధారం. ఎల్‌నినో ప్రభావంతో జలాశయాలు ఎండిపోతే రబీ పంటల దిగుబడి కూడా తగ్గుతుంది. వర్షాలు కురవకుండా, ఎండలు ఎక్కువగా ఉంటే భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతుంది. ఆహార ఉత్పత్తి తగ్గితే మార్కెట్‌లో డిమాండ్‌కు సరిపడా సరఫరా ఉండదు. దీనివల్ల బియ్యం, పప్పులు, వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉంది. ఇది సామాన్యుల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. భారతదేశం పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్ లక్ష్యాల కోసం చెరకు, మొక్కజొన్న, విరిగిన బియ్యాన్ని ఎక్కువగా ఉపయోగిస్తోంది. ఎల్‌నినో వల్ల చెరకు, మొక్కజొన్న దిగుబడి తగ్గితే, ప్రభుత్వం ఇంధనం కంటే దేశ ఆహార భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. దీనివల్ల ఇథనాల్ ఉత్పత్తి వ్యూహాలు మారవచ్చు. తక్కువ నీటితో పండే చిరుధాన్యాల సాగు, బిందు సేద్యం ముందస్తు నీటి యాజమాన్య పద్ధతుల ద్వారా ఈ నష్టాన్ని

# బాల్య వివాహాలు సమాజానికి సవాళ్లు!

మేకిరి దామోదర్

సమాజం ఎంత ఆధునికమవుతున్నా, విద్యా ప్రమాణాలు పెరుగుతున్నా, సాంకేతికంగా ప్రపంచంతో పోటీ పడుతున్నా కుటుంబ వ్యవస్థను ప్రభావితం చేసే రెండు విరుద్ధ ధోరణులు ఇంకా మన ముందే నిలిచి ఉన్నాయి. ఒకవైపు చట్టాన్ని ధిక్కరించి జరుగుతున్న బాల్య వివాహాలు, మరోవైపు కెరీర్, ఆర్థిక స్థిరత్వం, వ్యక్తిగత లక్ష్యాల పేరుతో వివాహాలు, సంతానాన్ని మితిమీరిన స్థాయిలో వాయిదా వేయడం. ఈరెండు ధోరణులు వ్యక్తిగత జీవితాలనే కాదు, రేపటి తరాల ఆరోగ్యం, కుటుంబ బంధాలు, జనాభా నిర్మాణం, సామాజిక స్థిరత్వంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అందుకే ఈ సమస్యను భావోద్వేగాలతో కాకుండా శాస్త్రీయ, సామాజిక, ఆరోగ్యపరమైన దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉంది. చట్టం ప్రకారం అమ్మాయికి కనీస వివాహ వయస్సు 18సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు. అయినప్పటికీ దేశంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్య వివాహాలు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన 2019-21 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా 23.3 శాతం మంది బాలికలు 18సం॥రాలు నిండక ముందే వివాహ బంధంలోకి అడుగు పెడుతున్నారు. పశ్చిమ బెంగాల్ (41.6 ), బీహార్ (40.8) అత్యధిక శాతంతో ముందుండగా, ఆంధ్రప్రదేశ్ (29.3) ఏడు, తెలంగాణ (23.5 ) ఎనిమిదో స్థానాల్లో ఉన్నాయి. జమ్మూ-కాశ్మీర్‌లో ఈ శాతం అత్యల్పంగా నమోదైంది. అబ్బాయిల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. దేశవ్యాప్తంగా 17.7 శాతం మంది అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండక ముందే వివాహం చేసుకుంటున్నారు. బీహార్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ అగ్రస్థానాల్లో ఉండగా తెలంగాణలో 16.3 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 14.5 శాతం నమోదైంది. ఈ గణాంకాలు అభివృద్ధి చెందుతున్న దేశానికి ఏమాత్రం శుభసూచకాలు కావు. బాల్య వివాహాల వెనుక అనేక సామాజిక, ఆర్థిక కారణాలున్నాయి. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, అమ్మాయి భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన చదువు మధ్యలో మానేయడం, సంప్రదాయాలు, మూఢనమ్మకాలు, కట్న భయం, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం. ప్రేమ వ్యవహారాల భయంతో తొందరపాటు నిర్ణయాలు. ఈ కారణాలన్నీ కలిసొచ్చి బాల్య వివాహాలకు దారితీస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. బాల్య వివాహాలు అధికంగా జరిగే గ్రామాల్లో వేలాది అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 2025-26 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,600 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 1,299 బాల్య వివాహాలను అధికారులు అడ్డుకున్నారు. అంటే రోజుకు సగటున ముగ్గురు చిన్నారులను బాల్య వివాహాలబారిన పడకుండా రక్షించినట్లే. కొన్ని జిల్లాల్లో బాల్య



వివాహాల శాతం తక్కువగా ఉన్నప్పటికీ, హెల్ప్‌లైన్‌కు ఎక్కువ ఫిర్యాదులు రావడం ప్రజల్లో అవగాహన పెరుగుతోందనే సానుకూల సంకేతం. బాల్య వివాహం కేవలం చట్టవిరుద్ధ చర్య మాత్రమే కాదు; అది ఒక చిన్నారి జీవితాన్ని అనేక కోణా ల్లో ప్రభావితం చేస్తుంది. చదువు మధ్యలో ఆగిపోవడం, ఉపాధి అవకాశాలు కోల్పోవడం, ఆర్థికంగా ఆధారపడే పరి స్థితి, చిన్న వయసులో గర్భధారణ, రక్తహీనత, పోషకా హార లోపం, ప్రసవ సమయంలో ప్రాణాపాయం, శిశు మరణాల ప్రమాదం, కుటుంబ హింసకు గురయ్యే అవకా శాలు పెరగడం వంటి అనేక సమస్యలు ఎదురవుతాయి. ఒక బాల్య వివాహం..ఒక తరం భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయంగా మారుతుంది. ఇప్పటి యువతలో మరో కొత్త సామాజిక ధోరణి వేగంగా పెరుగుతోంది. ఉన్నత చదువు లు, విదేశీ ఉద్యోగాలు, కెరీర్, ఆర్థిక స్థిరత్వం, స్వేచ్ఛాయుత జీవనం వంటి కారణాలతో వివాహాలను సంవత్సరాల తర బడి వాయిదా వేస్తున్నారు. వివాహం అయిన తర్వాత కూడా పిల్లలను కనడానికి చాలాకాలం వేచి చూస్తున్నారు. 'ఇంకా సమయం ఉంది' అనే భావనతో తీసుకునే నిర్ణయాలు కొన్నిసార్లు జీవితాంతం బాధను మిగులుస్తున్నాయి. నేడు దేశ వ్యాప్తంగా సంతానలేమి చికిత్సా కేంద్రాలు, ఐవీఎఫ్ కేంద్రాల సంఖ్య వేగంగా పెరుగుతోంది. దీనికి ఆధునిక వైద్యం అభివృద్ధి ఒక కారణమైతే, ఆలస్య వివాహాలు, ఆలస్య గర్భధారణలు మరో ప్రధానకారణమని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో 35సంవత్సరాల తర్వాత గర్భధారణ అవకాశాలు తగ్గడం, గర్భస్రావాల ప్రమాదం పెరగడం, ఇతర ఆరోగ్య సమస్యలు రావడం శాస్త్రీయంగా నిరూపితమైన అంశాలు. పురుషుల్లో కూడా వయస్సు, ఒత్తిడి, జీవనశైలి ప్రభావం సంతానోత్పత్తిపై ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ఆధునిక జీవనశైలి కూడా కుటుంబ జీవితాన్ని ప్రభావితం చేస్తోంది. అధిక ఒత్తిడి, నిద్రలేమి, జంక్‌ఫుడ్, వ్యాయామం, లేకపోవడం, ఊబకాయం, ధూమపానం, మద్యపానం, వాయు కాలుష్యం, డిజిటల్ జీవనశైలి, ఇవన్నీ కలిసి యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్ సంతాన అవకాశాలను ప్రభావితం చేస్తున్నాయి. సమతుల్య జీవన ప్రణాళిక అవసరం కెరీర్ అవసరం. ఆర్థిక స్వావలంబన అవసరం. జీవితంలో ప్రతి దశకు ఒక ప్రాధాన్యం ఉంటుంది. చదువు, ఉద్యోగం, వివాహం, కుటుంబం వీటన్నింటి మధ్య సమతుల్యత ఉండాలి. బాల్య వివాహాలను నిర్మూలించడంలో ప్రభుత్వయంత్రాంగం మాత్రమే కాదు, గ్రామపంచాయతీలు, పాఠశాలలు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, మీడియా, ముఖ్యంగా తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి. ప్రతి బాలిక పాఠశాలలో ఉండాలి. ప్రతి యువకుడు, యువతి వివాహంపై శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలి. కుటుంబ ప్రణాళికపై సరైన సమాచారం అందుబాటులో ఉండాలి. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశం ఎన్నో విజయాలు సాధిస్తున్న ఈ కాలంలో, ఒకవైపు బాల్య వివాహాలు, మరోవైపు అతిగా ఆలస్యమయ్యే వివాహాలు సమాజానికి రెండు విభిన్న దిశలనుంచి సవాళ్లు విసురుతు న్నాయి. బాల్య వివాహం జీవితాన్ని దెబ్బతీస్తే, అతిగా ఆలస్యమయ్యే వివాహం కూడా అనేక సందర్భాల్లో కుటుంబ ఆశయాలను సంక్లిష్టం చేయగలదు. సమతుల్యమైన నిర్ణయాలే ఆరోగ్యకరమైన కుటుంబాలకు, బలమైన

## రూ. 24.6 లక్షల ప్యాకేజీతో ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థికి సెమీకండక్టర్స్ క్యాంపస్ డ్రైవ్ లో ఉద్యోగం

గుంటూరు విద్య జూలై 8 ప్రభాతవార్త : సెమీకండక్టర్స్ తయారీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా వున్న ఎన్ ఎక్స్ పి సెమీకండక్టర్స్ కంపెనీ తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ విభాగానికి చెందిన విద్యార్థిని బండ్లమూడి మనోజ్ఞ రూ.24.6 లక్షల భారీ ప్యాకేజీతో సాఫ్ట్వేర్ ఇంజనీర్ హోదాకు ఎంపిక కావడం గర్వకారణమని, అంతేకాకుండా ఇంటర్న్‌షిప్ కాలంలోనే నెలకు రూ.43,000



స్టైపెండ్ పొందడం విద్యార్థి ప్రతిభకు నిదర్శనమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్ డా. జగదీష్ కె. మద్దినేని హర్షం వ్యక్తం చేసారు.
ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన విద్యార్థిని కళాశాల సిబ్బంది అభినందించారు. భారతదేశాన్ని ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ తయారీ, చిప్ డిజైన్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "ఇండియా సెమీకండక్టర్ మిషన్" దేశ పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలువనున్నదని, ఇటువంటి కీలక సమయంలో సెమీకండక్టర్స్ లో తమ కళాశాల విద్యార్థి ఉద్యోగం సాధించడం గర్వకారణమని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, సెమీకండక్టర్, వి ఎల్ ఎస్ ఐ , కృత్రిమ మేధస్సు , ఎంబెడెడ్ సిస్టమ్స్, అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ వంటి భవిష్యత్ సాంకేతిక రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అనుగుణమైన శిక్షణా కార్యక్రమాలు అందిస్తున్నట్లు తెలిపారు. సెమీకండక్టర్స్ లో సాధించిన ఈ ఉద్యోగం అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాసరావు, కళాశాల ట్రైనింగ్ ప్లేస్మెంట్ అధికారులు సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్మెంట్ ఇన్చార్జ్లు ఉద్యోగం సాధించిన విద్యార్థిని అభినందించారు.

## ఏపీ డీఈఈసెట్-2026 ఫలితాలు విడుదల

గుంటూరు విద్య జూలై 8 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు విడుదల చేసినట్లు సెట్ రాష్ట్ర కన్వీనర్ ,గుంటూరు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి. లింగేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరైన అభ్యర్థుల ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు . ఈ సంవత్సరం నిర్వహించిన డీఈఈసెట్-2026 పరీక్షకు మొత్తం 14,093 మంది అభ్యర్థులు హాజరుకాగా, వారిలో 11,303 మంది (80.20 ) అర్హత సాధించారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ, తదుపరి కౌన్సెలింగ్ ప్రక్రియ, ధృవపత్రాల పరిశీలన, వెబ్ ఆప్షన్లు మరియు సీట్ల కేటాయింపు తదితర వివరాలను త్వరలో అధికారిక వెబ్‌సైట్ (https://apdeecet.apcfss.in/ ) /నోటిఫికేషన్ ద్వారా వెల్లడిస్తామని కన్వీనర్ బి. లింగేశ్వర రెడ్డి ఆ విరి ప్రకటనలో తెలిపారు.

## రాజ్యసభ సభ్యులుగా భాష్యం రామకృష్ణ ఎంపిక ఉపాధ్యాయ లోకానికి గర్వ కారణం...

గుంటూరు విద్య జూలై 8 ప్రభాతవార్త : రాజ్యసభ సభ్యులుగా భాష్యం రామకృష్ణ ఎంపిక ఉపాధ్యాయ లోకానికే గర్వకారణం అని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. హైమారావు గుంటూరు జిల్లా అధ్యక్షులు పి. సాయి విశ్వనాథ్ లు పేర్కొన్నారు. . అసోసియేషన్ నాయకులు భాష్యం రామకృష్ణ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టెట్ పై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో చట్ట సవరణ చేసేలా కృషి చేయాలని, ఈ లోగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న టెట్ పరీక్ష క్వాలిఫైయింగ్ మార్కులు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు కేటగిరీ తో సంబంధం లేకుండా అందరికీ ఒకే విధంగా సమానంగా ఉండేలా మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భాష్యం రామకృష్ణ ని



నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు పూల బొకే శాలువాతో ఘనంగా సత్కరించారు. 2011 కు ముందు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికై ప్రస్తుతం మరలా ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఉత్తీర్ణులు అవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ద్వారా చట్ట సవరణ చేసేలా కృషి చేయాలని గౌరవ రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ ని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా గౌరవ రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ పి లలిత బాబు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్ వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి ఏ వి కృష్ణారావు, గుంటూరు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వి రాఘవులు, టి శ్రీనివాస్, రాష్ట్ర ట్రైబల్ టీచర్స్ కన్వీనర్ బ్రహ్మం, నగర ఉపాధ్యక్షులు టి రవి, ఎ.ఏసోబు, టి విజయ రాజు, నగర కార్యదర్శి వెంకటేశ్వర్లు నాయక్ , టి రవివంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 9 ,10 తేదీలలో ఉచితంగా సోల్డరింగ్ సేవలు

గుంటూరు విద్య జూలై 8 ప్రభాతవార్త: జూలై 9 10 తేదీలలో జేకే జువెలర్ వర్క్స్ సంస్థ నిర్వహించే ఉచిత సోల్డరింగ్ సేవలను వినియోగదారులు వినియోగించుకోవాలని, స్వర్ణకారుల అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని విశ్వబ్రాహ్మణ సంఘం గుంటూరు అధ్యక్షులు కడియాల సుబ్బారావు, ఏపీ కాటన్ మిల్స్ ఉపాధ్యక్షులు కె ఎస్ ఆర్ నేతాజీ మిత్రమండలి చైర్మన్ కొమ్మాలపాటి శ్రీనివాసరావులు అన్నారు. లక్ష్మీపురంలోని సూర్య ఎస్టేట్ బిల్డింగ్ నందు విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం గుంటూరు ఆఫీస్‌లుతో జేకే జువెలర్ వర్క్స్ 24వ పాలిష్ సంస్థ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు గోపీకృష్ణ మాట్లాడుతూ ఆధునిక కాలంలో



బంగారు ఆభరణాల పాలిషింగ్ పనిలో మెరుగైన మార్పులు వచ్చాయన్నారు. వినియోగదారులకు మా ద్వారా ఉత్తమమైన సేవలు అందించనున్నామన్నారు. ఆభరణాల మరమ్మతులు, పాలిషింగ్ తదితర పనులలో ఆధునిక విధానాలను అమలు చేస్తున్నామన్నారు. ఆభరణాలు ఇరిగిన అంశాలలో అతుకులు కనబడకుండా డిజిటల్ టెక్నాలజీతో వాటిని అమర్చటం ప్రత్యేకతగా ఉందన్నారు. ఈ ఆధునిక సదుపాయాలు సిల్వర్, గోల్డ్ ఆభరణాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. జులై 9, 10 తేదీలలో మా వినియోగదారులకు సోల్డరింగ్ సేవలను అందించనున్నామని తెలిపారు. గంటలమ్మ చెట్టు కె.వి.ఆర్ కాంప్లెక్స్ నందు కూడా ఈ సేవలు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయన్నారు.
ఈ కార్యక్రమానికి యునైటెడ్ స్టేట్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్పెషలిస్ట్, వాషింగ్టన్ డిసి హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ వల్లూరి శ్రావణి, ది గుంటూరు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు పి మహమ్మద్ ఖాన్ లు హాజరయ్యారు.

## సంఘస్తుల ఐక్యతతోనే సమాజాభివృద్ధి సాధ్యం

గుంటూరు విద్య జూలై 8 ప్రభాతవార్త: సంఘస్తుల ఐక్యతతోనే ఏదైనా సాధ్యమని సంఘ అభివృద్ధిలో, సంఘ సంక్షేమంలో సంఘస్తులందరూ పాలి భాగస్తులై పరిశుద్ధ పేతురు లూథరన్ దేవాలయ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని సెంట్రల్ గుంటూరు సీనడ్ బిషప్ రైట్ రెవరెండ్ డాక్టర్ ఎస్ జె బాబురావు తెలిపారు. పరిశుద్ధ పేతురు లూథరన్ దేవాలయము నల్లపాడు ప్యారిస్ చర్చి పాస్టర్ కి గృహ నిర్మాణం జరిపే అంశంలో జరిగిన పునాది కార్యక్రమంకు బాబురావు ముఖ్య అతిథిగా



విచ్చేసి మాట్లాడారు. తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ స్థానిక పాస్టర్ నివాసానికి తగిన స్థలాన్ని ఇచ్చిన దాతలు గుడిమెట్ల రాజా, రాజకుమారి దంపతుల సేవా నిరతి ఎనలేనిదన్నారు. సహాయ దాతలుగా నిలిచిన గోగులమూడి దయానందం పార్వతి దంపతుల సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరింతమంది సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందన్నారు. సంఘస్తులందరూ ఐక్యతగా ఉండి గృహ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. చర్చి డెలిగేట్ గుంటూరు పరిశుద్ధ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఈఎల్ సి సంఘ కాపరి చేబ్రోలు రవి, సంఘ పెద్దలు, సంఘస్తులు, స్త్రీల సమాజం, సండే స్కూల్ పిల్లలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. పిసిసి సభ్యులు, సంఘ పెద్ద పుల్లగూర ఆనందబాబు, గోగులమూడి సుందరరావు, మేరుగా దేవదాస్, సత్యాన్వేష్, దాసరి దేవరాజ్, కర్రీ చైతన్య, మాజీ సంఘ పెద్దలు

# అమరావతి వార్త



## చిరునామాల్లో నివసించని వారి వివరాలు క్షేత్రస్థాయిలో మరోసారి పరీక్షించాలి : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,జూలై 7,ప్రభాతవార్త: ఓటరు జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆయా చిరునామాల్లో నివసించని వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పూర్తిస్థాయిలో పరిశీలించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన తన పర్యటనలో భాగంగా తూర్పు నియోజక వర్గం లోని జెడీ నగర్,తోట వారి వీధిలో ఉన్న 59వ సచివాలయాన్ని సందర్శించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆయా చిరునామాల్లో నివసించని వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పూర్తి స్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. గతంలో తూర్పు నియోజక వర్గ పరిధి లోని లబ్దిదారులకు జక్కంపూడిలో గృహాలు కేటాయించి అక్కడికి తరలించినట్లైతే,జక్కంపూడిలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి అక్కడ నివసిస్తున్న విజయవాడ



వాసులందరూ ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జక్కంపూడిలో ఎస్ఐఆర్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అనంతరం 59వ సచివాలయంలో ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించిన కమీషనర్,తక్కువ పురోగతి నమోదు చేసిన బూత్ లెవెల్ అధికారులతో నేరుగా మాట్లాడి వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రక్రియను వేగవంతంగా,నాణ్యతతో పూర్తి చేసే విధంగా అవసరమైన మార్గదర్శకాలు అందించి పురోగతి మెరుగుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజక వర్గ ఈఆర్వో వెన్నెల శ్రీను,సూపర్‌వైజర్లు,బిఎల్ఓలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు చర్యలు : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,జూలై 7,ప్రభాతవార్త: నగరంలోని వాయు కాలుష్యాన్ని తగ్గించి ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ పలు చర్యలు సమర్థవంతంగా అమలు చేస్తోందని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం అమలుపై కేంద్ర ప్రభుత్వం నియమించిన ఆడిట్ సంస్థ సీఎస్ఐఆర్-నీరీ



అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కమీషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొని నగరంలో ఎన్‌సీఏపీ కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు,వాటి పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు ఎండ్ టు ఎండ్ రోడ్ల అభివృద్ధి,వర్టికల్ గార్డెన్ల ఏర్పాట్లు,ఫౌండేన్ల నిర్మాణం,అవెన్యూ ప్లాంటేషన్,రోడ్డు డివైడర్లలో పచ్చదనం పెంపు,మిస్ట్ వాహనాల వినియోగం,మెకానికల్ రోడ్ స్వీపింగ్ వాహనాల ద్వారా రోడ్ల శుభ్రత వంటి చర్యలను చేపడుతున్నామని తెలిపారు. రోడ్లపై దుమ్ము వ్యాప్తిని తగ్గించడం,నగర హరితావరణాన్ని విస్తరించడం,ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి,సీఎస్ఐఆర్-నీరి ప్రతినిధులు ఏపీ సీపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ హేమ ఆల్య,జిల్లా పౌరసరఫరాల అధికారి వాణి,ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్‌రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజాదికాలు

విజయవాడ కార్పొరేషన్,జూలై 7,ప్రభాతవార్త: విజయవాడ,టిటిడి ఆలయంలో బుధవారం వార్షికోత్సవ మహోత్సవాల సందర్భంగా దేవాలయంలో ప్రధాన అర్చకులు మురళీకృష్ణ,శశికిరణ్ తదితర వేదపండితులు విశేష పూజాదికాలను నిర్వహించారు. ఈ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు,ఆరాధనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని దివ్య అనుగ్రహాన్ని పొందారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం మహా శాంతిహోమంను ఘనంగా నిర్వహించారు. వేదపండితుల వేదమంత్రోచ్ఛారణ నడుమ పూర్ణాహుతిని సమర్పించారు. హోమగుండం నుంచి వెలువడిన మంత్రఘోషలు,ఆధ్యాత్మిక పరిమళాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది.అనంతరం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర కలశాభిషేకను శాస్త్రోక్తంగా నిర్వహజంచారు. పవిత్ర తీర్థ జలాలతో జరిగిన అభిషేకం అనంతరం విశేష అలంకారంలో అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. వార్షికోత్సవ కార్యక్రమాల్లో ఆలయ సూపరిండెంటెండ్ మల్లిఖార్జునరావు,టెంపుల్ ఇనస్పెక్టర్ లలితా రమాదేవి,అసిస్టెంట్ ఇనస్పెక్టర్ రోహిత్,న్యాయవాదులు విజయకుమార్,ప్రసాద్,పడవల ఏడుకొండలు, భక్తులువేణు, ప్రసాదరెడ్డి, శాంతిశ్రీ,తులసి, అప్పారావు,వెన్నా నారాయణరావు,లోకేశ్వరరావు,వేంకటేశ్వరరావు,సీతారామయ్య తదితర భక్తులు,సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి,అమ్మవారి ఆశీస్సులు పొందారు.



## కర్నాటక సంగీత ప్రపంచంలో మహోన్నతుడు మంగళంపల్లి బాలమురలీ కృష్ణ

గుంటూరు కల్చరల్,జూలై 08,ప్రభాతవార్త : తన 86ఏళ్ళ జీవితంలో 25వేలకు పైగా కచేరీలు నిర్వహించి కర్నాటక సంగీతానికి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన మంగళంపల్లి బాల మురళీకృష్ణ సంగీత ప్రపంచంలో మహోన్నతుడని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో మధురగాన సరస్వతి మంగళంపల్లి బాలమురళీకృష్ణ జయంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ మాట్లాడుతూ సంగీతంలోని అన్ని విభాగాల్లోనూ విస్తారమైన పాండిత్యం, మంత్ర ముగ్ధుల్ని చేసే గాత్రం, కంపొజింగ్‌లో ప్రత్యేక శైలి బాల మురళీ కృష్ణను అత్యున్నత శిఖరాలకు చేర్చాయ న్నారు. మొట్టమొదట పండిట్ భీమ్‌సేన్ తో కలసి ముంబైలో జుగల్బందీ నిర్వహించారన్నారు. సంగీత



విద్వాంసుడు వివిఎస్ఎన్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ సుమారు 8దశాబ్దాలపాటు సంగీత ప్రపంచంలో తనదైనశైలిలో రసజ్ఞులను ఉర్రూతలూగించిన విశేష వాగ్గేయకారుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ అన్నారు.పద్మశ్రీ,పద్మభూషణ్,పద్మవిభూషణ్ పురస్కారాలు అందుకున్నది ఆయన ఒక్కడే అన్నారు.కార్యక్రమంలో గాయనీ గాయకులు రాజశేఖర్,సాయిబాబు,రాజ్యలక్ష్మి,రజని,పార్వతీలు బాలమురళీకృష్ణ గేయాలను ఆలాపించారు.

## ఏఎన్‌యు వద్ద ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక వేడుకలు

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం,జూలై8, ప్రభాతవార్త: ఏఎన్‌యు వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) 32వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఎంఇఎఫ్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ఎంఆర్‌పిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు కూడా చేశారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య పి.జె.రత్నాకర్ మాట్లాడుతూ మందకృష్ణ చేసిన నిరంతర పోరాటం వల్ల ఎస్సీ వర్గీకరణ జరిగి మాదిగ, ఉపకులాలు, ఇతర ఎస్సీ సామాజిక వర్గాలకు సైతం సమన్యాయం జరిగిందన్నారు. ఈ



ఉద్యమం వల్ల ఎస్సీ వర్గీకరణపై దేశ వ్యాప్త చర్చ జరిగిందని గుర్తుచేశారు. సామాజిక న్యాయం కోసం మందకృష్ణ చేసిన కృషి చారిత్రాత్మకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వికాస మాజీ కార్యదర్శి నేలపాటి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు నూతక్కి వెంకటేశ్వర్లు, డిప్యూటీ రిజిస్ట్రార్ సబిత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్.తాతయ్య, దినసరి ఉద్యోగుల నాయకులు రమేష్‌బాబు, మణికంఠ, కాంట్రాక్ట్ ఉద్యోగులు కె.కిషోర్, ఎన్.విజయ్‌కుమార్. టైమ్ స్కేల్ ఉద్యోగులు కడియం జేమ్స్, నంబూరు రాంబాబు, నంబూరు రత్నకిషోర్, కోడూరు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున యూనివర్సిటీ కీర్తి విశ్వవ్యాప్తం

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం,జూలై8, ప్రభాతవార్త: ఇంతింతై వటుడింతై అన్నట్లు ఏఎన్‌యు కీర్తి విశ్వవాప్తంగా ప్రజ్వరిల్లుతోందని ఏఎన్‌యు ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కంచర్ల గంగాధరరావు పేర్కొన్నారు. 50వ వసంతంలోకి వచ్చిన ఏఎన్‌యు స్వర్ణోత్సవ సంబరాలను నేటి కార్యక్రమంతో ప్రారంభించారు. అందులోభాగంగా వర్సిటీలో అధికారులుగా విధులు నిర్వహించిన మాజీ రెక్టార్‌లు, రిజిస్ట్రార్‌లు, డైరెక్టర్‌లు, ప్రిన్సిపాల్స్‌ను బుధవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని వీసి మాట్లాడారు. ఈ వేడుకల్లో గతాన్ని స్మరించుకోవడమే కాకుండా భావితరాలకు దిశానిర్దేశం చేసే అవకాశంగా పేర్కొన్నారు. పూర్వ అధికారుల మార్గనిర్దేశకత్వం వర్సిటీ అభివృద్ధికి అవసరమన్నారు. ప్రస్తుతం ప్రవేట్, డీమ్డ్ యూనివర్సిటీల నుంచి ప్రభుత్వ వర్సిటీలు



తీవ్రపోటీని ఎదుర్కొంటున్నాయని, విద్యారంగంలో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా నూతనకోర్సులు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలతో భాగస్వామ్యం, పరిశోధనలకు ప్రాధాన్యం ఇస్తూ ఏఎన్‌యు ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఏఎన్‌యు మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.కె.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వర్సిటీ ప్రారంభ దశలో ప్రాంగణం మొత్తం చెట్లు, పుట్టలతో నిండిఉండేదని, పరిమిత వనరులతోనే విద్యా కార్యక్రమాలు నిర్వహించాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఆనాటి తెలుగు ఆచార్యులు దోణప్ప వంటి మహనీయులు అత్యున్నతస్థాయి పరిశోధనలు నిర్వహించి వర్సిటీకి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. నేడు ఆధునిక భవనాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, డిజిటల్ సౌకర్యాలతో అభివృద్ధిపథంలో వర్సిటీ ముందుకు సాగుతుందని సంతోషం వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో ప్రపంచ ప్రసిద్ధ పురాతన వర్సిటీలుగా వెలుగొందిన తక్షశిల, నలందా స్థాయికి ఏఎన్‌యు ఎదగాలని ఆకాంక్షించారు. ఆచార్య దక్షిణామూర్తి, ఆచార్య శ్యాంసుంధర్, ఆచార్య కె.ఆర్.ఎస్.సాంబశివరావు, యాప్సీ వైస్‌చైర్మన్ కె.రత్నషీలామణి, రెక్టార్ శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలంలు ప్రసంగించారు. సన్మానగ్రహీతలు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్స్, పాలకమండలి సభ్యులు, అధ్యాపకులు, అధికారులు, పరిశోధకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు దూరవిద్య డిగ్రీ 6వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం,జూలై8, ప్రభాతవార్త: ఏఎన్‌యు దూరవిద్యా కేంద్రం జూన్‌లో నిర్వహించిన బిఏ, బికాం (జనరల్, కంప్యూటర్స్), బిబిఏ కోర్సుల 6వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను వీసి ఆచార్య కె.గంగాధరరావు బుధవారం విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 9202మంది హాజరుకాగా వారిలో 9024మంది ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలను దూరవిద్య వెబ్‌సైట్ నుంచి పొందవచ్చునని అధికారులు తెలిపారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆర్.శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్



జి. సింహాచలం, సిడిఇ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు, పరీక్షల కోఆర్డినేటర్ డి.రామచంద్రన్, ఐసిటి కోఆర్డినేటర్ ప్రభాకరరావు, డిప్యూటీ రిజిస్ట్రార్ సిహెచ్.ఉషారాణి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణవేణి, ఉద్యోగులు కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏబివిపి ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం,జూలై8, ప్రభాతవార్త: ఏబివిపి 78వ జాతీయ విద్యార్థి దినోత్సవం పురస్కరించుకుని స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో బుదవారం రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చెట్టు పెంచడం





ద్వారా గ్లోబల్‌వార్మింగ్‌ను తగ్గించవచ్చునని పేర్కొన్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఏబివిపి ఆల్ ఇండియా స్టేట్ యూనివర్సిటీస్ ప్రముఖ్ అశ్వనిఠాకూర్ మాట్లాడుతూ ఏబివిపి ఆధ్వర్యంలో జరుగుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పవన్‌కుమార్, వర్సిటీ ఎస్ఎఫ్‌డి కన్వీనర్ వెంకటేష్ నాయక్, కో కన్వీనర్ గోపీనాథ్, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్వాంటం కంప్యూటింగ్‌పై ప్రజంటేషన్

ఫ్రాన్స్‌కు చెందిన క్వాండెలో సంస్థ చీఫ్ గ్రోత్ జేవియర్ పెరీరా బుధవారం వర్సిటీని సందర్శించారు. వీసి ఆచార్య కె.గంగాధరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్వాంటం కంప్యూటింగ్‌పై ప్రత్యేక ప్రజంటేషన్ ఇచ్చారు. క్వాంటం కంప్యూటర్ దాని ఉపయోగాలు, విద్యార్థులు, పరిశోధకుల నైపుణ్యాల అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంలో రెక్టార్ శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ లింగరాజు, సిడిసి డీన్ రవికుమార్, ఐసిటి డైరెక్టర్ ప్రభాకర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తౌసిఫ్ అహ్మద్, డా. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం,జూలై8, ప్రభాతవార్త: ఏఎన్‌యు వద్ద దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం వర్సిటీ ఇన్‌చార్జ్ డా॥ పంతగాని రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా వైఎస్ఆర్‌సిపి పొన్నూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ అంబటి మురళీకృష్ణ హాజరై విద్యార్థి సంఘం ఏర్పాటుచేసిన కేక్ కట్‌చేశారు. అనంతరం సుమారు 50మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా రోగులకు ఆరోగ్యశ్రీ, పేదలకు ఉచిత పథకాలు, విద్యార్థులకు ఉచితవిద్యతో పాటు ఫీజు రీఎంబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశారన్నారు. ఆయన పాలన




చారిత్రాత్మకంగా నిలిచిందన్నారు. ఏఎన్‌యులో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. పంతగాని రమేష్ మాట్లాడుతూ ఏఎన్‌యు నేడు సర్వతోముఖాభివృద్ధిలో సాగుతుందంటే వైఎస్ఆర్ ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్ కళాశాలల ఏర్పాటు, 2006, 2009లో శాశ్వత ఉద్యోగాల భర్తీ ఆయన చేసిందే అన్నారు. వర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలకు ఉన్న వై.ఎస్.ఆర్.పేరును తొలగించాలనే నిర్ణయం సరికాదన్నారు. వైఎస్.జగన్మోహన్ రెడ్డి సీఎంగా గెలిచాక వర్సిటీకి మళ్ళీ పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరు గ్రామ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు ఉయ్యూరు సతీష్‌రెడ్డి, పెదకాకాని మండల ఉపాధ్యక్షుడు రమేష్, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్యుపంక్చర్,అక్యుప్రెజర్ వైద్య విధానాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

గుంటూరు కల్చరల్,జూలై 8,ప్రభాతవార్త : ఆక్యుపంక్చర్,అక్యుప్రెజర్ వైద్య విధానాలతో దీర్ఘకాలిక వ్యాధులు చాలా వరకు అతి తక్కువ ఖర్చుతో నయం చేసుకోవచ్చని,ప్రతి ఒక్కరు ఈ వైద్య విధానాలపై అవగాహన కలిగి ఉండం అవసరమని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్య రంగ నిపుణులు కొండవీటి జోజయ్య,షేక్ హుస్సేన్‌లు మాట్లాడుతూ అన్నారు.స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో "ఆక్యుపంక్చర్,అక్యుప్రెజర్" వైద్య విధానాలపై జరిగిన ఆరోగ్యసభకు అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు.సభలో యూటిఎఫ్ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడు,ఆక్యుపంక్చర్ వైద్యరంగ నిపుణులు హీలర్ కొండవీటి జోజయ్య మాట్లాడుతూ 5వేల సంవత్సరాలకు పూర్వమే చైనాలో ఆక్యుపంక్చర్ వైద్య విధానం ఆవిష్కరించబడింది,మందులు లేని ఈ వైద్యాన్ని నేడు ప్రపంచమంతా స్వాగతిస్తుందన్నారు.మరో ఆక్యుపంక్చర్ వైద్య నిపుణులు డాక్టర్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ సాంప్రదాయ ప్రకృతి వైద్య సిద్ధాంతాల మీద ఆధారపడి మనిషి శరీరంలో రోగ కారకమైన వ్యర్థాలు పోగు పడకుండా ఏయే జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేసే అక్యుపంక్చర్ విధానం గురించి అందరూ తెలుసుకోవాలన్నారు.అనంతరం ఆరోగ్యసభకు హాజరైన వారు లేవనెత్తిన సందేహాలను డాక్టర్ జోజయ్య,డాక్టర్ హుస్సేన్‌లు నివృత్తిచేశారు.సభలో కొండవీటి డాక్టర్ జోజయ్య,డాక్టర్ హుస్సేన్‌లను అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## ప్రసాద్, పవన్ కళ్యాణ్‌కు అభినందనలు

చిలకలూరిపేట, జూలై 8,ప్రభాతవార్త: హైదరాబాద్ లో జరిగిన కళామందిర్ 18వ వార్షికోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు , ఈ



కార్యక్రమంలో పుల్లారావు మాట్లాడుతూ ప్రసాద్ ,పవన్ కళ్యాణ్కి శుభాకాంక్షలు తెలుపుతూ వారు కళామందిర్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్షిప్స్, సేవా రత్న అవార్డ్స్ ఇలా అనేక రకాలుగా ప్రజలకు ఉపయోగపడుతూ వారు సేవా దృక్పథం తో ముందుకు సాగుతున్నారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పద్మ శ్రీ అవార్డు గ్రహీత మాగంటి మురళీమోహన్ , ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు చిలకలూరిపేట మండలంలోని పలు యూనిట్లలో సమావేశాలు

చిలకలూరిపేట, జూలై 8,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ నిర్ణయాల మేరకు, మాజీ మంత్రి చిలకలూరిపేట శాసనసభ్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారి ఆదేశాల ప్రకారం ప్రతి నెలా మొదటి బుధవారం నిర్వహించే యూనిట్ సమావేశాల్లో భాగంగా బుధవారం చిలకలూరిపేట మండలంలోని పలు యూనిట్లలో పార్టీ సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాలకు నియోజకవర్గ పరిశీలకులు అడక స్వాములు గారు హాజరై పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులకు,



కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అలాగే భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (శీఐ) ప్రక్రియపై సమీక్ష నిర్వహించి, ప్రతి అర్హత కలిగిన ఓటరుకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పూర్తిచేయాలని, పార్టీ తీలితి లు అప్రమత్తంగా ఉండి ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త పార్టీ నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. అలాగే పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణం, బూత్ కమిటీల బలోపేతం, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం యూనిట్ సమావేశాల ఫోటోలను ల్వీ గిదిశి త్ని లో అప్లోడ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు గారు, చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరీముల్లా గారు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, క్లస్టర్ ఇంచార్జీ గంజి శ్రీనివాసరావు గారు, యూనిట్ ఇంచార్జీ చెన్నంశెట్టి సాంబశివరావు యుగ్రమాసు రవ్వి గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి వాస్తు చెన్నంశెట్టి ఏడుకొండలు, ముత్యాల వీరాంజనేయులు, ప్రసన్న చెన్నంశెట్టినాగ ఆంజనేయులు గారు శ్రీరామమూర్తి బూత్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నాయకులతో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆత్మీయ సమావేశం

చిలకలూరిపేట, జూలై 8,ప్రభాతవార్త: నరసరావుపేట పార్లమెంటు సభ్యులు గౌరవనీయులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారు బుధవారం గుంటూరులోని తమ కార్యాలయంలో ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ ఆత్మీయ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు తాము ఎదుర్కొంటున్న పలు



సమస్యలను, తమ సామాజిక వర్గం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి ఎంపీ గారి దృష్టికి తీసుకువచ్చారు. నాయకులు వివరించిన సమస్యలను విన్న ఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారు.. వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి, అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీ గారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అత్తులూరి సుబ్బారావు (పల్నాడు జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు), కంభంపాటి అనిల్ (జిల్లా సేవాదళ్ అధ్యక్షులు), పాండురంగ శ్రీను (జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు), కనమర్లపూడి రమేష్ (చిలకలూరిపేట మాజీ కౌన్సిలర్), భవనాశ్రీ కిషోర్ (రాజుపాలెం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్), ఎస్ పి ఆర్ కృష్ణ (కారంపూడి మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు), చౌట శ్రీనివాసరావు (టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి) మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

చిలకలూరిపేట, జూలై 8,ప్రభాతవార్త:క్రమశిక్షణ , పట్టుదలతో కష్టపడి చదువుకునే విద్యార్థులు ఉన్నతమైన స్థానాలను అధిరోహించగలరని ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు తోటకూర రామసీత అన్నారు . ఈరోజు పోతవరంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇన్నరవీల్ నేతృత్వంలో స్కాలర్ షిప్ ల పంపిణీ జరిగింది . రొ.కారుమంచి శివరావు ఇన్నర్ వీలు మాజీ అధ్యక్షురాలు , తమ అర్ధాంగి అయిన కారుమంచి సరళ దేవి జ్ఞాపకార్థం పదవ తరగతిలో 80 పైగా మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులకు ఇన్నర్ వీల ద్వారా 50 వేల రూపాయలకు పైగా స్కాలర్షిప్లను పంచిపెట్టారు . ఈ సందర్భంలో అధ్యక్షురాలు మాట్లాడుతూ ఉన్నత మైన ధ్యేయంతో కృషి చేసిన వారికి అపజయమనేది ఉండదన్నారు . శివరావు గారు మాట్లాడుతూ



రాబోయే సంవత్సరం స్కాలర్షిప్ల అమోంట్ను పెంచుతానని మరియు ఇంటర్మీడియట్ పిల్లలకు కూడా స్కాలర్షిప్లు ఇస్తానని అన్నారు . పిల్లలు కష్టపడి చదువుకుంటే ఉన్నతమైన ఉద్యోగాలు వస్తాయన్నారు . ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఇన్నర్ వీలు క్లబ్ మాజీ అధ్యక్షులు నార్నె జయలక్ష్మి, రొటేరియన్ తోటకూర వెంకటనారాయణ, శ్రీహర్ష, ప్రధానోపాధ్యాయురాలు తో పాటు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి .. మాజీ మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట, జూలై 8,ప్రభాతవార్త: దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డి 77 వ జయంతి సందర్భంగా మాజీ మంత్రివర్యులు విడదల రజిని ఆధ్వర్యంలో చిలకలూరిపేట నియోజకవర్గంలో ఘనంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.మొదట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మహానేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. తదుపరి చౌత్రా సెంటర్‌లోని డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారి విగ్రహానికి నివాళులర్పించి, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు శ్రీమతి విడదల




రజిని మాట్లాడుతూ, డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారు ఒక వ్యక్తి మాత్రమే కాదని, కోట్లాది మంది పేదలు, రైతులు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన మహానేత అని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్యం, సామాజిక న్యాయం వంటి ప్రతి రంగంలో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన దార్శనిక నాయకుడు వైయస్ఆర్ అని కొనియాడారు.పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని, పేద విద్యార్థుల ఉన్నత విద్యకు భరోసా కల్పించే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహానేతగా వైఎస్ రాజశేఖరరెడ్డి గారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.మహానేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారి ఆశయాల సాధన కోసం ఏర్పడిన రాజకీయ పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, ఆయన చూపిన ప్రజాసేవ, సంక్షేమ పాలనను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో పార్టీ నిరంతరం పనిచేస్తోందని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో నియోజక వర్గ పార్టీ పరిశీలకులు చిట్ట విజయ భాస్కర రెడ్డి , పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు ఇవ్వాలి ఎస్టీయు డిమాండ్

చిలకలూరిపేట, జూలై 8,ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టియు ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థి కార్యదర్శి కే, కోటేశ్వరరావు ఎస్ టి యు రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న పదోన్నతులు వెంటనే కల్పించాలని ఎస్టియు డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఉద్యోగుల విభజన (బై ఫర్ కేషన్ )జరిగే సమయంలో జిల్లాల వారీగా మంజూరైన పోస్టులు అందులో వున్న పదోన్నతులు ఖాళీ లు పదోన్నతి కల్పించాలని లేనిచో ఖాళీల సర్దుబాటులో స్పష్టత కొరబడుతుందని తెలిపారు,

అన్ని ప్రభుత్వ శాఖల్లో ఈ నెల 13 లోగా పదోన్నతులు పూర్తి చేయాలని తెలిపినందున ఉపాధ్యాయులకు సంబంధించి కూడా ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎంఈఓ,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు (తెలుగు ఇంగ్లీష్ హింది మాథ్స్ సోషల్ సైన్స్ )ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల(పి,యస్,హెచ్ యం)పోస్టులు వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అసోసియేట్ అధ్యక్షులు బొంత రవి,ఉపాధ్యక్షులు యం, శారద, రాష్ట్ర కౌన్సిలర్ విజయ్ కుమార్ పల్నాడు జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు షేక్ జమీర్ భాష,పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు వడ్లాన జయప్రకాష్. నాదెండ్ల మండల అధ్యక్షులు షేక్ మక్బూల్ బాషా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ చిలకలూరిపేట మండల అధ్యక్షులుషేక్ మస్తాన్ వలి కార్యదర్శి వి రమణా నాయక్ ఎడ్లపాడు మండల అధ్యక్షులు జి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ ఎస్ టి యు సీనియర్ నాయకులు చావలి మల్లేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కేరిడ్జ్ లో ఘనంగా వనమహోత్సవం

నరసరావుపేట, జులై 8 ప్రభాతవార్త :: స్థానిక కేరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట వన్ టౌన్ సిఐ ఫిరోజ్ హాజరై, స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సీఐ ఫిరోజ్, మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు, జీవులకు జరిగే మేలు గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పాఠశాల చైర్మన్ నాతాని



వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, చెట్ల ప్రాముఖ్యత, వాటి సంరక్షణ వంటి అంశాలపై ప్రదర్శించిన స్కిట్లు, సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ప్రిన్సిపాల్ బర్నాబాస్, కోఆర్డినేటర్ షహనాజ్, క్యాంపస్ ఇన్‌చార్జ్ కోట బాపూజి పాల్గొన్నారు. ఎన్నార్టీ

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను బాధ్యతగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త :: ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను అత్యంత బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహించాలని బిఎల్ఓలు, బిఎల్ఏలకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సూచించారు. బుధవారం పట్టణంలోని 32, 33 వార్డుల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశమై ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు పేరు తప్పకుండా



జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి వివరాలను సరిచూడాలని సూచించారు. పేర్లు, చిరునామాలు, కుటుంబ వివరాలు, ఓటర్ల మార్పులు, కొత్తగా అర్హత పొందిన వారి నమోదు వంటి అంశాల్లో పూర్తి అప్రమత్తతతో పనిచేయాలన్నారు. అలాగే అనర్హుల పేర్లు తొలగించడం, అర్హుల పేర్లు నమోదు చేయడం, వివరాల్లోని పొరపాట్లను సకాలంలో సరిదిద్దడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి బూత్‌లో జరుగుతున్న పనులను నాయకులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కోరారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్ ....

నరసరావుపేట క్రైమ్, జులై 8 ప్రభాతవార్త : నరసరావుపేట వన్ టౌన్ పోలీసులు ద్విచక్ర వాహనాలను అపహరిస్తున్న దొంగను పట్టుకున్నట్లు నరసరావుపేట డిఎస్పి ఎం. హనుమంతరావు తెలిపారు. నిందితుడు దొంగిలించిన సుమారు 6 లక్షల రూపాయలు విలువ చేసే 10 వెహికల్స్ రికవరీ చేసినట్లు తెలిపారు. బుధవారం నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి హనుమంతరావు వివరాలను వెల్లడించారు. గత కొంతకాలంగా నరసరావుపేట, చుట్టుపక్కల ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలను చేదించే క్రమంలో, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ షేక్ ఫిరోజ్, ఎస్సై వంశీకృష్ణ, పోలీసు సిబ్బందితో కలిసి మంగళవారం సాయంత్రం వినుకొండ రోడ్డులో



వాహనాలను తనిఖీలు చేపట్టారన్నారు. ఈ క్రమంలో అదే ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ప్రకాశంజిల్లా బల్లికురవ మండలం వల్లాపల్లికి చెందిన షేక్. షబ్బీర్ ని పోలీసులు పట్టుకుని విచారించగా, వాహనాల దొంగతనం చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. దొంగ బైక్ మెకానిక్ కావడంతో తాళం వేసినా బండ్లను సైతం దొంగిలించి తీసుకువెళ్లగల సామర్థం ఉందన్నారు. బుధవారం నిందితుడిని కోర్టులో హాజరుపరుస్తున్నట్లు చెప్పారు. వాహనాల దొంగను చాలా త్వరగా పట్టుకున్నందుకు సిఐ ఫిరోజ్, ఎస్సై వంశీకృష్ణ, పోలీసు సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. చాలామంది తమ వాహనాలకు తాళాలు కూడా వేయకుండా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం చాలా గృహాలు, షాపులు, కార్పొరేట్ కంపెనీల వద్ద సీసీ కెమెరాలు ఉంటున్నాయని, ఆ ప్రాంతాలలో తమ వాహనాలను పార్క్ చేసుకునేలా చూడాలని కోరారు. ఆ సమయాలలో దొంగతనాలు జరిగితే వెంటనే ఛేదించే వీలుంటుందని డీఎస్పీ హనుమంతరావు తెలిపారు.

## తాలింఏహునర్ కార్యక్రమానికి రూ.50 వేల విరాళం

నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ముస్లిం విద్యార్థులకు విద్య, నైపుణ్యాభివృద్ధి, పోటీ పరీక్షల శిక్షణ అందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న తాలిం ఏహునర్ (వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్) కార్యక్రమానికి అంజుమన్ కమిటీ అధ్యక్షులు రహమత్ అలీ, మదిన రసూల్ మరియు కన్స్ట్రక్షన్ సభ్యులు రూ.50 వేల విరాళాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ విద్యతో పాటు యువతలో నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను విస్తరించే లక్ష్యంతో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చేపట్టిన తాలింఏహునర్ కార్యక్రమానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే ఇటువంటి కార్యక్రమాలకు ప్రజలు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం సమాజాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ విరాళం రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాల కోసం వినియోగించబడుతుందని, ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ, పోటీ పరీక్షలకు అవసరమైన కోచింగ్ వంటి అంశాలకు తోడ్పాటుగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి

నరసరావుపేట టౌన్, జూలై 8 ప్రభాతవార్త :: నరసరావుపేట పట్టణంలో బుధవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయంలో వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, డాక్టర్ గోపిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి వైసీపీ శ్రేణులకు అందించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని గర్భిణీ స్త్రీలకు బ్రెడ్డు, ఫ్రూట్స్ ను పంపిణీ చేశారు. అలాగే, పట్టణంలోని పలు వార్డులోని వైయస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం తో పాటు రామిరెడ్డి పేట, ప్రకాష్ నగర్, రెడ్డి నగర్, పెద్ద చెరువు, సత్తనపల్లి రోడ్డు వివిధ వార్డుల్లోనే వైయస్సార్ విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలను డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడారు.మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు.ప్రజలే తన బలం, రైతే తన కుటుంబం, పేదవాడి కన్నీరు తుడవడమే తన రాజకీయ ధ్యేయం అని నమ్మి పాలించిన అరుదైన నాయకుడు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని తెలిపారు.ఆయన పాలనలో రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు,ఫీజురీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళల స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు లక్షలాది కుటుంబాల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని డాక్టర్ గోపిరెడ్డి గుర్తు చేశారు.2003లో చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పరిష్కరించేందుకు కృషి చేశారు. ప్రజల మధ్య ఉండే నాయకుడిగా, ఇచ్చిన

## ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పతనమవుతుంది :: డా. గోపిరెడ్డి..

రొంపిచర్ల,జులై 8 ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక ఓటమి ప్రభుత్వం పతనమైపోతుందని పలనాడు జిల్లా వైయస్సార్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.వైసీపీ జిల్లా వాలంటరీ విభాగ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన రామకోటేశ్వరరావు బుధవారం గుంటూరు రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. తనపై నమ్మకంతో పదవిని అందించిన గోపిరెడ్డికి, రామకోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త వైయస్ జగన్ ను రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసుకోవటమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. సర్ కార్యక్రమంలో పాల్గొని



ఓట్లు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పార్టీలోని అన్ని విభాగాల పదవులకు బాధ్యులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీల మహా ధర్నాను జయప్రదం చేయండి

రొంపిచర్ల, జూలై 8 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఆధ్వర్యంలో జులై 10న విజయవాడ ధర్నాచౌక్ లో జరగనున్న బీసీల మహా ధర్నా కార్యక్రమానికి పల్నాడు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో బిసిలు తరలి రావాలని సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను బుధవారం పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు జనాభా దామాషా మేరకు కల్పించాలని, సుప్రీంకోర్టు 50 సేలింగ్ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రద్దు, రాజ్యాంగ రక్షణ, స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఎబిసిడిలుగా వర్గీకరించాలని, చట్టసభల మహిళ రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక హోదా, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్లను సాధించుకునేందుకు జిల్లాలోని బీసీ కులాలు, ప్రజాస్వామిక వాదులు, మహిళలు, ప్రజలందరూ మహాధర్నాలో పాల్గొన్న జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బిళ్ళకంటి శ్రీనివాసరావు, నాయకులు నాగారపు గురు ఆంజనేయులు, కొల్లిపర బాలాజీ, వి. శ్రీరాములు, దమ్మాటి మల్లిఖార్జున, ప్రసన్నకుమార్, బత్తుల వీర వెంకట రాజశేఖర్, తన్నీరు వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## కేసును ఉపసంహరించుకోవాలి

రొంపిచర్ల, జూలై 8 ప్రభాత వార్త : యూట్యూబర్ ప్రశ్న రావణ్ పై పెట్టిన కేసులను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత వైసీపీ ప్రభుత్వంపై ప్రశ్నించి, అధికారం చేపట్టిన తర్వాత ప్రశ్నించే గొంతుకులపై ఉప కేసు పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని పేర్కొన్నారు. ప్రశ్నిస్తున్న వారిపై ఉప చట్టాలను పెట్టుకుంటూ పోతే రాష్ట్రంలో ప్రజలందరిపై ప్రయోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజాస్వామ్యాన్ని పక్కన పెట్టి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే దానికి సరియైన సమాధానం చెప్పలేక ఉప చట్టాలను ఉపయోగించి వారి అరెస్టు చేయడం వేధించటం సరికాదన్నారు. ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను బాధ్యతగా పూర్తి చేయాలి

## ఘనంగా వైఎస్సార్ జయంతి

నరసరావుపేట టౌన్, జూలై 8 ప్రభాతవార్త :: నరసరావుపేట పట్టణంలో బుధవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయంలో వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, డాక్టర్ గోపిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి వైసీపీ శ్రేణులకు అందించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని గర్భిణీ స్త్రీలకు బ్రెడ్డు, ఫ్రూట్స్ ను పంపిణీ చేశారు. అలాగే, పట్టణంలోని పలు వార్డులోని వైయస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం తో పాటు రామిరెడ్డి పేట, ప్రకాష్ నగర్, రెడ్డి నగర్, పెద్ద చెరువు, సత్తనపల్లి రోడ్డు వివిధ వార్డుల్లోనే వైయస్సార్ విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలను డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడారు.మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు.ప్రజలే తన బలం, రైతే తన కుటుంబం, పేదవాడి కన్నీరు తుడవడమే తన రాజకీయ ధ్యేయం అని నమ్మి పాలించిన అరుదైన నాయకుడు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని తెలిపారు.ఆయన పాలనలో రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు,ఫీజురీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళల స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు లక్షలాది కుటుంబాల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని డాక్టర్ గోపిరెడ్డి గుర్తు చేశారు.2003లో చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పరిష్కరించేందుకు కృషి చేశారు. ప్రజల మధ్య ఉండే నాయకుడిగా, ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడిగా ఆయనను ఎంతో మంది ఇప్పటికీ గుర్తు చేసుకుంటారని పేర్కొన్నారు.సేవా భావం, ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం పట్ల ఆయన చూపిన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తిదాయకం అని వివరించారు.మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పించడంతోపాటు ఆయన ఆశయాలు సాధనకు వైఎస్ఆర్సిపి కృషి చేస్తుందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పతనమవుతుంది ::డా. గోపిరెడ్డి..

రొంపిచర్ల,జులై 8 ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక ఓటమి ప్రభుత్వం పతనమైపోతుందని పలనాడు జిల్లా వైయస్సార్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.వైసీపీ జిల్లా వాలంటరీ విభాగ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన రామకోటేశ్వరరావు బుధవారం గుంటూరు రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. తనపై నమ్మకంతో పదవిని అందించిన గోపిరెడ్డికి, రామకోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త వైయస్ జగన్ ను రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసుకోవటమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. సర్ కార్యక్రమంలో పాల్గొని ఓట్లు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పార్టీలోని అన్ని విభాగాల పదవులకు బాధ్యులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీల మహా ధర్నాను జయప్రదం చేయండి

రొంపిచర్ల, జూలై 8 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఆధ్వర్యంలో జులై 10న విజయవాడ ధర్నాచౌక్ లో జరగనున్న బీసీల మహా ధర్నా కార్యక్రమానికి పల్నాడు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో బిసిలు తరలి రావాలని సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను బుధవారం పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు జనాభా దామాషా మేరకు కల్పించాలని, సుప్రీంకోర్టు 50 సేలింగ్ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రద్దు, రాజ్యాంగ రక్షణ, స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఎబిసిడిలుగా వర్గీకరించాలని, చట్టసభల మహిళ రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక హోదా, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్లను సాధించుకునేందుకు జిల్లాలోని బీసీ కులాలు, ప్రజాస్వామిక వాదులు, మహిళలు, ప్రజలందరూ మహాధర్నాలో పాల్గొన్న జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బిళ్ళకంటి శ్రీనివాసరావు, నాయకులు నాగారపు గురు ఆంజనేయులు, కొల్లిపర బాలాజీ, వి. శ్రీరాములు, దమ్మాటి మల్లిఖార్జున, ప్రసన్నకుమార్, బత్తుల వీర వెంకట రాజశేఖర్, తన్నీరు వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రావణ్ పై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలి

రొంపిచర్ల, జూలై 8 ప్రభాత వార్త : యూట్యూబర్ ప్రశ్న రావణ్ పై పెట్టిన కేసులను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత వైసీపీ ప్రభుత్వంపై ప్రశ్నించి, అధికారం చేపట్టిన తర్వాత ప్రశ్నించే గొంతుకులపై ఉప కేసు పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని పేర్కొన్నారు. ప్రశ్నిస్తున్న వారిపై ఉప చట్టాలను పెట్టుకుంటూ పోతే రాష్ట్రంలో ప్రజలందరిపై ప్రయోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజాస్వామ్యాన్ని పక్కన పెట్టి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే దానికి సరియైన సమాధానం చెప్పలేక ఉప చట్టాలను ఉపయోగించి వారి అరెస్టు చేయడం వేధించటం సరికాదన్నారు. ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

మాట నిలబెట్టుకునే నాయకుడిగా ఆయనను ఎంతో మంది ఇప్పటికీ గుర్తు చేసుకుంటారని పేర్కొన్నారు.సేవా భావం, ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం పట్ల ఆయన చూపిన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తిదాయకం అని వివరించారు.మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పించడంతోపాటు ఆయన ఆశయాలు సాధనకు వైఎస్ఆర్సిపి కృషి చేస్తుందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## నేషనల్ బి బోర్డు మెంబర్ గా అన్నే నందకిషోర్ కు అభినందనలు

మంగళగిరి, జూలై 8, ప్రభాతవార్త పెదవడ్లపూడిలో ఇటీవల నూతనంగా నేషనల్ బీ బోర్డు మెంబర్ గా నియమితులైన అన్నే నందకిషోర్ ను ఆయన నివాసంలో బుధవారం పలువురు బీజేపీ నాయకులు కలిసి అభినందించారు. నందకిషోర్ ను బీజేపీ కోస్తా, ఆంధ్ర జోనల్ ఇంచార్జ్ తుళ్ళిమిల్లి



రామకృష్ణ యాదవ్, నాయకులు శాలువాలతో సత్కరించి బొకేలు అందజేశారు. అనంతరం రామకృష్ణ యాదవ్ మాట్లాడారు. జాతీయ తేనెటీగల సంస్థలో జీవితకాల సభ్యునిగా నందకిషోర్ నియమితులవ్వడం సంతోషంగా ఉందన్నారు. టిడిపిలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ఆయన సేవలను గుర్తించి మంత్రి లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పదవికి నామినేట్ చేయడం అభినందనీయమన్నారు. జాతీయస్థాయిలో రైతులు, యువతకు ఉపాధి కల్పించే దిశగా సంస్థని బలోపేతం చేయాలన్నారు. సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించి పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేసి, భవిష్యత్తులో ఆయన ఉన్నత స్థాయికి చేరుకోవాలని యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, బీజేపీ నాయకులు పడమట రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు

తాడేపల్లి, జూలై 8, ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్



వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు మంగళగిరిలో ఘనంగా జరిగాయి. మంగళగిరి బైపాస్ రోడ్డులోని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావుతో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయికి చెందిన వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్ఆర్ ప్రజా సంక్షేమం కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్న నాయకులు, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరం కలిసి పని చేయాలని తెలిపారు.

## వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ పెన్యూర్ కార్యక్రమం విజయవంతం చేయండి

పెదనందిపాడు జూలై 8 (ప్రభాతవార్త) ఏపిఎం సుబ్బారావు ఆధ్వర్యంలో పెదనందిపాడు మండల సమైక్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ పెన్యూర్ అని ప్రభుత్వం తీసుకొచ్చిన నినాదంతో స్వయం సహాయక సంఘాలలో ఉన్న ప్రతి సభ్యురాలు కుటుంబాలలో ఎంటర్ పెన్యూర్ గా తయారు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఏపీఎం సుబ్బారావు అన్నారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతి సభ్యురాలికి వారు చేసే వ్యాపారంపై ఉద్యమ ఆధార్ తయారుచేసి వారిని ఎంటర్ పెన్యూర్ గా ఆర్థికంగా బలోపేతం చేయాలని ముఖ్యంగా ఆహార ఉత్పత్తులు మరియు ఆహారేతర ఉత్పత్తులు తయారు చేసే ద్వారా మహిళలను వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ అవగాహనా సమావేశం లో 70 మంది పైగా మహిళలు పాల్గొన్నారు .వీరందరికీ బ్యాంకు ల ద్వారా రుణాలు ఇప్పించి వారిని ఉత్పత్తులు తయారు చేయించి వారి కుటుంబాలను ఋణ సౌకర్యాలు కల్పించి ఆర్థికంగా బలోపేతం కావడానికి గ్రూపు లు ద్వారా సహకారం అందించడం లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. వీరికి స్వయం బ్రాండ్ ద్వారా ఆన్లైన్లో వీరి యొక్క ఉత్పత్తులను బ్రాండింగ్ తో తయారు చేయించే అంశంపై అవగాహన కల్పించి వారి యొక్క పేర్లు ఉద్యమ ఆధార్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సెర్ప్ ఆఫీస్ నుండి ఏపిఎం డిబి. ప్రియదర్శిని, జిల్లా నుండి ఏపిఎం జి.సుజాత ఎ. పద్మ , శాంతి , రత్నం సమాఖ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రోసూరులో అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్, కుక్కర్ల పంపిణీ

క్రోసూరు( జూలై 8 ప్రభాతవార్త ) మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక



సమావేశంలో ఐసీడీఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేసిన ఇండక్షన్ స్టవ్‌లు, కుక్కర్లను ఎంపీపీ కోటయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోటేశ్వరరావు, కాశయ్య, డాక్టర్ షరీఫ్‌లతో పాటు అంగన్వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొని అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కొనియాడారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య

మంగళగిరి, జూలై 8, ప్రభాతవార్త : ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి తాడేపల్లి నగరపాలక



సంస్థ పరిధి యర్రబాలెం కు చెందిన తోకల చిన్న తిరుపతయ్య కు మంజూరైన రూ.1,52, 810 ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి పత్రాన్ని బుధవారం ఆమె తన స్వగృహంలో బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా జయసత్య మాట్లాడుతూ... అనారోగ్య సమస్యలతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని పేదలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆసరాగా నిలవడం అభినందనీయమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తుందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో మంగళగిరి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నీలం అంకారావు పాల్గొన్నారు.

## రైతు సోదరులు "ఎల్నినో " పరిస్థితిలను సమర్ధ వంతంగా ఎదుర్కోవాలి

పెదనందిపాడు జూన్ 8 (ప్రభాతవార్త) వరి,ప్రత్తి మరియు మిరప పంటలలో సమగ్ర సస్యరక్షణ మరియు యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ శాఖ మరియు ఆత్మ వారి ఆధ్వర్యంలో పెదనందిపాడు మండలం వరగానిలో బుధవారం రైతు సోదరులకు పూర్వ అభ్యాసన శిక్షణా కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత లాం ఫామ్ కీటక ప్రధాన శాస్త్రవేత్త ఎం.సాంబశివరావు మాట్లాడుతూ రైతులకు ప్రత్తి,వరి మరియు మిరప పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల గురించి . గులాబీ రంగు, కాండం తొలిచే పురుగు నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు.ప్రత్తి లో గులాబీ రంగు



పురుగు ను మొదటి దశలోనే తెలుసుకుని నివారించుకోవాలని తెలిపారు, ప్రతి ఒక్కరు ప్రతిలో ఎకరానికి 12 ఫిరమోన్ ట్రాప్స్ పెట్టుకొని, పురుగు ఉద్ధృతి తెలుసుకోవాలని, గుడ్డు దశలోనే వేపనూనె సంబంధిత మందులు పిచికారీ చేయాలన్నారు,ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆత్మ పథకం ద్వారా రైతులకు అమలవుతున్న స్కీమ్స్ గురించి వివరించారు.భూసారాన్ని పెంచుకోవాలని,రైతులు ఎల్నినో పరిస్థితులకు అనుగుణంగా తక్కువ కాలపరిమితి రకాలు, నీటి ఎద్దడిని తట్టుకొనే రకాలు వేయాలని తెలిపారు, గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.మోహన్ రావు మాట్లాడుతూ ఏపీ ఏ ఐ ఎం ఎస్ 2.0 ద్వారా మాత్రమే రైతులకు యూరియా మరియు డి.ఏ.పి ఎరువులు అందజేస్తున్నామని రైతులకు అవసరమైన ఎరువులు తీసుకొనుటకు ఆర్ ఎస్కే లో సంప్రదించి వారి పంట నమోదును వెరిఫికేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు, అదే విధంగా కేవలం రసాయనికి ఎరువులు పరిమితం కాకుండా పచ్చిరొట్ట విత్తనాలు. పి ఎం డి ఎస్ కిట్స్ వేసుకోవాలని తెలిపారు.కౌలు రైతులందరకి ఎరువులు అందిస్తామన్నారు,మండల వ్యవసాయ అధికారి ఐ.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా, డి ఎ పి ప్రైవేట్ డీలర్ల వద్ద, జీడి సీఎం సెంటర్లలో లభ్యమవుతుంది కావున రైతులు వేయిబోయే పంటను కచ్చితంగా రైతు సేవా కార్యాలయ సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించు కోవాలని కౌలు రైతులు కౌలు కార్డు తీసుకున్నట్లయితే వారికి కూడా ఎరువులు ఇవ్వడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో ఏపీసి ఎన్ఎఫ్ సిబ్బంది, పెదనందిపాడు ఎఫ్ పి ఓ సిబ్బంది, నాబార్డ్ ఎఫ్ పి ఓ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది .అధిక సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు.

## మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు వైయస్సార్..

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), జూలై 8, ప్రభాతవార్త: మాటతప్పని, మడమ తిప్పని నాయకత్వానికి నిలువెత్తు రూపం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని

ప్రత్తిపాడు వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు బైపాస్ వద్ద ఉన్న వైసిపి క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయ ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి బలసాని కిరణ్ కుమార్ పూలమాల వేసి అందరికీ వైయస్సార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, వైసిపి జెండాను ఆవిష్కరించారు . అనంతరం



కేక్ కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలసాని మాట్లాడుతూ..దివంగత వైయస్ రాజన్న భౌతికంగా మన మధ్య లేకున్నా ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాడని తెలిపారు. 2004లో సీఎం అయ్యాక గుంటూరు జిల్లా అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ చూపారని వివరించారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిదని చెప్పారు. జలయజ్ఞం ద్వారా ఉమ్మడి ఏపీలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. రాజకీయాలు, కుల,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందని చెప్పారు. తండ్రి అడుగుజాడల్లోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రయాణం కొనసాగుతోందని,గత ఐదేళ్ల పాలన ప్రజారంజకంగా సాగిందని గుర్తుచేశారు. వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్ఆర్ ఆశయాల సాధన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకున్న వైఎస్ఆర్ 2004లో ముఖ్యమంత్రి అయ్యాక పేదల పక్షపాతిగా పరిపాలన సాగించారని తెలిపారు. వైఎస్ అంటే ఒక నమ్మకం..ఒక భరోసా అన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న లక్ష్యంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారని, పేదరికమే అర్హతగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత రాజశేఖరరెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకం దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. విప్లవాత్మక పథకాలతో ప్రతి ఇంట వెలుగులు నింపిన ప్రజా సేవకుడు వైయస్సార్ అని, అడిగితే కాదు లేదు అనని గొప్ప మనసున్న నేత, మాట ఇస్తే ఆరు నూరైనా తప్పని నైజం రాజన్న సొంతం అన్నారు. భౌతికంగా పెద్దాయన మన మధ్య లేకపోయినా ప్రతి తెలుగు వాడి జ్ఞాపకాల్లో ఎప్పటికీ సజీవంగానే ఉంటారని చెప్పారు. వైయస్సార్ నాయకత్వం, పరిపాలన అన్ని రాజకీయ పార్టీలకు ఆదర్శమని వివరించారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అందరూ మెచ్చిన గొప్ప నాయకుడని, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా దేశానికే ఆదర్శంగా నిలిచిన గొప్ప నేతని, ఓటమి ఎరుగని ధీరుడు వైఎస్సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో మెట్టు వెంకటప్పారెడ్డి, వంగా సీతారామిరెడ్డి, పాటిబండ్ల కవిత, మెరిగల మోహనావు, కారసాల శశిరేఖ, ఉగ్గిరాల ఉదయ్, దారం అశోక్ యాదవ్, పిల్లి మేరీ, బోరుగడ్డ రజిని, నల్లపాటి వెంకట్రావ్, ఎడ్లూరి సునీల్ కుమార్, కందుకూరు జ్యోతి, నాదెండ్ల రామచంద్రయ్య, మన్నవ వీరనారాయణ, అమర్తల విజయబాబు, కాకుమాను సుబ్బారావు, గుంజి కొండయ్య, కొలకలూరి కోటేశ్వరరావు, వింజనంపాడు సురేంద్ర, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, నేతలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన : సిఐ బాలకృష్ణ.

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), జూలై 8, ప్రభాతవార్త : డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీఐ, ఎస్ఐ బాలకృష్ణ, బాబురావు పేర్కొన్నారు. మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ



బాలకృష్ణ, ఎస్సై బాబురావు హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి పక్కా ప్రణాళిక ప్రకారం చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ ను వినియోగించి సమాజానికి ఇబ్బందిని కలిగించే పౌరులుగా మారకూడదని సూచించారు. డ్రగ్స్ తో మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతిని ఆరోగ్యం పూర్తిగా క్షీణిస్తుందని వివరించారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుండా మానసికంగా ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన ఉండి, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు ఎవరికి చెప్పవద్దని సూచించారు. ఏవైనా వాటికి ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని, వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు,ఎస్బి కానిస్టేబుల్ సుభాని, స్థానిక పోలీసులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో కార్యకర్తల గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, జులై 8,ప్రభాతవార్త :గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యకర్తల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి అర్జీలు స్వీకరించారు.



నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ నేతలు తమ సమస్యలు, ప్రజా అంశాలు, పార్టీ బలోపేతానికి సంబంధించిన సూచనలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా ముదిరాజు కమ్యూనిటీ నిర్మాణం చేపట్టిన రామాలయానికి లక్ష రూపాయలు తన చేతుల మీదుగా రామాలయ నిర్మాణ కమిటీ చైర్మన్ కి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గళ్ళా మాధవి చేతుల అందజేయడం జరిగింది అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని డివిజన్ అధ్యక్షులకు సూచించారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి:1టౌన్ సీఐ రాంబాబు.

తెనాలి జులై8(ప్రభాతవార్త): యువత మత్తుపదార్థాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెనాలి 1టౌన్ సీఐ రాంబాబు సూచించారు.మంగళవారం 1టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో చిన్నరావూరు పార్క్ సమీపంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ జూనియర్ కళాశాలలో "సంకల్పం" మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో, 1టౌన్ సీఐ రాంబాబు పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అలాగే చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, చదువు,



క్రీడలు మరియు సత్ప్రవర్తనపై దృష్టి పెట్టాలని సూచించారు.విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గమనించిన వెంటనే పోలీసులకు లేదా కళాశాల యాజమాన్యానికి సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా అందుకూరులో గ్రావెల్ తవ్వకాలు.

క్రోసూరు( జూలై 8 ప్రభాతవార్త ): పల్నాడు జిల్లా క్రోసూరు మండలం అందుకూరు గ్రామం మైనింగ్ అనుమతులు రెవెన్యూ పరిమిషన్ లేకుండానే పంట పొలాలలో లోతైన గోతులు తీసి గ్రావెల్





తరలిస్తున్న వైనం అందుకూరు గ్రామంలో బుధవారం నెలకొంది. గ్రామానికి చెందిన ఓ రైతు తన పొలంలో గ్రావెల్ను అమ్ముకుంటూ చుట్టుపక్కల పొలాలకు చుట్టుపక్కల గ్రామాలకు గ్రావెల్లో తవ్వి అమ్ముకుంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. సంఘటనా స్థలానికి స్థానిక వీఆర్వో కోటయ్య చేరుకొని అనుమతులు లేవని ఇష్టారాజ్యంగా తవ్వితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. అనధికారికంగా గ్రావెల్ తరలించకుండా స్థానిక వీఆర్ఏలను సంఘటన ప్రదేశాల్లో ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు

## వైయస్సార్ జయంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ

మంగళగిరి, జూలై 8, ప్రభాతవార్త డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో స్వర్ణ యుగం నడిచిందని ఎమ్మెల్సీ వైఎస్ఆర్సిపి నాయకులు మురుగుడు హనుమంతరావు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 77 వ జయంతిని పురస్కరించుకొని, పట్టణంలోని రాజీవ్ గృహ కల్ప వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు పద్మశాలి క్షత్రియ పరిషత్ అధ్యక్షుడు కొసనం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు వైఎస్ఆర్సిపి మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ దొంతి రెడ్డి వేమారెడ్డి తొలుత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం



కొసనం శ్రీనివాసరావు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చీరలను ముఖ్య అతిథులు చేతుల మీదుగా పేద మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, పరిపాలనా తీరు ఆయనను పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయేలా చేశాయని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన 108 అంబులెన్స్ స్కీం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు పేదలకు ఎంతగానో లబ్ధి చేకూర్చాయని తెలిపారు. సమాజంలో పేద, బలహీన వర్గాల ప్రజలు, రైతులు మర్చిపోలేని విధంగా ఆయన పరిపాలన సాగిందని చెప్పారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైయస్సార్ కు ధీటుగా సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు. దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ, ప్రజా హితం కోరిన నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు రాజశేఖర్ రెడ్డి కి ముందు రాజశేఖరరెడ్డి తర్వాత అని చెప్పుకునే విధంగా పథకాలను ఆయన అమలు చేశారని గుర్తు చేశారు. నేడు ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.మంగళగిరి నియోజకవర్గంలో వైయస్సార్ 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. కొసనం శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాజశేఖర రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన జయంతి రోజున వైయస్సార్ ను స్మరించుకొని పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మంగళగిరి పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్, రూరల్ అధ్యక్షుడు నాలి వెంకటకృష్ణ ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు, ఈదుల ముడి డేవిడ్ రాజు, పద్మశాలి క్షత్రియ పరిషత్ యూత్ అధ్యక్షుడు ప్రగడ నవదుర్గా ప్రసాద్, గోలికోట శ్రీనివాసరావు, దామర్ల రాజేష్, వి బాలకృష్ణ, ఎస్ కే ఇబ్రహీం, రియాజ్, శిరందాసు చంటి, పాతర్ల నవదీర్, చెరుకు శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## .పి.ఏ.ఎస్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ వై. శ్రీధర్ కు నివాళులు

పెదనందిపాడు జూలై 8 (ప్రభాతవార్త) పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తొలుత ఇంగ్లీష్ అధ్యాపకునిగా, అనంతరం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా విశిష్ట సేవలందించిన వై. శ్రీధర్ రావు బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా కళాశాలలో వారికి శ్రద్ధాంజలి కార్యక్రమం



నిర్వహించారు. వారు కళాశాలకు అందించిన సేవలను కొని ఆడారు అనంతరం వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీరరాఘవయ్య. పలువురు అధ్యాపకులు. అధ్యాపకేతర సిబ్బంది. కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ. నర్రా బాలకృష్ణ. పలువురు కమిటీ సభ్యులు తమ సంతాపాన్ని తెలిపారు.

## పరిశుభ్రత తోనే ఆరోగ్య వంతమైన భవిష్యత్తు: మెడికల్ ఆఫీసర్ మేరీ శ్రీకళ

క్రోసూరు( జూలై 8 ప్రభాతవార్త ) పల్నాడు జిల్లా క్రోసూరు మండలం దొడ్లేరు లోని వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ మేరీ శ్రీకళ సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు హాస్టల్లో శానిటేషన్ ను పరిశీలించారు హాస్టల్ సిబ్బందికి శానిటేషన్



ను మెరుగు పరచాలని పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకర జీవనశైలి, సమతుల్య ఆహారం అవసరం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థులు ఆరోగ్య సమస్యలు ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని, పరిశుభ్రతను అలవాటు చేసుకొనటం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చునని ఆమె తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా కృషి చేయాలని హాస్టల్ సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త లావణ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు విద్యార్థుల సాధారణ వ్యాధులకు మందులు పంపిణీ చేశారు

## పిఎడి పై అవగాహన అవసరం: డాక్టర్ ఎస్. శ్రీకాంత్ రాజు

తెనాలి జులై8(ప్రభాతవార్త: మధుమేహ వ్యాధిగ్రస్తులు పాదాల సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కాళ్లు తొలగించాల్సిన ప్రమాదం నెలకుంటుందని హైటెక్ సిటి యశోద హాస్పిటల్ క్లినికల్ డైరెక్టర్, సీనియర్ వాస్కులర్ అండ్ ఎండోవాస్కులర్ సర్జన్ డాక్టర్ ఎస్. శ్రీకాంత్ రాజు హెచ్చరించారు. బుధవారం తెనాలిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పి.ఎ.డి)పై అవగాహన కల్పించారు. మధుమేహం అదుపులో లేకపోతే కాళ్లకు రక్తప్రసరణ తగ్గి పి.ఎ.డి వ్యాధి వచ్చే ప్రమాదం అధికమవుతుందని ఆయన తెలిపారు. ఈ వ్యాధిలో నరాలు దెబ్బతినడం వల్ల ప్రారంభ దశలో నొప్పి వంటి లక్షణాలు స్పష్టంగా కనిపించవని, అందువల్ల




చిన్నపాటి గాయాలు కూడా తీవ్రరూపం దాల్చి చివరకు కాలు తొలగించే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందన్నారు. కొద్దిదూరం నడిచినా కాళ్ల కండరాల్లో నొప్పి, అధిక అలసట, పాదాలు ఎప్పుడూ చల్లగా ఉండటం, మానని పుండ్లు, కాలి వేళ్ల నల్లగా మారడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయడం మంచిదికాదని సూచించారు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షల ద్వారా రక్తనాళాల్లోని అడ్డంకులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందవచ్చని చెప్పారు. మధుమేహ బాధితులు రక్తంలో చక్కెర స్థాయిలను కచ్చితంగా నియంత్రించుకోవడంతో పాటు ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండాలని డాక్టర్ శ్రీకాంత్ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రుల ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ కె. చంద్రశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ ఖాసిం వలీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల చే ఎస్ఐఆర్ పత్రాలు అందుకున్న మున్సిపల్ కమీషనర్

తెనాలి జులై8(ప్రభాతవార్త): తెనాలి పట్టణంలో ఎస్ఐఆర్ కార్యక్రమం చురుగ్గా సాగుతుందని,బిఎల్ఓలు కూడా కష్టపడి ఎన్యూమరేషన్ ఫామ్ లని ప్రజలకు అందిస్తున్నారని మున్సిపల్ కమీషనర్ రామఅప్పలనాయుడు పేర్కొన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ జరుగుతున్నందున తమ ఓటు కు సంబంధించిన పూర్తి చేసిన ఎన్యుమరేషన్ పత్రాలను నియోజకవర్గ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక భవనంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు,అధికారులకు అందించిన, స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్. ఈ కార్యక్రమం లో ఆర్యోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు , బిఎల్వోలు పాల్గొన్నారు.



## కారు డ్రైవర్ ముసుగులో చోరీలు:నిందితులను అరెస్ట్ చేసిన తెనాలి రూరల్ పోలీసులు

**అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

తెనాలి జులై8(ప్రభాతవార్త): కారు డ్రైవర్ ముసుగులో చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసిన తెనాలి రూరల్ పోలీసులు. వివరాల్లోకి వెళితే,ఇంటిలో బంగారం దోపిడీ, మొబైల్ షాప్లో ఫోన్ చోరీ కేసులను ఛేదించి, నలుగురు నిందితులను అరెస్ట్ చేసి 178.5 గ్రాముల బంగారం, రూ.2 లక్ష నగదు, 51 గ్రాముల బంగారపు గాజులు తాకట్టు పెట్టిన ముత్తూట్ ఫైనాన్స్ కాగితాలు, ఐఫోన్ లను స్వాధీనం చేసుకున్న తెనాలి రూరల్ పోలీసులు. చోరీ జరిగిన 234.5 గ్రాముల బంగారము మరియు 2 లక్షల రూపాయల డబ్బులలో 229.5 గ్రాముల బంగారము రెండు లక్షల రూపాయల డబ్బులు రికవరీ చేసిన వైనం.మొత్తం 30 లక్షల విలువగల సొత్తును రికవరీ చేసిన పోలీసులు.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు,తెనాలి డిఎస్పి జనార్ధన్ రావు పర్యవేక్షణలో,తెనాలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. నయాబ్ రసూల్ ఆధ్వర్యంలో, రూరల్ ఎస్ఐ కె.ఆనంద్ మరియు పోలీసు సిబ్బంది చేపట్టిన దర్యాప్తులో భాగంగా,కఠెవరం గ్రామంలో జరిగిన భారీ గృహ దొంగతనం కేసుతో పాటు తెనాలి పట్టణంలోని మొబైల్ షాప్లో మొబైల్ చోరీ కేసును విజయవంతంగా ఛేదించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు.



దొంగతనానికి పాలుపడిన ప్రధాన నిందితుడు,వేజెండ్ల జోసెఫ్ (23), కార్ డ్రైవర్, వేజెండ్ల గ్రామం, చేబ్రోలు మండలం.ప్రధాన నిందితునికి సహకరించి దొంగ సొత్తు కలిగిన నిందితులు, బేతపూడి సురేష్ (28), కార్ డ్రైవర్, గొడవర్రు గ్రామం, చేబ్రోలు మండలం,చావలి పవన్ తేజ (26),రికవరీ ఏజెంట్, ప్రస్తుతం అంగలకుదురు గ్రామం,చావలి వంశీ నాని (31), ప్రస్తుతం అంగలకుదురు గ్రామం.

ప్రధాన నిందితుడు వేజెండ్ల జోసెఫ్ కార్ డ్రైవర్గా పనిచేస్తూ చెడు వ్యసనాలకు అలవాటు పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో వరుస చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ఈ సంవత్సరం మే నెల మధ్యలో తెనాలి పట్టణంలోని లక్ష్మీ సినిమా హాల్ ఎదురుగా ఉన్న మొబైల్ షాప్లో రాత్రి సమయంలో షట్టర్ తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి నగదు, ఐఫోన్, ఇతర మొబైల్ ఫోన్లను దొంగిలించాడు. ఈ ఘటన తెనాలి ॥ టౌన్ పోలీస్ స్టేషన్ కు సంబంధించినదిగా గుర్తించారు. అనంతరం జూన్ నెల 4వ తేదీన కట్టేవరం గ్రామంలోని తాను డ్రైవర్గా పనిచేసిన కనపర్తి సాల్మన్ రాజు అనే వ్యక్తి ఇంటి పరిస్థితులను ముందుగానే గమనించి, కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో వారి నివాసంలోకి ప్రవేశించి సుమారు రూ.2 లక్షల నగదు, 235 గ్రాములు బంగారు ఆభరణాలను అపహరించాడు.ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, సీఐ నాయబ్ రసూల్ పర్యవేక్షణలో ఎస్సై ఆనంద్ తన పోలీస్ సిబ్బందితో ముమ్మర గాలింపు చేపట్టి, సాంకేతిక ఆధారాలను, సీసీ కెమెరాలను పరిశీలించి వేజెండ్ల జోసెఫ్ అనే వ్యక్తి ఈ దొంగతనానికి పాల్పడినట్లు నిర్ధారించి, అతని కోసం నిఘా ఏర్పాటు చేసి, అదుపులోకి తీసుకుని విచారించడం జరిగినది.ఈ విచారణలో ప్రధాన నిందితుడు దొంగిలించిన బంగారాన్ని తన స్నేహితుడు బేతపూడి సురేష్కు అప్పగించగా, అతను చావలి పవన్ తేజ, చావలి వంశీల సహకారంతో పొన్నూరులోని ముత్తూట్ ఫైనాన్స్లో విడతలవారీగా 51 గ్రాములు బరువు గల 4 గాజులు తాకట్టు పెట్టి రుణాలు పొందినట్లు విచారణలో తేలింది. ఆ సొమ్మును నిందితులు పరస్పరం పంచుకుని వ్యక్తిగత అవసరాలు, విలాసాలకు వినియోగించారని విచారణలో వెల్లడైంది.ఐతే జులై 7 మంగళవారం సీఐ నాయబ్ రసూల్ కి అందిన విశ్వసనీయ సమాచారంతో అంగలకుదురు-యడ్లపల్లి రహదారిపై నిఘా ఏర్పాటు చేసి, వాహన తనిఖీలు నిర్వహించగా పోలీసు వాహనాన్ని గమనించి పారిపోవడానికి ప్రయత్నించిన మిగిలిన ముగ్గురు అనుమానితులను వెంటాడి అదుపులోకి తీసుకుని విచారించగా, పై రెండు చోరీ కేసులలో వారు పాల్గొన్నట్లు నిర్ధారించడం జరిగింది.అదే విధంగా విచారణలో నిందితులు తమ వద్ద మిగిలిన బంగారం, నగదును తీసుకుని మరింత బంగారం తాకట్టు పెట్టి గోవా వెళ్లేందుకు ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. నిందితుల నుండి రికవరీ చేసిన ఆస్తి వివరాలు,సుమారు 178.5 గ్రాముల బంగారు ఆభరణాలు రూ.2,00,000 నగదు, చోరీకి గురైన ఒక ఐఫోన్,ముత్తూట్ ఫైనాన్స్లో తాకట్టు పెట్టిన 51 గ్రామాలు బరువు గల 4 బంగారు ఆభరణాలకు సంబంధించిన

నాలుగు అసలు రుణ రశీదులు,స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాల్లో వివిధ రకాల బంగారు గొలుసులు, నల్లపూసల గొలుసు, బ్రాస్లెట్, నెక్లెస్, ఉంగరాలు, ఐదు జతల చెవి పోగులు తదితర ఆభరణాలు ఉన్నాయి.దొంగసొత్తు అని తెలిసి కూడా దానిని దాచడం, తాకట్టు పెట్టడం లేదా విక్రయించేందుకు సహకరించడం కూడా చట్టరీత్యా శిక్షార్హమైన నేరమవుతుంది.ప్రధాన నిందితుడికి సహకరించి, ఆ దొంగసొత్తును పంచుకుని, వాడుకున్న ఇతర నిందితులకు కూడా చట్ట ప్రకారం అదే శిక్షలు అమలవుతాయని ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించడంలో తెనాలి డిఎస్పి జనార్ధన్ రావు, తెనాలి రూరల్ సీఐ ఎస్.కె. నయాబ్ రసూల్ పర్యవేక్షణలో ఎస్ఐ కె. ఆనంద్, రామకోటేశ్వరరావు, కొల్లిపర హెడ్ కానిస్టేబుల్, పోలీస్ కానిస్టేబుల్స్,డి. రాజేష్,డి.ఎస్. రమేష్ బాబు తదితరులు కీలక పాత్ర పోషించారు. వారిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

## ఫీడ్ మై పీపుల్ సంస్థ ఆధ్వర్యంలో,విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ

తెనాలి జులై8(ప్రభాతవార్త): పట్టణంలోని గంగానమ్మపేటలో దివంగత బిషప్ గద్దం థామస్ ప్రాంగణంలో గల ఫీడ్ మై పీపుల్ సంస్థ కార్యాలయంలో వసతి గృహ విద్యార్థులకు, పాఠశాల విద్యార్థులకు రాత పుస్తక సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆ సంస్థ నిర్వాహకులు నిర్వహించారు.బుధవారం ఫీడ్ మై పీపుల్ సంస్థ అధినేత బిషప్ డాక్టర్ గద్దం సాధుతామస్ జూనియర్ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు పుస్తక సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిషప్ డాక్టర్ గద్దం సాధు తామస్ జూనియర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు బాసటగా నిలవాలని ఉద్దేశంతో కొన్ని సంవత్సరాల నుండి మా సంస్థ విద్యార్థులకు రాత పుస్తక సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఉన్న చదువుతో అభివృద్ధిలోకి రావాలన్నది ప్రధాన ఉద్దేశం అని చెప్పారు. విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వసతి గృహ విద్యార్థులకు సాయంత్రం తరగతులు సైతం కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గద్దం సాధుతామస్ జూనియర్ కుటుంబ సభ్యులు, సంస్థ సిబ్బంది ఉన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు:

తెనాలి జులై8(ప్రభాతవార్త): ఎంఆర్పిఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను తెనాలి ఎంఎఎఫ్ గౌరవాధ్యక్షులు పినపాటి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు.ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు గ్రామ పెద్దలు కేక్ కట్ చేశారు.తెనాలి మండల పరిధిలోని మల్లెపాడు గ్రామంలో గురువారం జరిగిన ఆ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఎంఎఎఫ్ పినపాటి కిరణ్ బాబు మాట్లాడుతూ, అభినవ అంబేద్కర్,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 32 ఏళ్ల అలుపెరగని పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించారని వెల్లడించారు.దీనిని మాదిగ, మాదిగ ఉప కులాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే సామాజిక ఉద్యమాలు ఎన్నో చేసి ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్ 6000 రూ , వృద్ధుల వితంతువుల పెన్షన్ పోరాటం, అణగారిన వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగిన ప్రశ్నించె పోరాడే నాయకుడు". ఎక్కడైతే పదవులు ఆశించకుండా జాతి ప్రయోజనాలే ముఖ్యమని నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్నది మంద కృష్ణ మాదిగ అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చావలి రాజేంద్రప్రసాద్, చిరంజీవి, బుద్ధా నాని , గ్రామ పెద్దలు ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పశుపోషణతో అదనపు ఆదాయం : ప్రత్తిపాటి

యడ్లపాడు, జులై 8, ప్రభాతవార్త : సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై వైసీపీ, సాక్షి మీడియా కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, అధికారంలో ఉన్నప్పుడు అక్రమమార్గాల్లో సృష్టించిన దొంగఓట్లు పోతాయన్న భయంతోనే ఓటర్ల జాతీయ సమగ్ర సర్వేను తప్పుపడుతున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆక్షేపించారు.బుధవారం ఆయన సంగం డెయిరీ ఛైర్మన్,



పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో కలిసి యడ్లపాడు మండలం జగ్గాపురంలో పర్యటించారు. గ్రామస్తులు, పశుపోషకుల ఆర్థిక పురోగతి కోసం నిర్మించిన సంగం డెయిరీ నూతన పాలకేంద్రాన్ని ప్రారంభించి, స్వర్గీయ ధూళిపాళ్ల వీరయ్య చౌదరి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. తాము సృష్టించిన దొంగ ఓట్లు పోతాయన్న భయంతోనే వైసీపీ సర్ పై దుష్ప్రచారం చేస్తోంది సర్ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా నిష్పక్షపాతంగా జరుగుతోందని, ప్రజా ప్రభుత్వంలో జవాబుదారీ తనం ఉంటుందని, జగన్ ప్రభుత్వంలా దుర్మార్గాలకు పాల్పడదని ప్రత్తిపాటి చెప్పారు. ఎవరి ఓటును ఎవరూ తొలగించే అవకాశమే లేదని, అలా చేయడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని ప్రత్తిపాటి తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు తాము సృష్టించిన దొంగ ఓట్లు పోతాయన్న భయంతోనే వైసీపీ తప్పుడు ప్రచారానికి తెరలేపిందన్నారు. సర్ పై కావాలనే వైసీపీ తమ సాక్షి మీడియాలో దుష్ప్రచారం చేయిస్తూ ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తోందన్నారు. ఓట్లు తొలగిస్తున్నారంటూ వైసీపీ, ఆ పార్టీ అవినీతి మీడియా చేసే విషప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ప్రత్తిపాటి కోరారు. సంగం టర్నోవర్ పెంచి లాభాల్ని రైతు కుటుంబాల సంక్షేమానికి వెచ్చిస్తున్నారు. పశుపోషణతో రైతు కుటుంబాలకు అదనపు ఆధాయం లభిస్తుందని, వ్యవసాయంలో వచ్చే నష్టాలను కొంత వరకు అధిగమించవచ్చని ప్రత్తిపాటి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, రాయితీలతో రైతులు పశుపోషణతో పాటు, గొర్రెలు, కోళ్ల పెంపకం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. సంగం డెయిరీకి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ధూళిపాళ్ల నరేంద్రకే దక్కుతుందని, సంస్థ టర్నోవర్ ను రూ.2 వేలకోట్లకు పెంచారని ప్రత్తిపాటి తెలిపారు. బహిరంగ మార్కెట్లో సంగం డెయిరీ పాల ఉత్పత్తులకు మంచి నాణ్యత, బ్రాండింగ్ కల్పించారన్నారు. సంస్థ లాభాల్ని రైతు కుటుంబాల సంక్షేమానికి వినియోగిస్తున్నారని, పాడి రైతులు ఎవరైనా అకస్మాత్తుగా చనిపోతే వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**..కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం ఓర్వలేకే దుష్ప్రచారం : ధూళిపాళ్ల నరేంద్ర**

గత ప్రభుత్వంలో కక్షలు, కార్పణ్యాలు, అవినీతి, దుర్మార్గపు రాజకీయాలకు ప్రజలు బలైపోయారని, అభివృద్ధికి దూరమయ్యారని ధూళిపాళ్ల నరేంద్ర తెలిపారు. కూటమి ప్రభుత్వం నేడు ప్రజాసంక్షేమం,



రాష్ట్రాభివృద్ధికోసం శ్రమిస్తుంటే, అది ఓర్వలేని కొందరు స్వార్థ రాజకీయ నాయకులు నిత్యం దుష్ప్రచారం చేస్తున్నారని నరేంద్ర అసహనం వ్యక్తంచేశారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే సంగండెయిరీని ఏర్పాటు చేయడం జరిగిందని, సంస్థ లాభాల్లో కొంత భాగాన్ని రైతుకుటుంబాల ఆర్థిక అభ్యున్నతికి వెచ్చిస్తున్నామని సంగం డెయిరీ ఛైర్మన్, శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర తెలిపారు. సంగం డెయిరీ వ్యవస్థను మరింత వృద్ధిలోకి తీసుకొచ్చి, రాబోయే తరాలకు కూడా మరిన్ని సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. త్వరలోనే రాయలసీమ, తెలంగాణలో డెయిరీ తరుపున కొత్త ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నట్టు ధూళిపాళ్ల చెప్పారు. జగ్గాపురం గ్రామపెద్దలు, గ్రామస్థుల సహకారం, ఐక్యత వల్లే స్థానిక పాల ఉత్పత్తిదారుల సేవా కేంద్రం తక్కువకాలంలోనే బాగా వృద్ధి చెందిందని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వర్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, సంగం డైరెక్టర్ కల్లూరి సాంబయ్య, పోపూరి రంగారావు, టీడీపీ నాయకులు, సగం డెయిరీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సర్ వెరిఫికేషన్ ఖచ్చితత్వంతో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా

పిడుగురాళ్ళ, జూలై 8 ప్రభాతవార్త : సర్ వెరిఫికేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కృత్తికాశుక్లా అన్నారు. బుధవారం పిడుగురాళ్ల పట్టణంలో జరుగుతున్న



సర్ వెరిఫికేషన్ను ఆమె పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, ఓటర్ల వివరాల నిర్ధారణ, డిజిటలైజేషన్ పురోగతిని ఆమె స్వయంగా పరిశీలించి బీఎల్వోలకు పలు సూచనలు చేసి మాట్లాడారు. సర్ ప్రక్రియ ఈనెల 14వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి బూత్ లెవల్ అధికారి తమ పోలింగ్ కేంద్రం పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి గణన ఫారంను ఓటర్లకు అందజేశారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటరును జాబితాలో నమోదు చేయడం, అదే సమయంలో అనర్హులైన వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో లేకుండా చూడడం సర్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. నిర్దేశించిన సమయంలో పూర్తి అయ్యేందుకు ప్రజలు సహకారం ముఖ్యమని, ఎన్యుమరేషన్ ఫారంలో వివరాలు నింపి బీఎల్వోలకు అందించాలని కోరారు. సర్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతం నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్వర్ణ వార్డు సచివాలయంలో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటలైజేషన్ పురోగతి, వివరాల నమోదు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సకాలంలో డిజిటలైజేషన్ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ విజయవంతం చేయాలన్నారు.


## శ్రీ సిమెంట్ ప్లాంట్ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ

పిడుగురాళ్ల, జూలై 8 ప్రభాతవార్త : శ్రీచక్ర సిమెంట్ ప్లాంట్ విస్తరణ, సున్నపురాయి గని విస్తరణ ప్రాజెక్ట్లకు సంబంధించి బుధవారం పిడుగురాళ్ల పట్టణంలో జిల్లా కలెక్టర్ కృత్తికాశుక్లా ఆధ్వర్యాన ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. దాచేపల్లి, కారంపూడి మండలాల రైతులు, ప్రజలు, ఎన్జీవోస్, శ్రీ సిమెంట్ యాజమాన్య ప్రతినిధులు హాజరయ్యారు. పరిసర గ్రామాల ప్రజలు భారీగా సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలు, సూచనలు, సందేహాలు,



అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృత్తికాశుక్లా మాట్లాడుతూ అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యతనివ్వాలన్నారు. అనంతరం శ్రీసిమెంట్ ప్రతినిధులు ప్రతిపాదిత విస్తరణ ప్రాజెక్టులపై సమగ్ర ప్రజంటేషన్ ఇచ్చారు. పర్యావరణ ప్రభావ మదింపు, నిర్వహణ ప్రణాళిక, కాలుష్య నియంత్రణ, దుమ్ము నియంత్రణ, నీటి సంరక్షణ, హరితవనం అభివృద్ధి తదితర వాటిపై చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పర్యావరణ ఇంజనీర్ నజీనా భేగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలు గుండె చప్పుడు వైఎస్ఆర్: వైసీపీ నేతలు



గురజాల, జూలై 8 ప్రభాతవార్త : పేద ప్రజల గుండె చప్పుడు వైఎస్ఆర్ అంటూ వైసీపీ నేతలు కొనియాడారు. బుధవారం పట్టణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ఆర్ జయంతిని బీటెక్కె వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యాన జీబీసీ కాలనీలో వైసీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా హాజరైన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షుడు యెనుముల మురళీధరరెడ్డి, మాచర్ల నియోజకవర్గ పరిశీలకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కలకండ ఆంధ్రయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మాజీ డైరెక్టర్ కేబీఎస్ ప్రగతి, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, బూత్ కమిటి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రా చిన కోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు, ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ నాసర్ సైదా, నాగుల్‌వలి, లీగల్ సెల్ అధ్యక్షుడు చల్లా రామిరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు వంగా పద్మావతి, మహంకాళి యశోధదుర్గా, కుక్కమూడి ఆదాం, పాముల రాజారత్నం, కలకండ ప్రకాష్, కర్రా ఇజ్రాయేలు, కోట చందు, కర్రా విద్యాసాగర్, పేరెల్లి పిచ్చయ్య, కలకండ చందు, చింతకాయల దానయ్య, జక్కా సత్యం, కోట్ల వినోద్‌రెడ్డి, యెనుముల ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన మున్సిపల్ కమీషనర్:

తెనాలి మున్సిపాలిటీ జులై8(ప్రభాతవార్త): మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు పట్టణం లోని 3 వార్డు సిద్ధార్థనగర్ లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచన చేశారు.ఓటర్ జాబితా సవరణపై స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. నిబంధన ప్రకారం ఓటర్ జాబితా సవరణను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మూడో వార్డు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ శిబిరాన్ని సందర్శించి సిబ్బందితో చర్చించారు. ఓటర్లు తీసుకువచ్చిన పత్రాలను పరిశీలించి జాబితా సవరణను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఐతానగర్లోని 147 పోలింగ్ బూత్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఇంటింటికి ఓటర్ జాబితా సవరణ పరిశీలన ను పరిశీలించి, సవరణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఐతానగర్ సచివాలయంలో జరుగుతున్న ఓటర్ల నుండి సేకరించిన ఈ ఎఫ్ పత్రాల సమాచారంతో జరుగుతున్న ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించి సిబ్బంది పలు సూచనలు చేశారు. ఓటర్ల నుండి సంబంధిత పత్రాలు సేకరించిన వెంటనే ఆన్లైన్ లో పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన జాబితా సవరణను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమ లో మున్సిపల్ సిబ్బంది బిఎల్వోలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల గుండెల్లో సజీవుడు వైఎస్ఆర్ : జయంతి సందర్భంగా సాంబశివుడి నివాళి

తెనాలి జులై8(ప్రభాతవార్త): ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల గుండెల్లో సజీవుడిగా కొలువైన వైయస్.రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయులని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పార్టీ శ్రేణులతో కలిసి రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ సాంబశివుడు మాట్లాడుతూ, దివంగత రాజశేఖరరెడ్డి తన జీవితాంతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారని అధిష్టాన వర్గానికి నమ్మకస్తుడిగా పార్టీ బలోపేతానికి ఇటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ అటు కేంద్రంలో కానీ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావటంకి కృషి చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డి పేరు చెప్తేనే ప్రజల మనసుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించి వారికి దేవుడయ్యాడని, అలాగే పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో వారికి సొంత ఇల్లు నిర్మించి ఇచ్చిన మహా మనిషిని అంతేకాకుండా ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా పేద విద్యార్థులకు భవిష్యత్తుకు భరోసా కల్పించడమే కాకుండా పేద విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ విద్యను అందించి లక్షలాదిమంది ని విద్యావంతులుగా చేసిన ఘనత దివంగత వైఎస్సార్ దేని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్సార్ పరిపాలనను ఒక స్వర్ణయోగముగా చెప్పుకోవచ్చు అని అలాగే ఉచిత కరెంటు అందించడమే కాకుండా జలయజ్ఞం పథకంతో రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నిలిపి వారి అభిమానాన్ని చోరగున్నారని అలాంటి పుణ్యమూర్తులు కోటికి ఒకరే పుడతారని ప్రజల గుండెల్లో సజీవులై ఉంటారని డాక్టర్ సాంబశివుడు నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శశిధర్ రావు, నాయకులు పెనుగొండ శివకుమార్,భీమా రమేష్,షేక్ నాగూర్, కట్టా వీరస్వామి, కార్తీక్ బాబు, పోలేరామ్ ప్రసాద్,బి.శ్రీను,ఎన్. మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ శివకుమార్

తెనాలి జులై8(ప్రభాతవార్త): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు పట్టణంలోని 23వ వార్డులో వైయస్సార్ అభిమానులు, కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ హాజరై వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్ 77వ జయంతి కేక్ కటింగ్ నిర్వహించి,ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ, దివంగత వైయస్సార్ నిబద్ధత కలిగిన నాయకుడిగా, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు వైయస్సార్ కి కీర్తిని తెచ్చిపెట్టాయని,ఆయన వారసుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా దివంగత వైయస్సార్ ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేసి ఆయన వారసత్వాన్ని కొనసాగించారని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైయస్.రాజశేఖర్ రెడ్డి లేని లోటుగా, ప్రజలు భావిస్తున్నారని శివకుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 23వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన 2టౌన్ పోలీసులు

తెనాలి జులై8(ప్రభాతవార్త): డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా,తెనాలి 2టౌన్ పోలీసులు పట్టణంలోని ఐతానగర్,రజకచెరువు సెంటర్ లో వెహికల్ చెకింగ్ చేయటం జరిగినది.అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా ప్రజలకు పోలీస్ అందుబాటులో ఉన్నామని, ప్రతిరోజూ కనిపిస్తూ ఉంటామని 2టౌన్ సీఐ తెలిపారు. ఈ సందర్భంగా వెహికల్ చెకింగ్ నిర్వహించగా, 30 ఎంవీ యాక్ట్ చలనాలు ఒక డ్రంక్ అండ్ డ్రైవ్ పట్టుకోవడం జరిగినదని,చలనా అమౌంట్ ళ్బి 3000 / ,విధించటం జరిగిందని 2టౌన్ సీఐ రమేష్ బాబు తెలిపారు.



## ఘనంగా వైఎస్ 77వ జయంతి వేడుకలు

యడ్లపాడు, జులై 8, ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలో మహానేత మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అశాజ్యోతి డాక్టర్ వైయస్అర్అని, అయన తీసుకు వచ్చిన అనేక సంక్షేమ పథకాలు నేటికి పేదప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని అన్నారు. అదేవిధంగా యడ్లపాడు, కారుచోల, బోయపాలెం, పుట్టకోట, ఉప్పరపాలెం తదితర గ్రామాలలో దివంగత నేత వైయస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు వడ్డేపల్లి నరసింహారావు, అలోకం వెంకట లక్ష్మీనారాయణ, కోయ రామోజీరావు, కావిటి శ్రీనివాసరావు, షేక్ వలి, తమ్మిశెట్టి శివ నాగేశ్వరరావు, మేడ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పత్తి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన

యడ్లపాడు, జులై 8, ప్రభాతవార్త : ఎడ్లపాడు1 రైతు సేవా కేంద్రం నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి సౌజన్యంతో "ప్రత్తి పంటలో సమగ్ర పంట యాజమాన్యం " పై పూర్వ అభ్యాస గుర్తింపు నకు సంబంధించిన శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్ కో ఆర్డినేటర్, డాట్ సెంటర్, నరసరావుపేట వారు రైతులకు ప్రత్తి, మిరప, వరి, మొక్కజొన్న, కంది మొదలగు పంటలకు సంబంధించి మేలైన విత్తన రకాలు, ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలు తదితర అంశాల గురించి వివరించడం రైతులు పూర్తిగా రసాయనిక ఎరువులపై ఆధారపడకుండా పచ్చి రొట్ట పైర్లు సాగు చేసి వాటిని భూమిలో కలియదున్నాలి. పత్తిలో విత్తిన 30 మరియు 45 రోజులకు మోనోక్రోటోఫాస్ మరియు నీరు 1:4 నిష్పత్తిలో కలిపి మందు మిశ్రమాన్ని మొక్క లేత కాండానికి బ్రష్ తో పూతగా పూస్తే, రసం పీల్చే పురుగులైన పేనుబంక, పచ్చదోమ, తెల్ల దోమ, తిప్స్ మొదలగు వాటిని అదుపులో ఉంచవచ్చు. దీనివల్ల పురుగుమందు ఖర్చు తగ్గటమే కాక, వాతావరణ కాలుష్యం కూడా ఉండదు.పత్తిలో ఎకరాకు 4చొప్పున లింగాకర్షక బుట్టలు పెట్టడం వల్ల గులాబీ రంగు పురుగులు ప్రతి బుట్టలో వరుసగా 3రోజులు రోజుకు 8 చొప్పున పడిన యెడల, లీటర్ నీటికి క్లోరిపైరీఫాస్ 2.5 మి.లి (లేదా) ప్రోఫనోఫాస్ 2మి.లి (లేదా) థయోడికార్బ్ 1.5 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలియజేసారు. కార్యక్రమంలో ఏవో హరిప్రసాద్, స్దానిక రైతులు పాల్గొన్నారు.



9-7Pg5fG_9-7Pg5fG.qxd 08/Jul/26 10:32 PM Page 1



# దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ క్లస్టర్‌లో పెట్టుబడులు పెట్టండి

● ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుతో కలిసి పనిచేసేందుకు ముందుకు రండి

● కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత తూర్పుతీరంలో మారిటైమ్ వ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలమైన ప్రాంతం. 1053 కి.మీ.ల సుదూర తీరప్రాంతం కలిగి ఉంది. ఒక మేజర్, 5 నాన్ మేజర్ ఆపరేషనల్ పోర్టుల ద్వారా ప్రతిఏటా 330 మిలియన్ టన్నులకు పైగా సరుకుల రవాణా జరుగుతోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. కొరియా మెరైన్ ఎక్విప్ మెంట్ అసోసియేషన్ (కోమియా) ఆధ్వర్యాన బుసాన్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎపిలో మరో 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. 1.10 లక్షల ఎకరాలకు పైగా ఇండస్ట్రియల్ ల్యాండ్ బ్యాంక్ అందుబాటులో ఉంది. ప్రతి 50 కి.మీ.లకు ఒక ఓడరేవు/ షిప్ యార్డ్/ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. భారత్‌లో మొట్టమొదటి స్టేట్ అప్రూవ్డ్ షిప్ బిల్డింగ్ క్లస్టర్ దుగరాజపట్నంలో రూ.30వేల కోట్లతో 3,488 ఎకరాల్లో నిర్మితమవుతోంది. దీనిని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సంయుక్తంగా విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి)లో అభివృద్ధి చేస్తున్న ఈ క్లస్టర్ శ్రీసిటీ, కృష్ణపట్నం పోర్టులకు సమీపంలో ఉండటంతోపాటు కనెక్టివిటీ కలిగి ఉంది. భారతీయ ఎగుమతి మార్కెట్ల కోసం కొరియన్ పరికరాలను స్థానికీకరించడానికి, ప్లగ్అండ్‌ప్లే మౌలిక సదుపాయాలు, ఉమ్మడి సౌకర్యాల ఏర్పాటుకు కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతున్నాం. దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ క్లస్టర్‌లో టెస్టింగ్/ సర్టిఫికేషన్ ల్యాబ్‌లతో పాటు ఇంజన్లు, ప్రొపల్షన్, నావిగేషన్, డెక్ మెషినరీ, ఎలక్ట్రికల్స్, అవుట్‌ఫిట్టింగ్, ప్రత్యేక మెరైన్ పరికరాల తయారీ, అనుబంధ పార్కును ఏర్పాటు చేయాల్సిందిగా కోమియా సభ్యులను స్వాగతిస్తున్నట్లు లోకేష్ పేర్కొన్నారు.

భారతదేశంలో సుమారు యుఎస్ 12.3 బిలియన్ల నౌకా నిర్మాణ ఆర్డర్లు ఉన్నాయి. ఇప్పటికీ 93శాతం అంతర్జాతీయ సరుకు రవాణా విదేశీ నౌకల ద్వారానే జరుగుతోంది. తీరప్రాంత నౌకలలో 50శాతం 20 ఏళ్లకు పైబడినవి, ఎంవోపిఎన్‌జి పరిధిలోని 112 నౌకలు, విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో నౌకల మరమ్మతులకు డిమాండ్ ఉంది. భారత ప్రభుత్వం రూ.70 వేల కోట్ల మారిటైమ్ ప్యాకేజీ ప్రకటించింది. ఇందులో భాగంగా ఒక్కొక్క నౌకా నిర్మాణానికి 15నుంచి 25 శాతం ఆర్థిక సాయం అందుతోంది. రూ.25 వేల కోట్ల మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా కొత్త యార్డులకు మూలధన వ్యయంలో 25శాతం వరకు గ్రాంట్ల రూపంలో అందుతోంది. నౌకా నిర్మాణానికి మౌలిక సదుపాయాల హోదా లభిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలను చేతల్లో అమలు చేసి చూపిస్తున్నాం. కియా (యుఎస్ 2 బిలియన్లు, సుమారు 24 నెలల్లో ట్రయల్ ప్రొడక్షన్), ఎల్జీ ఎలక్ట్రానిక్స్ (శ్రీసిటీ, ఒక సంవత్సరంలోపే శంకుస్థాపన), ఎఎన్/ ఎన్ఎస్ (యుఎస్ఎస్ 15.3 బిలియన్లు, 17 నెలల్లో శంకుస్థాపన) ప్రాజెక్టులు ఇందుకు నిదర్శనం. కొరియన్ కంపెనీలు ఇప్పటికే శ్రీసిటీలో పనిచేస్తున్నాయి, చెన్నై రీజియన్‌లో మరో 50 కంపెనీల వరకు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ డెస్క్, ఇండియా షిప్ టెక్నాలజీ సెంటర్, ఉమ్మడి నైపుణ్య శిక్షణ, ఆర్‌డి సంస్థల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుతో భాగస్వామ్యం వహించాల్సిందిగా కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో హాన్లా ఐఎంస్, హ్యుందయ్ వెల్డింగ్, దేసన్ షిప్ యార్డు, సన్ బో ఇండస్ట్రీస్, ఓరియంటల్ ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఫైన్ కొరియా, జెఐ ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### హ్వాసంగ్ గ్రూప్ బృందంతో మంత్రి లోకేష్ భేటీ

ఫుట్ వేర్, మెటీరియల్స్, ఆటోమోటివ్ కాంపొనెంట్స్, ఓడిఎం స్పోర్ట్ ఫ్యాషన్ పరికరాల తయారీలో పేరెన్నికగన్న హ్వాసంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి బృందంతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ కుప్పంలో హ్వాసంగ్ పాదరక్షల తయారీ యూనిట్ ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. దిగుమతులపై ఆధారపడటం తగ్గించి, ఖర్చులను తగ్గించుకోవడానికి, సరఫరాదారులతో అనుసంధానానికి ఇంటిగ్రేటెడ్ ఫుట్ వేర్ కాంపొనెంట్ మెటీరియల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని కూడా కుప్పంలోనే ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రీమియం బ్రాండ్ల కోసం పెర్ఫార్మెన్స్ టెక్నాలజీ, ఏఐ ఫిట్టెడ్ కస్టమైజేషన్, సస్టయినబుల్ మెటీరియల్స్‌ను కవర్ చేస్తూ నెక్స్ట్ జెన్ అథ్లెటిక్స్ ఫుట్ వేర్ ఆర్‌డి, ఆసియా-పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు సేవలందించేలా, ఒక సమగ్ర దక్షిణ భారత తయారీ క్లస్టర్‌ను (కుప్పంలో ప్రధాన కార్యాలయం, తిరుపతిలో విడిభాగాల తయారీ, విశాఖపట్నంలో డిజైన్, కార్పోరేట్/ లాజిస్టిక్స్ విభాగాలు) అభివృద్ధి చేయండి. టైర్2 స్థాయి విక్రేతలతో ఒక సప్లయర్ సమావేశాన్ని ఎపిలో నిర్వహించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. హ్వాసంగ్ కార్పోరేషన్ అఫ్లియేటెడ్ బిజినెస్ సిఇఒ హెయో సియోంగ్ రియోంగ్ మాట్లాడుతూ హ్వాసంగ్ ఫుట్‌వేర్, కుప్పంలో రూ.900 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ నాన్‌లెదర్ ఫుట్‌వేర్ ప్లాంట్‌ను ఇప్పటికే ప్రకటించిందని తెలిపారు. అడిడాస్‌తో సహా గ్లోబల్ బ్రాండ్‌లకు ప్రముఖ ఓఇఎం సరఫరాదారు అయిన ఈ ప్లాంట్, సంవత్సరానికి 20 మిలియన్ల జతల స్పోర్ట్స్ షూలను తయారుచేస్తుందని అన్నారు. ప్రారంభంలో ప్రధానంగా ఎగుమతి కోసం, ఆ తర్వాత దేశీయ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. హ్వాసంగ్ కార్పోరేషన్ ఆటో విడిభాగాల విభాగం పూణే, చెన్నై, అనంతపురం జిల్లా గూడపల్లిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు. ఈ సమావేశంలో హ్వాసంగ్ ఆటో బిజినెస్ డివిజన్ హెడ్ జియోన్ హ్యూన్ హో, మెటీరియల్ బిజినెస్ డివిజన్ హెడ్ లీ మూ జంగ్, ఇండస్ట్రియల్ ప్రొడక్ట్ బిజినెస్ హెడ్ యూన్ జిన్ మిన్, క్వాక్ మ్యుంగ్ చుల్, స్ట్రాటజీ ప్లానింగ్ డైరెక్టర్ లీ జిన్ సియోక్ (మార్క్ లీ), కాన్స్టాంటిన్ వాసిలీవ్ పాల్గొన్నారు.

### బూ యంగ్ గ్రూప్ సిఇఒ ర్యాన్ కాంగ్‌తో..

పాదరక్షలు, షూ లేసులు, మెటల్ హార్డ్‌వేర్, అనుబంధ పరికరాల తయారీలో పేరెన్నికగన్న బూ యంగ్ గ్రూప్ సిఇఒ ప్రెసిడెంట్ డైరెక్టర్ ర్యాన్ కాంగ్, బిజినెస్ స్ట్రాటజీ ప్లానింగ్ మేనేజర్ మిల్లీ రిచర్డ్సన్‌లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ గ్రూప్ పాదరక్షలు, విడిభాగాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బూ యంగ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌కి వస్తే సింగిల్ విండో విధానంలో అనుమతులతోపాటు రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక జోన్లలో కంపెనీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కనెక్టివిటీ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అమలు చేస్తున్నామని అన్నారు. బూ యంగ్ గ్రూప్ సిఇఒ ర్యాన్ కాంగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ పాదరక్షల తయారీ, విడిభాగాల యూనిట్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేస్తూ, రెడీ బిల్ట్ షెడ్ల కోసం అన్వేషిస్తున్నట్లు చెప్పారు. స్కైకార్ప్ గ్రూప్ అంతర్భాగంగా ఉన్న తమ సంస్థ అంతర్జాతీయ నెట్‌వర్క్‌తోపాటు 4,300 గ్లోబల్ కస్టమర్లు, 1.10లక్షలకుపైగా అంతర్జాతీయ షిప్‌మెంట్లు కలిగి ఉన్నట్లు తెలిపారు. తమకున్న గ్లోబల్ నెట్‌వర్క్ భారతీయ తయారీరంగాన్ని ప్రపంచ పంపిణీ వ్యవస్థతో అనుసంధానిస్తుందని అన్నారు.

# దేవుడిపై భక్తిని రాజకీయాలకు బలిచేయొద్దు

● రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి




**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవుడిపై భక్తిని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం మంచి విధానం కాదని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆలయాలపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయడం, కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం అత్యంత బాధ్యతారా హిత్యమని వ్యాఖ్యానించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఎలాంటి కుట్రలనైనా రాష్ట్ర ప్రభుత్వం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ హిందూ ధార్మిక సంస్థలపై అనుమానాలు సృష్టించడం, భక్తుల్లో అపోహలు కల్పించడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడం అనే రాజకీయ ఉద్దేశంతో నిరాధారమైన అభియోగాలు కొన్ని మాధ్యమాల్లో వస్తున్నాయన్నారు. ఇలా వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరమైన విషయం అన్నారు. దేవాలయాలు కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకలని, వాటిని రాజకీయ ప్రయోగాలకు వేదికలుగా మార్చే ప్రయత్నాలను ప్రజలు ఎన్నటికీ అంగీకరించరని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణ, భక్తులకు మెరుగైన సేవల కల్పనను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందని మంత్రి తెలిపారు. దేవాలయాలపై ఆవేదన వ్యక్తం చేస్తున్న వారు, గత పాలనలో రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకున్న దేవాలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసాలు, రథాల దహన ఘటనల సమయంలో ఎందుకు మౌనంగా ఉన్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్ణయించిన రుసుములనే కొనసాగిస్తున్నామని, అదనపు భారం మోపకుండా కోట్లాది రూపాయలతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులను హుండీలు నింపే వారిగా కాకుండా ధర్మ సంరక్షకులుగా చూస్తున్నామని అన్నారు. ఆలయాల పనితీరును కేవలం నికర ఆదాయం ఆధారంగా అంచనా వేయడం సరైన పద్ధతి కాదన్నారు. భక్తుల సంఖ్య, హుండీ ఆదాయం, సేవల విస్తరణ, దాతల విరాళాలు, అన్నప్రసాద కార్యక్రమాలు, డిజిటల్ సేవలు, ఇతర ఆదాయ వనరులు వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించినప్పుడే వాస్తవ పరిస్థితి తెలుస్తుందని అన్నారు. హుండీ లెక్కింపును పూర్తిగా సిసిటివి పర్యవేక్షణలో, అధికారులూ, బ్యాంకు ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎక్కడైనా ఫిర్యాదు అందితే వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ సలహాదారులు సీతారామాంజనేయ ప్రసాద్, కమినషర్ రామచంద్రమోహన్ పాల్గొన్నారు.

# కుల వృత్తిదారులకు ఆధునిక పరికరాలు

● మంత్రులు డోలా బాలవీరంజనేయ స్వామి, సవిత ● రాష్ట్ర సచివాలయంలో లిడ్ క్యాప్ అవుట్ ప్రారంభించిన మంత్రులు ● 10 శాతం డిసౌంట్లపై ఉద్యోగులకు లెదర్ ఉత్పత్తుల అమ్మకాలు ● లెదర్ ఉత్పత్తులు కొనుగోలు చేసిన మంత్రులు

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కుల వృత్తుదారులకు ఆర్థిక భరోసా కల్పించేలా ఆధునిక పరికరాలను కూటమి ప్రభుత్వం అందజేస్తోందని మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, సవిత తెలిపారు. చర్మకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

వెలగపూడి సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో లిడ్ క్యాప్ లెదర్ షోరూమ్‌ను మంత్రులు డిఎస్ బివి స్వామి, సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రులు విలేకరులతో మాట్లాడారు.

లెడ్ క్యాప్ ద్వారా చర్మకారుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి బాలవీరాంజ నేయస్వామి తెలిపారు. చర్మకారులకు ఉపాధి కల్పనకు మార్కాపురం జిల్లా యడవల్లి, కృష్ణా జిల్లా జి. కొండూరులో లెదర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక లిడ్ క్యాప్‌కి పూర్వ వైభవం తీసుకొస్తున్నామన్నారు.

మంత్రి సవిత మాట్లాడుతూ, కుల వృత్తిదారులకు ఏడాది పాటు ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. శాశ్వత ఉపాధితో పాటు ఆర్థిక భరోసా కలిగేలా కుల వృత్తిదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తున్నామన్నారు.

సచివాలయంలో లెడ్ క్యాప్ అవుట్ లెట్ ఏర్పాటుతో నాణ్యమైన లెదర్ ఉత్పత్తులు సచివాలయ ఉద్యోగులకు, సందర్శకులకు లభించే అవకాశం కలిగిందన్నారు. పది శాతం డిస్కౌంట్లపై సచివాలయ సిబ్బంది లెదర్ ఉత్పత్తులు విక్రయిస్తారన్నారు.

లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాల వరప్రసాద్ రావు మాట్లాడుతూ, చర్మకారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైసీపీ కబ్జా కోరుల నుంచి లిడ్ క్యాప్ సంస్థ భూముల్ని కాపాడామన్నారు. సచివాలయంలో లిడ్ క్యాప్ అవుట్ లెట్ ప్రారంభం సందర్భంగా మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, సవిత లెదర్ ఉత్పత్తులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేశ్, కార్యదర్శి ఎంఎం నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



చర్మ ఉత్పత్తులను పరిశీలిస్తున్న మంత్రులు డోలా బాలవీరంజనేయ స్వామి, సవిత

# మావిగన్ అంటే ఏ బస్సెక్కాలంటూ ప్రజలు నవ్వుకుంటున్నారు

● మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** మావిగన్ అంటే ఏ బస్సెక్కాలంటూ ప్రజలు నవ్వుకుంటున్నారని మున్సిపల్, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వ్యాఖ్యానించారు. ప్రజలకు పరిపాలన సులభ తరం చేసేందుకు అన్ని వ్యవస్థలు ఒక చోటకు తీసుకొస్తే, అవగాహన లేకుండా మావిగన్ అంటూ మాట్లాడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, అనుకున్న సమయానికి అమరావతి తొలిదశ పనులు పూర్తవుతాయి. అమరావతి నిర్మాణాలపై గొడ్డలి పార్టీ పోలికలు పొంతనలేనివి అని కొట్టిపారేశారు. అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, రోడ్లు, లేఔట్ పనుల పురోగతిపై చర్చించారు. ప్రాజెక్టుల వారీగా పనులు ఎంత మేరకు పూర్తయ్యాయి అనే దానిపై కాంట్రాక్ట్ సంస్థలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా తీసుకున్న చర్యలను ఇంజినీర్లు మంత్రికి వివరించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు పూర్తి చేసేలా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు. దోమలు లేని నగరంగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు భూగర్భ వ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్స్ పూర్తయ్యాయన్న మంత్రి, ఈ నెలాఖరుకు ఎమ్మెల్సీ, ఏఐఎస్ టవర్లు పూర్తవుతాయని వెల్లడించారు. పూర్తయినవి జిఏడికి అప్పగిస్తున్నాం, వారి నిబంధనలకు తగ్గట్టుగా కేటాయింపులు జరుగుతాయన్నారు. ఐకానిక్ భవనాలతో సాధారణ భవన నిర్మాణాల ఖర్చు పోల్చుతూ ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నారాయణ మండిపడ్డారు. మావిగన్ వర్సెస్ అమరావతితో ఎన్నికలకు వెళ్తానంటున్న జగన్ మాటలకు వైఎస్సార్సీపీ నేతలే ఛీ కొడుతున్నారన్నారు. జగన్ మావిగన్ రాజకీయ ఎత్తుగడను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఎల్పీఎస్ లే అవుట్ పనుల పురోగతిపై చర్చించారు.

# కొడుకు ఆకస్మిక మృతితో ఆగిన తల్లి గుండె

**కొయ్యూరు, జులై 8 ప్రభాతవార్త:** కొడుకు ఆకస్మిక మరణ వార్త విన్న మాతృమూర్తి కూడా మృతి చెందిన సంఘటన అల్లూరు జిల్లా కొయ్యూరు మండలంలో చోటుచేసుకుంది. నడింపాలెం పంచాయితీ శివారు గ్రామమైన గాంకొండకు చెందిన పోత్తూరు సత్యనారాయణ(46) బంధువులు శుభకార్యానికి జీకే వీధి మండలం గండేపల్లి వెళ్లి వారం రోజులు పాటు అక్కడే ఉండడంతో మలేరియా టైఫాయిడ్ జ్వరంతో రావడంతో మంగళవారం పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొంది ఇంటికి తిరిగి వచ్చారు. అదే సమయంలో తల్లి పోత్తూరు రాజులమ్మ(70) గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉంది. దీంతో ఆమెను చూస్తూ ఒక్కసారిగా అపస్మారక స్థితికి చేరుకొని మంగళవారం రాత్రి 11 గంటలు సమయంలో సత్యనారాయణ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కొడుకు మరణవార్త విన్న తల్లి కుప్పకూలి వెంటనే రాజులమ్మ కూడా ఒక్కసారిగా గుండె ఆగిపోయి మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. పోత్తూరు సత్యనారాయణకు పెళ్లి కాకపోవడంతో తనకంటే తన కొడుకు ముందు చనిపోతే ఎవరు చూసేవారు ఉండరని తాను వెంటనే చనిపోతానని ఎప్పుడు చెబుతూ ఉండేదని, అదేవిధంగా కొడుకు మరణ వార్త విన్న తల్లి మృతి చెందడంతో గ్రామస్తులంతా షాకుకు గురయ్యారు. దీంతో ఒకే కుటుంబానికి చెందిన తల్లి కొడుకు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకుంది.

# మావిగన్‌పై వైసిపిలో ఎలాంటి భేదాభిప్రాయాల్లేవు



● మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తిరుపతి రూరల్, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని బుధవారం వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమపాలన అందించిన నేత వైయస్సార్ అని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి పథకాలతో కోట్లాది కుటుంబాలకు ఊరటనిచ్చారు. జలయజ్ఞం ద్వారా నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికీ రాష్ట్రాలకు జీవనాడులు అని పేర్కొన్నారు. వైయస్సార్ మరణించి ఎన్నేళ్ళు గడిచినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. మావిగన్ అంశంపై వస్తున్న ప్రచారాన్ని పెద్దిరెడ్డి ఖండించారు. 'వైసిపి సీనియర్లలో అసంతృప్తి అన్నది పూర్తిగా అవాస్తవం' నాయకులు, ప్రజలు అందరూ మావిగన్‌కు అండగా ఉన్నారన్నారు. కృష్ణ, గుంటూరు జిల్లాల అభివృద్ధికి ఇది దోహదపడుతుందని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. వైసిపిపై వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా తిప్పికొట్టారు. 'క్రిమినల్స్‌కు మద్దతు ఇస్తున్నామనడం దుష్ప్రచారం. అన్యాయం ఎక్కడ జరిగినా తాము బాధితుల పక్షాన నిలుస్తాం' అని చెప్పారు.


## AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

AU SMALL FINANCE BANK

### సమాచార ప్రకటన

సర్ఫాసి చట్టం 2002 క్రింద వేలం పద్ధతి ద్వారా AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌చే (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్) తనఖా పెట్టబడిన అమ్మివేయబడుతున్న వాటి నుండి ఆస్తి నుండి (క్రింది పట్టికలో పేర్కొనబడినది) వారి చరాస్తులను తొలగించవలసినదిగా క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సహరుణ గ్రహీతలకు ఇందు మూలముగా సమాచారం తెలియచేయడమైనది. వాటిని 15 రోజులలో తొలగించక పోయినట్లయితే తరలింపులో వాటికి ఏ హాని అయినా సంభవించే అవకాశం వుంది మరియు లేకపోతే ఆ చరాస్తులు వారి స్వంత ఖర్చుపై ఏ అద్దె భవనంవలసిన స్థానానికైనా బదిలీ చేయబడతాయి. ఇతర వివారణలకు సంప్రదించండి: మోసిన్ బాషా T Md-8309312894 లేదా దగ్గరలోవున్న బ్రాంచ్ వద్ద.

| రుణ ఖాతా నం./రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తనఖాదారు/హామీదారు పేరు | తనఖా పెట్టబడిన ఆస్తి వివరాలు |
|---|---|
| (Loan A/C No.) L23660000268034, బాపట్ల విజయలక్ష్మి (రుణగ్రహీత), బాపట్ల గోపిరాజు (సహ-రుణగ్రహీత) | బాపట్ల జిల్లా, బాపట్ల RD బాపట్ల Ro, బాపట్ల మునిసిపాలిటీ దాకిలిపాలెం వద్ద వున్న ఇం.నం. 17-25కు దగ్గర, మారుప్రోలు వారి పాలెం గ్రామం ఇం.నం. 95/1 విస్తీర్ణం యొక్క 145.2 చ.గ॥ యొక్క స్థలం ఇం.నం. 160-15/A/B-ACC ఇల్లు మరియు స్థలం ఆస్తి మరియు దానిలో సరిహద్దులచే: సరిహద్దుల 145.2 చ.గ॥ యొక్క విస్తీర్ణం లేదా 121.968 చ.మీ. యొక్క స్థలం అందులో 450చ.అ॥ యొక్క ACC ఇల్లు మరియు 39 చ.అ॥ యొక్క RCC స్నానాలగది అన్ని ఫిక్చర్‌లు మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో |
| (Loan A/C No.) L22630000063272, మంచాల లక్ష్మారెడ్డి (రుణగ్రహీత) మంచాల నాగకుసుమ (సహ-రుణగ్రహీత) మంచాల వీర లంకారెడ్డి (సహ-రుణగ్రహీత) | బాపట్ల జిల్లా బాపట్ల ఆర్‌డి ఆసోదివారిపాలెం గ్రామం పంచాయత్ వద్ద వున్న మారుప్రోలు వారిపాలెం గ్రామం, ఇం.నం. 41, 147.95గ॥ యొక్క విస్తీర్ణం యొక్క స్థలం, అందులో ఇం.నం. 13-79/A అసెస్‌మెంట్ నం. 505 యొక్క RCC ఇల్లు మరియు స్థలం ఆస్తి సరిహద్దులలో సరిహద్దుచే: 147.95 చ.గ॥ విస్తీర్ణం లేదా 124.27 చ.మీ॥ యొక్క స్థలం అందులో 680చ.అ॥ యొక్క RCC భవనం అన్ని ఫిక్చర్స్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో |
| (Loan A/C No.) L23660001093745, మల్లిక్ సుషాంత (రుణగ్రహీత) మల్లిక్ రాణి (సహ-రుణగ్రహీత) | బాపట్ల SRO తేది: 03.06.2023 యొక్క నెం. 4652/2023 వద్ద వున్న బాపట్ల జిల్లా, బాపట్ల RD అడవి గ్రామ పంచాయతీ, అడవి గ్రామం, ఇం.నం. 485/1E ఎక.0-02 సెంట్లు యొక్క విస్తీర్ణం లేదా 96.8 చ.గ॥ యొక్క స్థలం, ఇం.నం. 7-25, అసెస్‌మెంట్ నం. 16, అందులో ACC ఇల్లు మరియు స్థలం, సరిహద్దులలో సరిహద్దులచే: విస్తీర్ణం యొక్క ఎక. 0-02 సెంట్లు లేదా 96.8 చ.గ॥ లేదా 81చ.మీ॥ యొక్క స్థలం అందులో 200చ.అ॥ యొక్క ACC ఇల్లు అన్ని ఫిక్చర్స్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. |

తేది: 08/07/2026
ప్రదేశం : బాపట్ల, ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి,
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.


# విబి జి రామ్‌జి అమలుపై కేంద్ర బృందం సమీక్ష

**ఒంగోలు (కలెక్టరేట్), జులై 8 ప్రభాతవార్త:** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతస్థాయి బృందం బుధవారం పర్యటించి 'విబి జి రామ్‌జి' పథకం అమలు తీరును సమీక్షించింది. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధ్యక్షతన కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కేంద్ర బృందం డైరెక్టర్ రాజేశ్వరి ఎస్.ఎమ్., డిప్యూటీ డైరెక్టర్ ఇషా, సెక్షన్ ఆఫీసర్ ఆశా వహానే పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. జోసెఫ్ కుమార్ జిల్లాలో పథకాల అమలు, శాఖల సమన్వయం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, సమాచార అనుసంధానంపై ప్రదర్శన ద్వారా సమగ్ర నివేదికను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'జలధార-జలాహారతి' కార్యక్రమంలో జిల్లాలో 2,443 పనులకు గాను ఇప్పటికే 2,418 పనులు పూర్తయ్యాయని వివరించారు. ఈ పనుల ద్వారా భూగర్భ జలాల నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగి అదనంగా 26.4 టిఎంసిల నీటి లభ్యత ఏర్పడిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 22.6 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం పెరగనున్నట్లు తెలిపారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి 5.5 రెట్లు సమానమైన అదనపు నీటి లభ్యత ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమవుతుందని వివరించారు. ఉపాధి హామీ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరంలో 519 గ్రామ పంచాయతీల పరిధిలో 4.05 లక్షల మంది క్రియాశీల కూలీలకు లక్ష్యానికి మించి 55.76 లక్షల పనిదినాలు కల్పించి రూ.205.20 కోట్ల వేతనాలు చెల్లించినట్లు తెలిపారు. కూలీలకు సగటున రోజుకు రూ.241.10 వేతనం అందించడంతో పాటు నిధుల బదిలీ ప్రక్రియను మూడు రోజుల్లోనే వంద శాతం పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 88.18 శాతం మంది కూలీలకు ఇకెవైసి పూర్తి చేసి ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు కేంద్ర బృందానికి వివరించారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ పారదర్శకతను పెంచుతున్నట్లు అధికారులు తెలిపారు. ఉపాధి హామీ, జల సంరక్షణ కార్యక్రమాల అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని సమావేశంలో వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరే పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. అనంతరం కేంద్ర బృందం మాట్లాడుతూ కొత్తగా అమల్లోకి వచ్చిన విబి జి రామ్‌జి పథకం కింద కూలీలకు 125 రోజుల ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొంది. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్యశాఖ, పట్టుపరిశ్రమ, సాంఘిక సంక్షేమ శాఖలు సమన్వయం తో పనిచేసి లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించింది. కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాలలు, వసతిగృహాల్లో దట్టమైన మొక్కల పెంపకం, పొలాలకు వెళ్లే రహదారులు, ఉద్యానవనాల అభివృద్ధి, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన అభివృద్ధి, ఉపాధి విస్తరణ, సహజ వనరుల పరిరక్షణకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని కేంద్ర బృందం సూచించింది. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సహాయ ప్రాజెక్టు డైరెక్టర్లు, అదనపు కార్యక్రమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


pnb Housing Finance Limited Ghar Ki Baat

## అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువుచే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

బ్రాంచ్ చిరునామా: 2వ అంతస్తు, శ్రీ సాయి సత్య కాంప్లెక్స్, ఎం.జి రోడ్, లబ్బీపేట్, విజయవాడ - 520010, ఆంధ్రప్రదేశ్

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.A మరియు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు నోటీసు జారీ చేయునది ఏమనగా సెక్యూరిటీ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ ... M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్ ... "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా ఏది ఎలా ఉన్నది అక్కడ ఏది ఉంటే అది అలా" ప్రాతిపదికన అమ్మబడుతుంది. ... www.pnbhousing.com చూడవచ్చును.

| రుణం నెం./రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/ హామీదారు/చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేది (B) | స్వాధీనత యొక్క స్వభావం (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరాలు (D) | రిజర్వు ధర (RP) (E) | ధరావతు (EMD) (F) | బిడ్ సమర్పణకు చివరి తేది (G) | బిడ్ పెంపుదల (H) | తనిఖీ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | తెలిసిన భారములు (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/0718/556857 రాధిక బెల్లంకొండ/లక్ష్మీ సత్య హరి ప్రసాద్ గుప్తా జజ్జా, B.O: విజయవాడ | రూ. 55,94,440.16 24.04.2023 నాటికి | భౌతికంగా | వసంత రెసిడెన్సీ, మంగళగిరి మునిసిపాలిటీ, మంగళగిరి మండలం, మంగళగిరి, ఫ్లాట్ నం.402, 4వ అంతస్తు, ఇ.నం.11-1445 దగ్గర, ఇ.నం.136/A, లక్ష్మీనరసింహ కాలనీ, మంగళగిరి, ఆంధ్రప్రదేశ్-522503, గుంటూరు | రూ. 41,04,000 | రూ. 4,10,400 | 12.08.2026 | రూ. 10,000 | 24.07.2026 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 13.08.2026 మ.02.00 గం. నుండి సా.3.00 గం. | *లేవు/ తెలియవు |

*దీనికి తదుపరి వడ్డీ @ 18% P.A. వర్తించే తగు వ్యయములు, ఇన్సిడెంటల్ ఖర్చులు, ధర, ఛార్జీలు మొదలగు చెల్లింపు తేది వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు అయినవి. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం.K యందు తెలుపబడినవి తప్పించి మరెటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లు గానీ లేవు. ... 1) పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL/PNBHFL యొక్క అధీకృత అధికారి సరదు ఆస్తి విక్రయించేందుకు ... 2) ... 3) సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందలి రూల్ 9(3) నిబంధనలను అనుసరించి, బిడ్డర్లు/కొనుగోలుదారు అమ్మకపు మొత్తం ... 25% ... 75% ...

తేది: 08.07.2026, ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

9-7Pg6exHMNWJQE_9-7Pg6exHMNWJQE.qxd 08/Jul/26 10:39 PM Page 1






## రుషికొండ భవనాల వినియోగంపై హైకోర్టులో విచారణ

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రుషికొండ భవనాల వినియోగంపై హైకోర్టులో దాఖలైన పిల్‌పై విచారణ జరిగింది. న్యాయస్థానంలో ఫిర్యాది, ప్రభుత్వం తరపున న్యాయవాదుల వాదోప.వాదనలు జరిగాయి. విశాఖకు చెందిన మాజీ కార్పొరేటర్ మూర్తియాదవ్ ఈ పిల్ దాఖలు చేశారు. భవనాలను పర్యాటక వినియోగానికి ప్రతిపాదనలు ఆహ్వానించామని ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపింది. ప్రతిపాదనలు వచ్చాక మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. భవనాలను ఏ సంస్థకు కేటాయించలేదని హైకోర్టుకు నివేదించారు. ప్రస్తుతానికి అలాంటి ప్రతిపాదన కూడా లేదని వివరించారు. పిటిషనర్ అనుబంధ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు హైకోర్టు ఆదేశించింది. వివరాలను నమోదు చేసిన ధర్మాసనం, విచారణ వాయిదా వేసింది.

## రావణ్‌కు మద్దతివ్వడమంటే దేశ ద్రోహమే: విజయసాయిరెడ్డి

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** జోసెఫ్ రావణ్‌కు మద్దతును ఇవ్వడమంటే దేశ ద్రోహం కింద పరిగణించవాల్సిందేనని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. జోసెఫ్ రావణ్ వ్యవహారంపై మాజీ ఎంపి విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు మద్దతు ఎవరిస్తున్నారు? అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిద్దరు ఏ సంస్కృతికి వారసులు? అని నిలదీశారు. వారి తండ్రులు, తాతలు ఎవరు? మూలాలు ఎక్కడ? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తప్పుగా మాట్లాడినవారికి చట్టం, సమాజం బుద్ధి చెప్పాలని విజయసాయి రెడ్డి హెచ్చరించారు. అలాంటి వారికి యావజ్జీవం లేదా ఉరిశిక్ష వేసినా తప్పులేదని విజయసాయి రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అభ్యంతర వ్యాఖ్యలతో దాడి చేయడం ఫ్యాషన్ అయిపోయిందని విమర్శించారు. మతం మారిన కొన్ని కులాల్లోని కుటుంబాలు హిందుత్వంపై విషం చిమ్ముతున్నాయని ధ్వజమెత్తారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌ను వైసిపి సమర్థించడమంటే దేశంపై చేస్తున్న దాడిగానే పరిగణించాలని అన్నారు. దేశద్రోహ కుట్రలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని విజయసాయి రెడ్డి సూచించారు.

# విద్రోహ శక్తుల కుట్రలను తిప్పికొట్టాలి

- హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా?: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపిని మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని, అధికార ప్రతినిధులు పదునైన పదజాలంతో పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. బిజెపి అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టుల కోసం నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి కిలారు దిలీప్, రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్, తెలుగు- సంస్కృత భాషా కార్పొరేషన్ చైర్మన్ ఆర్.డి. విల్సన్ హాజరయ్యారు. వర్క్‌షాప్‌కు వల్లూరు జయప్రకాశ్ అధ్యక్షత వహించారు. మాధవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్రోహ శక్తులు వివిధ రూపాల్లో పనిచేస్తున్నాయని, దళితవాదం పేరుతో కొత్త ముసుగులు ధరించి హిందూ దేవతలను కించపరిచే వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. మతాల పేరుతో చిచ్చు పెట్టడం, బలవంతపు మత మార్పిడులకు ప్రోత్సాహం ఇవ్వడం వంటి చర్యలను సమాజం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో అన్ని మతాలను గౌరవించి, రక్షణ కల్పించిన దేశం భారతదేశమేనని, అయినప్పటికీ దేశంపై కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. విమర్శలు చేయడం వేరు, వాక్ స్వాతంత్రం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టడం వేరని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని



కాపాడుకుంటూనే పరమతాలను గౌరవించాలని, కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. చైనాలో భావ ప్రకటనా స్వేచ్ఛ లేదని పేర్కొంటూ కమ్యూనిస్టు విధానాలను విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను ప్రజలంతా కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సానుకూల వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు కుల, మత విద్వేషాలను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. చట్ట పరిధిలో విద్వేషాలు రెచ్చగొట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో సందేశాల ద్వారా కూడా విద్వేష ప్రచారం జరుగుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి పార్టీలు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాయని, త్వరలో మూడు పార్టీల సమన్వయ సమావేశం నిర్వహించి అభ్యర్థుల ఎంపికపై నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ అధికార ప్రతినిధులు ప్రజా సమస్యలపై వాస్తవాధారితంగా స్పందించాలని, పార్టీ సిద్ధాంతాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

**హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా?:** ఉద్దేశపూర్వకంగా హిందువుల మనోభావాలను దెబ్బతీయాలనే ఆలోచన వ్యవహరించే వారు రాజ్యాంగపరంగా నేరస్తులుగా పరిగణించవలసిన అవసరం ఉందని మాధవ్ వ్యాఖ్యానించారు. ఇతర మతాల వారిని కించపర్చడాన్ని ఎందుకు తప్పుపట్టకూడదన్నారు. వాక్ స్వేచ్ఛ రాజ్యాంగ పరిధిని దాటితే వారిపై నేరం ఆపాదించాల్సిందేన్నారు. హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా? దూషిస్తారు. అరెస్ట్ చేస్తే హక్కుల ఉల్లంఘన అంటున్నారు. సినీ తారలు, యూట్యూబర్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే దేశద్రోహం కేసులు ఎందుకు పెట్టకూడదు. ఉపా చట్టం కింద కేసులు ఎందుకు పెట్టకూడదో చెప్పాలి. జోసెఫ్ తన పేరును రావణ్ అని మార్చుకున్నారు. హిందువులపై జోసెఫ్ విషం కక్కుతున్నారు. సంఘ విద్రోహశక్తులను రాష్ట్రంలో తిరగనివ్వకూడదన్నారు.

సనాతన ధర్మాన్ని బిజెపి గౌరవిస్తుందన్నారు. ఇతర మతాలను రెచ్చగొట్టే ప్రసంగాలు ఆక్షేపణీయమన్నారు. వ్యక్తులను ఉద్దేశించి, మతాలను అగౌరవ

## హిందుత్వ మూలాలను దెబ్బతీసేలా జగన్ వ్యాఖ్యలు: మంత్రి సత్యకుమార్



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మంచి సుస్థిర పాలన, ప్రజా సానుకూల వాతావరణం ఉన్నప్పుడు లబ్ధి పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. ఇందుకోసం ప్రత్యర్థి పార్టీలు కుల, మత విద్వేషాలు పెంచేలా చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ చట్టపరిధిలో మత విద్వేషాలు రేకెత్తిస్తున్న వారిపై చర్యలు తప్పవన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో మెసేజ్‌లు పంపుతూ విద్వేషాలు రేకిస్తున్నారని ఆరోపించారు. హిందుత్వ మూలాలు దెబ్బతీసేలా కుట్రపూరితంగా జగన్ మాట్లాడారంటూ విరుచుకుపడ్డారు. విద్వేషాలకు ఊతమిచ్చేలా నటుడు ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యలున్నాయన్నారు. జగన్ హయాంలో మూడు ప్రాంతాలనూ అభివృద్ధి చేయలేదని మంత్రి విమర్శించారు. మావిగన్ అనే అసంబద్ధమైన వాదన తీసుకొచ్చారన్నారు. పొంతన లేకుండా మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం ప్రత్యేక ఆలోచనలు జరుగుతున్నాయని, స్థానిక ఎన్నికల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధిపై ముందుకెళతామని చెప్పారు. త్వరలోనే స్థానిక ఎన్నికల్లో ఎవరు? ఎక్కడ? పోటీ చేయాలనే దానిపై పార్టీ అధినాయకత్వాలు నిర్ణయిస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## 14న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని 14వ తేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించ నున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధ పరిమళ ద్రవ్యంతో శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయం లోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు. మధ్యాహ్నం 12గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాద పద్మారాధన సేవ, విఐపి బ్రేక్ రద్దయ్యింది.

## టెట్ నిబంధనలతో టీచర్లు ఇబ్బందులు ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం

- వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ మండిపాటు



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వైసిపి నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. టెట్ నిబంధనలతో టీచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నా మీరు పట్టించుకోకపోవడం అన్యాయమంటూ సిఎం చంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిగా జగన్ టెట్ నిర్వహణపై ప్రభుత్వ విధానాన్ని తప్పుపట్టారు. 2011 ముందు నుంచి టీచర్లుగా ఇప్పటికీ పనిచేస్తున్న వారు కూడా టెట్ పరీక్ష తప్పనిసరిగా పాస్ కావాలన్న నిబంధన పెట్టడంతో దాదాపు లక్షమందికి పైగా టీచర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 20 నుంచి 25 ఏళ్లకు పైబడి సబ్జెక్టు టీచర్లుగా కొనసాగుతున్న వీళ్ళ, ఇప్పుడు అన్ని సబ్జెక్టుల సిలబస్‌తో ఉన్న టెట్ పరీక్ష పాస్‌కావాలని, అందులో కూడా గరిష్టంగా 60శాతం మార్కులు రావాలని చెప్పడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. పైగా వీళ్లంతా అప్పట్లో డిఎస్సీ ఎలిజిబిలిటీ టెస్టులో ఉత్తీర్ణులు కాబట్టేకదా ఉద్యోగాలు వచ్చాయి? వారికి ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు అప్పట్లో 'టెట్' అనే పరీక్షే లేనప్పుడు, ఇప్పుడు వీళ్ల కూడా టెట్ పరీక్షలో పాస్ కావాలని రూల్ పెట్టడం ఎంతవరకు కరెక్టు? టీచర్లందరికీ టెట్‌ను తప్పనిసరి చేస్తూ జాతీయ విద్యాహక్కు చట్టం ప్రకారం 2011 నుంచి టెట్‌ను తప్పనిసరి చేస్తే, ఈ చట్టం రాకముందు నుంచే టీచర్ ఉద్యోగాలు చేస్తున్న వారికి 'టెట్' పరీక్షను ఎందుకు తప్పనిసరి చేస్తున్నారంటూ వాళ్లు చేస్తున్న వాదనలో న్యాయం ఉంది కదా? అప్పట్లో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పాస్ అయిన తర్వాతే వారికి ఉద్యోగం ఇవ్వడం జరిగింది కదా? టెట్ పరీక్ష నిబంధన కారణంగా ప్రమోషన్ల సమస్యే కాకుండా, చివరకు ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్నారని, మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని టీచర్లంతా వాపోతున్నారు. కాని, చంద్రబాబు ఈ టీచర్ల ఇబ్బందుల గురించి పట్టించుకోవడంలేదు. చట్టాన్ని సవరించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపాలన్న ధ్యాస కూడా ఆయనకు లేకుండా పోయింది. టెట్ రాకముందు అంటే 2011కు ముందు సర్వీసులో ఉన్న టీచర్లందరికీ, టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి, ఉపశమనం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## 14, 17 తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆణిమాసంలో కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఎంతో విశిష్టత ఉన్న ఆణివార ఆస్థానం నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినం ముందు మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఈనెల 14వ తేదీ మంగళవారం వెంకన్న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 17వ తేదీ శుక్రవారం ఆణివార ఆస్థానం జరగనుంది. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. దీనికి ముందు సోమవారం 13వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు తీసుకురావద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అలాగే 16వ తేదీ గురువారం కూడా 17వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని టిటిడి వెల్లడించింది. భక్తులు ఈ విషయాలను గమనించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

# తిరుమల సమాచారం

## నిండిన కంపార్టుమెంట్లు.. కొండంతా జనం



**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవి సెలవులు ముగిసి నెలరోజులు కావస్తున్నా వారాంతం సెలవులకు మూడు రోజుల ముందే తమ మొక్కులు తీర్చుకునేందుకు పిల్లలతో కలిసి పెద్ద ఎత్తున తిరుమలకు భక్తులు చేరుకుంటున్నారు. సాధారణ రోజుల్లోనూ తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. బుధవారం ఉదయానికి తిరుమలలో భక్తుల రద్దీ మునుపెన్నడూ లేని విధంగా కొనసాగుతోంది. శ్రీవారి దర్శనార్థం దేశం నలుమూలల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఏడుకొండలు జన సందోహంగా మారాయి. స్వామి వారి దర్శనం కోసం భక్తులు క్యూ కాంప్లెక్స్ వెలుపల కిలోమీటర్ల మేర క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఎలాంటి దర్శనం టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం (శీఘ్రదర్శనం కానిది) లభించడానికి సుమారు 24 గంటల సమయం పడుతోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా టిటిడి అధికారులు సేవలందిస్తున్నారు. నిరంతరాయంగా మంచినీరు, పాలు, మజ్జిగ, అన్నప్రసాదాల పంపిణీ చేస్తున్నారు. మంగళవారం రాత్రి వరకు స్వామివారిని 80,706మంది భక్తులు దర్శించుకోగా, హుండీ కానుకల ద్వారా రూ.4.63 కోట్ల ఆదాయం లభించింది. భక్తుల రద్దీ రానున్న శుక్ర, శని, ఆదివారాల్లో మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు మరిన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.




**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు మెరుగైన సేవలందించేందుకు తన వంతు కృషి చేస్తానని టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడు, దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు తెలిపారు. భక్తులకు అంకిత భావంతో సేవలందించేందుకు తగని శక్తిని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా నియమితులైన ఆయన బుధవారం ఉదయం తిరుమలకు వచ్చారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ వర్గాలు స్వాగతం పలికాయి. ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కన్నబాబు దంపతులు శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఇఒ అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ, డిప్యూటీ ఇఒ లుభాస్కర్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ వరకు విఐపి బ్రేక్ దర్శనాలపై ఆంక్షలు

- ఉత్సవాలు, పర్వదినాల కారణంగా టిటిడి కీలక నిర్ణయం




**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా దర్శించుకునేందుకు కల్పించే వెసలుబాటులో విఐపిల సిఫార్సు లేఖల ద్వారా బ్రేక్ దర్శనాలు అవకాశం ఉంది. ఈ దర్శనాలను జులై నుండి సెప్టెంబర్ వరకు కొన్ని రోజులు రద్దు చేసినట్లు టిటిడి వెల్లడించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఎక్కువ రోజులు సిఫార్సు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసిన తిరుమల దేవస్థానం, అందుకు అనుగుణంగా భక్తులు ఆయా తేదీలు చూసుకుని ప్రయాణం ప్లాన్ చేసుకోవాలని సూచించింది. తిరుమల శ్రీవారి దర్శనానికి రాబోయే మూడు నెలల్లో ప్రయాణ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న భక్తులకు టిటిడి ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ నెలల్లో పలు పర్వదినాలు, ప్రత్యేక ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆయా తేదీలలో విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. సామాన్య భక్తులకు పెద్దపీట వేసే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టిటిడి పేర్కొంది. ముఖ్యంగా సిఫార్సు లేఖలపై ఆధారపడి దర్శనానికి వచ్చే భక్తులు, ఈ మార్పులను గమనించి తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించింది.

జులై నెలలో నాలుగు రోజుల పాటు 14వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా, 17న శుక్రవారం ఆణివార ఆస్థానం పర్వదినం కారణంగా, జులై 19 ఆదివారం ఆండవన్ ఆశ్రమ స్వామీజీకి పెద్ద మర్యాద కార్యక్రమం నేపథ్యంలో. జులై 29 బుధవారం జీయర్ స్వాముల చాతుర్మాస సంకల్పం సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. ఇక ఆగస్ట్ నెలలో శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ కారణంగా రెండు రోజుల పాటు విఐపి దర్శనాలను నిలిపివేస్తున్నట్లు టిటిడి తెలిపింది. ఆగస్ట్ 22 శనివారం పవిత్రోత్సవాలకు అంకురార్పణ సందర్భంగా. ఆగస్ట్ 24 సోమవారం పవిత్రాల సమర్పణ కార్యక్రమం ఉన్నందున విఐపి బ్రేక్ దర్శనం ఉండదు. సెప్టెంబర్ నెలలో ఏటా అంగరంగ వైభవంగా శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దీంతో ఈ నెలలో ఎక్కువ రోజుల పాటు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు కానున్నాయి. సెప్టెంబర్ 15 మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 16నుండి 23వరకు బ్రహ్మోత్సవాలు జరిగే 9 రోజుల సెప్టెంబర్ పాటు బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన తేదీలకు ముందు రోజులలో, ఎలాంటి సిఫార్సు లేఖలను స్వీకరించబోమని టిటిడి స్పష్టం చేసింది. ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే అత్యంత ప్రముఖులకు మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుందని పేర్కొంది. పర్వదినాల సమయంలో తిరుమలకు భక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున, సామాన్య భక్తుల దర్శనానికి ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వివరించారు.

# ఉచిత బస్సులు తిరుగుతున్నా.. ఆగని ట్యాక్సీవాలాల దోపిడీ



## తిరుమలలో భక్తులకు కలగని ఊరట!

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** సరాసరి 80వేల మంది వరకు తిరుమలలో ఉంటున్న భక్తుల్లో 50వేల మంది వరకు భక్తులు ఒక ప్రాంతం నుండి మరోచోటుకు వెళ్ళడానికి టిటిడి ఉచిత విద్యుత్ బస్సులు(ధర్మరథాలు) నడుపుతున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడవలసి వస్తోంది. రోజుకు సరాసరి 40వేలమంది వరకు యాత్రికులు తిరుమలలో సిఆర్ఒ నుండి పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి, గోగర్భమ్ డ్యామ్ సమీపంలోని మఠాల వద్దకు, చివరకు పాపవినాశనం, ఆకాశగంగ తీర్థాలకు చేరుకోవాలన్నా భక్తులు ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో ట్యాక్సీవాలాలు భక్తులను అధిక ధరల పేరుతో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిరుమలలో ప్రస్తుతం 15 వరకు ఉచిత విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. ఈ బస్సులు జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద నుండి సన్నిధానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఎస్ఎంసి, ఎటిసి, ఎంబిసి, ఎస్వీ మ్యూజియం, మేదరమిట్ట, ఉచిత అన్నదాన భవనం, రాంభగీచా విశ్రాంతి గృహాలు మీదుగా సిఆర్ఒ, ఆర్టీసి బస్టాండ్ వరకు తిరుగుతుంటాయి. ఉదయం 4గంటల నుండి అర్థరాత్రి వరకు ఈ బస్సులు తిరుమలకొండంతా తిరుగుతున్నాయి. సరాసరి 20వేల మంది వరకు యాత్రికులను చేరవేస్తున్నట్లు టిటిడి వర్గాల సమాచారం. మిగిలిన యాత్రికుల్లో 10వేల మంది వరకు వారివారి సొంత వాహనాల్లో వచ్చి అవసరమైన చోటుకు చేరుకుంటున్నారు. మరో 30వేల మంది వరకు యాత్రికులు ట్యాక్సీలపై ఆధారపడక తప్పడం లేదు. యాత్రికులను అధిక ఛార్జీల దోపిడీకి గురిచేస్తున్న ప్రైవేట్ ట్యాక్సీల నుండి కాపాడేందుకు గతంలోనే టిటిడి అధికారులు, తిరుపతి జిల్లా పోలీసులు సంయుక్తంగా ప్రీ పెయిడ్ ట్యాక్సీ విధానం అమలుచేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలు కేవలం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలోనే గుర్తుకు వస్తాయి. ఆ తరువాత ఇవి ఎక్కడవేసిన గొంగడి అన్నట్లు మారుతుంది. దేశం నలుమూలల నుండి భక్తులు సహజంగానే తమ కష్టాలు తీరితే కోరిన కోర్కెలు తీరితే ఏడుకొండలకు వచ్చి నీ మొక్కుతీర్చుకుంటామని వేంకటేశ్వరస్వామిని వేడుకునే లక్షలాది మంది సామాన్యభక్తులు ఉన్నంతలో తిరుమల యాత్ర చేస్తుంటారు. భక్తులు తిరుమలకు చేరుకోవడానికి, తిరుమలలో పలు ప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీ డ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగు ప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. పలు రకాలుగా తిరుమలకు చేరుకున్న భక్తులు బాలాజీ ప్రధాన ఆర్టీసి బస్టాండ్, ఆలయం సమీపంలోని రాంభగీచా బస్టాండ్‌ల నుంచి అద్దె గదుల కోసం సిఆర్ఒ, పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి విచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే ఉచిత బస్సులు నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలను వినియోగిస్తుంటారు. ఇక బసచేసిన కాటేజీ ప్రాంతాల నుంచి ఇష్టదైవమ్ గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం. ఈ నేపథ్యంలో తిరుమలలో ఏకంగా ఒక భక్తునికి రూ.50లు లెక్కన జీపు, కార్లు, ఇతరత్రా వాహనాల్లో రూ.200ల నుండి 500ల వరకు డిమాండ్ చేస్తున్నారనేది భక్తుల ఫిర్యాదులు. ఉచిత బస్సులు (ధర్మరథాలు) తిరుగుతున్నా భక్తులకు అనువుగా లేవనేది వినిపిస్తోంది. భక్తులకు సేవల పేరుతో, బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా వెయ్యి వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారి పాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ రూ.120లుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి రూ.150 వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500 నుండి 2వేల వరకు అద్దె వసూలు చేస్తుంటారు. ఇదీ భక్తుల కు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్ సెంటర్‌కు, జిల్లా పోలీసు అధికారులకు అందాయి. కొండపై ప్రీ పెయిడ్ ట్యాక్సీలు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా కార్యాచరణ సిద్ధం చేశారు. అయితే ఆచరణలో మూడేళ్ళుగా ఎక్కడి ప్రతిపాదనలు అక్కడే నిలిచిపోయాయి.

## 21 నుండి సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని కడప జిల్లా నందలూరులో వెలసిన సౌమ్యనాథ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికలను టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర ఆవిష్కరించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశం మందిరంలో బుధవారం ఉదయం ఈ కార్యక్రమం జరిగింది. ఈనెల 21 నుండి 31 వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. 14న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 21వ తేదీన అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 22న ధ్వజారోహణం, 26న గరుడసేవ, 28న ఉదయం కల్యాణోత్సవం, 29న రథోత్సవం, 30న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, ఫ్లెక్సీలు, ఆర్చీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిరోజు వాహన సేవల సందర్భంగా భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని ఇఒ రవిచంద్ర అధికారులను ఆదేశించారు. అదనంగా మొబైల్ మరుగుదొడ్లు, పారిశుద్ధ్య కార్మికులు, ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, అగ్నిమాపక సిబ్బంది, వాహన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెఇఒ డాక్టర్ ఎ.శరత్, సిఇ టి.వి. సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ ప్రశాంతి, ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు. 28వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే ఆర్జిత కల్యాణోత్సవంలో గృహస్తులు (ఇద్దరు) రూ.500లు చెల్లించి పాల్గొనవచ్చు. పాల్గొనే దంపతులకు ఒక ఉత్తరీయం, ఒక రవికెతో పాటు అన్నప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు.

**ప్రతిరోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు:** బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత, హరికథ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తనున్నారు. ఈ ఆలయంలో 2 చెరువులు ఉన్నాయి ఒకటి ఆలయ ప్రాంగణం లోపల, మరొకటి ఆలయం వెలుపల. భక్తుడు అన్నమయ్య తన 16 సంకీర్తనలతో సౌమ్యనాథ స్వామిని స్తుతించాడు.



## శాస్త్రోక్తంగా పాలరాతి నందీశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ

పొన్నూరు, జూలై 8,(ప్రభాతవార్త): పట్టణంలోని సాయినగర్‌లో కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో బుధవారం పాలరాతి నందీశ్వరుని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత శాస్త్రోక్తంగా జరిగింది. వడ్డమూడి సంఘమేశ్వర సిద్ధాంతి నేతృత్వంలో పలువురు వేదపండితులు, రుత్విక్కులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మందిరం కమిటి సభ్యులు షిరిడీలో సాయిబాబా వారి ముందు నంది ఉన్నట్లుగానే ఇక్కడ కూడా ఏర్పాటు చేసి భక్తులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అందుకు తోడు నేతాజీనగర్‌కు చెందిన దొంతిరెడ్డి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారన్నారు. ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయి సేవా మండలి సభ్యులు మాట్లాడుతూ ఇక్కడి బాబా మందిరం ఎంతో మహోన్నతమైనదని, ఎంతో మంది భక్తులు ఇక్కడి బాబా అనుగ్రహం పొందినవారేనన్నారు. ఇక్కడి బాబా అనుగ్రహంతో ఎంతో మంది ఉన్నతులుగా ఎదిగారన్నారు. శ్రీ షిరిడి సాయిబాబా మందిరానికి ఉన్న ప్రాధాన్యతను ఎక్కడా భంగం వాటిల్లకుండా పవిత్రతను కాపాడుతున్నామన్నారు. భక్తులు, దాతలు ముందుకు వచ్చి ఇక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు. ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్ సర్రాజు మధుసూదనరావు నేతృత్వంలో సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.



## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను మరో నెల రోజులు పొడిగించాలి

పొన్నూరు, జూలై 8,(ప్రభాతవార్త): ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఈ నెల 14వ తేదీ తర్వాత మరో నెల రోజులపాటు పొడిగించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇంటింటి సర్వేలో భాగంగా బిఎల్వోలు కొన్ని ప్రాంతాల్లో ఫారాలను ఆలస్యంగా ఇవ్వడం, కొన్ని చోట్ల రెండు ఫారాలు ఇవ్వాల్సి ఉండగా ఒకే ఫారం ఇవ్వడం, 2002కు సంబంధించిన ఓటర్ల జాబితా ఓటర్ల వద్ద అందుబాటులో లేకపోవడం, తదితర కారణాల వల్ల ఓటర్లు వారికి ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిచేయలేకపోయారన్నారు. ప్రస్తుతం ఓటు హక్కు పొందిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును నిలుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొంత మంది బిఎల్వోలకు ఈ కార్యక్రమంపై పూర్తి అవగాహన కూడా లేకుండటం కూడా మరో కారణమన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి, ఉత్తర ఆంధ్ర కన్వీనర్ రమేష్ పట్నాయక్, డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, ఇతర పౌర సంఘాల నాయకులున్నారు.



## 12న కథక్ నృత్య ప్రదర్శన

పొన్నూరు, జూలై 8,(ప్రభాతవార్త): ప్రతి మాసం వాణి దరహాస సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 6.30గంటలకు కథక్ నృత్య ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షుడు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్ (ఆడిటర్‌ప్రసాద్). స్థానిక బ్రాహ్మణ బజారులోని శ్రీ గాయత్రీ మందిరం-శంకరమఠంలో జరిగే ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. హైదరాబాదుకు చెందిన పార్క్స్ స్కూల్ ఆఫ్ పర్ఫామింగ్ ఆర్ట్స్ సంస్థ వ్యవస్థాపకురాలు పవన సాయి జీవన శిష్యబృందంచే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కిషన్, పి.రితిక్, టి.సర్గ, ఎమ్.విజేత పాల్గొని తమ కథక్ నృత్య ప్రదర్శనతో అలరించనున్నారని చెప్పారు. తెలుగు భాషాభిమానులు, సాహిత్యాభిమానులు, కళాకారులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బ్రాహ్మణ మహాసభ కోశాధికారి దేశిరాజు బాలగంగాధరతిలక్, విశ్రాంత తెలుగు పండితులు ఎం.కృష్ణశేఖర్, నాగలింగం హరిహరనంత్ తదితరులున్నారు.



## మాట తప్పని మడమ తిప్పని నాయకుడు వైఎస్సార్

పొన్నూరు, జూలై 8,(ప్రభాతవార్త): మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. పొన్నూరు పట్టణ, మండల పరిధిలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి అహర్నిశలు కృషి చేసిన నాయకుడు వైఎస్సార్ అని చెప్పారు. రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో అందించిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. వైఎస్సార్ చేపట్టిన అనేక కార్యక్రమాలు నేటికీ కొనసాగుతున్నాయంటే ఆయన ముందు చూపు ఏపాటిదో అర్థమవుతుందన్నారు. అంతటి మహోన్నత వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా విచారకరమన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత రుతాకేశ్వర్, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్వరరావు, మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు, నాయకులు దక్కుమళ్ళ రవి, షేక్ నాజర్, చింతలపూడి మురళీకృష్ణ, గేరా సంజీవ్, గోపిశెట్టి వాసు, ఈశ్వరయ్య, ఆరేటి మధు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులున్నారు.



## ఆర్టీసిని ప్రైవేట్‌పరం చేయొద్దు

పొన్నూరు, జూలై 8,(ప్రభాతవార్త): ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ఎపిఎస్ఆర్టీసి సంస్థను కాపాడుకునేందుకు ఆర్టీసి ఉద్యోగులు, కార్మికులతో పాటు ప్రజలు కూడా ముందుకు వచ్చి సంస్థను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్టీసి జెఎసి నాయకులు కోరారు. స్థానిక ఆర్టీసి డిపో వద్ద బుధవారం కార్మికులు, ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ఆర్టీసి సంస్థ తరపున కొనుగోలు చేసి ఆర్టీసీనే నిర్వహించేవిధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజలను సకాలంలో వారి గమ్యస్థానాలకు చేరవేస్తుందన్నారు. అలాంటి సంస్థను ప్రైవేట్ పరం చేయడం సరైన విధానం కాదన్నారు. సంస్థను కాపాడుకునేందుకు ఎందాకైనా ఉద్యమిస్తామన్నారు. తాము చేసే ఉద్యమం, నిరసన తదితర కార్యక్రమాలు ప్రభుత్వంపై వ్యతిరేకత కాదని, ఇది తమ జీవన్మరణ సమస్య అని చెప్పారు. మూసివేసిన డిపోలను తెరిపించాలని, పినాకిల్ కంపెనీతో ఒప్పందాలు వద్దన్నారు. పిఆర్సీ కమిటి వేసి, ఐఆర్ ప్రకటించాలన్నారు. డిఏ బకాయిలు చెల్లించాలన్నారు. స్త్రీ శక్తి సమస్యలు పరిష్కరించాలని, కొత్త బస్సులు నాలుగువేలు కొనుగోలు చేయాలని, ఖాళీగా ఉన్న 15వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు ఎవి బేగ్, ఎంఎస్‌రెడ్డి, ఎంఎన్‌రావ్, వై.శంకర్, ఆర్వీ రాజు, జె.వీరయ్య, పోతురాజు, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



## చేబ్రోలులో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

చేబ్రోలు(పొన్నూరు), జూలై 8,(ప్రభాతవార్త): మండల కేంద్రమైన చేబ్రోలు, మండలంలోని గ్రామాల్లో బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రోగులకు పండ్లు పంపిణీ చేయడం, అన్న సంతర్పణలు, తదితర



కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలో జరిగిన అన్నీ కార్యక్రమాల్లో అంబటి మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని ఒంటిచేత్తో రుచి చూపించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందన్నారు. 108,104,ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి అనేక పథకాల వల్ల నేటికీ రాజన్నను మరిచిపోలేకపోతున్నారన్నారు. తండ్రి ఆశయాలను పుణికిపుచ్చుకొని ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానాన్ని ఏర్పరచుకున్న ఏకైకా నాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రమేనన్నారు. 40శాతం ఓటు బ్యాంకు జగన్మోహనరెడ్డికి ఉందంటే ఆయన ఐదేళ్ళలో చేసిన సంక్షేమం, అబివృద్దే నిదర్శనమన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్మోహనరెడ్డిని గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి శేషిరెడ్డి, ఆళ్ళ శ్రీరామిరెడ్డి, పల్లెపాటి కోటేశ్వరరావు, తాటి హరికృష్ణ, భవనం పుల్లారెడ్డి, గట్టుపల్లి పోలేశ్వరరావు, యాతం మమత, శ్రీరెడ్డి, గాదె కేశవరెడ్డి, మాదిరెడ్డి అంజిరెడ్డి, దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖరరెడ్డి జయంతి

రేపల్లె, జూలై 8, ప్రభాతవార్త:నియోజకవర్గంలోని రేపల్లె టౌన్,రేపల్లె రూరల్,నగరం, నిజాంపట్నం,చెరుకుపల్లి మండలాల్లో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రేపల్లె నియోజకవర్గంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కేకులు





కట్ చేసి పంచిపెట్టారు.పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అమలైన ప్రజా సంక్షేమాన్ని గుర్తుచేసుకున్నారు.రేపల్లెలో వైకాపా సీనియర్ నేత, ప్రముఖ వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాసరావు మహిళలకు చీరలను పంపిణీ చేశారు.గుళ్లపల్లిలో వైకాపా రేపల్లె మాజీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.నగరం మండలంలోని బోరమాదిగపల్లి,చల్లమ్మ అగ్రహారం గ్రామాలలోని విద్యార్థులకు వైకాపా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ బ్యాగులను పంపిణీ చేశారు.నిజాంపట్నం మండలంలోని కొత్తపాలెంకు చెందిన దండుప్రోలు పార్వతమ్మ గుండె వ్యాధికి సంబంధించిన వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు పూర్తి చేయిస్తానని పీటా నాగమోహన్‌కృష్ణ హామీనిచ్చారు.2009లో రాజశేఖరరెడ్డి మృతితో పార్వతమ్మ కుమారుడు రమేష్ గుండెపాటుతో మృతి చెందారని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించినందున సహాయ సహకారాలు అందిస్తానని నాగమోహన్‌కృష్ణ వివరించారు.రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాలలో బేతపూడి కోటేశ్వరరావు,చిత్రాల ఓబేదు,కరేటి శేషగిరిరావు, వై.వెంకటరాంబాబు, కె.రవి,ఐ.రామకృష్ణ,సిహెచ్. నాగేంద్రబాబు,ఎం.చందన్‌నాగ్,మహిళా నాయకులు,వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పెదపులివర్రులో..** వేమూరు నియోజకవర్గం భట్టి ప్రోలు మండలంలోని పెదపులివర్రులో మాజీ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి దావూరి వెంకట లలిత,మల్లేశ్వరరావు, జోషికాంత్,బి.వరకుమార్,కె.గోపి, డి.సుధీర్,జె.పాండు, ఎస్.శ్రీను, ఎం.బాబూరావు,వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10న వాహనాల వేలం



రేపల్లె, జూలై 8, ప్రభాతవార్త:పట్టణంలోని రేపల్లె ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో ఈ నెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు వాహనాల బహిరంగ వేలం జరుగుతుందని సిఐ ఆర్.దివాకర్ తెలిపారు.బుధవారం ఆయన మాట్లాడుతూ బజాజ్ పల్సర్ బైక్,హోండా ఆక్టివా 125 బైక్‌లను వేలం వేస్తున్నట్లు చెప్పారు.2024,2025లలో నమోదైన కేసులలో అదుపులోకి తీసుకున్న వాహనాలను ఒంగోలు ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల ప్రకారం వేలం వేసేందుకు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.పూర్తి వివరాలకు ఫోన్‌లో(9440902476) సంప్రదించాలని ఆయన కోరారు.

## సర్ విధుల నుండి తప్పించండి మహాప్రభో

**- తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన**

ఎ కొండూరు, జులై 8, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎస్.ఐ.ఆర్ బిఎల్‌వో విధుల నుండి అంగన్‌వాడీ కార్యకర్తలను తప్పించాలని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో ఐసిడిఎస్ ఉద్యోగులు ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ విధులతో సతమతమవుతున్న కార్యకర్తలకు నెలకు జీతం గొర్రెతోక బెత్తెడు అన్నచందంగా ఉన్న పరిస్థితుల్లో సర్ విదుల సర్వే నిర్వహించాలని ప్రభుత్వం హుకుం జారీ చేయడం అన్యాయమని ఈ చర్యవల్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంరక్షణ బాలింతలు గర్భినీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం లాంటి విధులతో బిజీబిజీగా ఉండగా తిరిగి సర్ సర్వే విధులను అదనంగా అందించడంతో తమకు తలకు మించిన పనిభారంగా మారిందని తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విసన్నపేట సెక్టార్‌లోని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా ఈ సర్ విధుల నుండి తప్పించాలని తిరువూరు విసన్నపేట సెక్టార్లకు చెందిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నాగ్‌పూర్ షరీఫ్ తాజ్‌బాబా 104వ ఉర్స్ జెండా గంధ మహోత్సవం

ఎ కొండూరు, జులై 8, ప్రభాతవార్త : మహారాష్ట్రలోని నాగ్‌పూర్ షరీఫ్‌లో వేంచేసిన హుజూర్ హజరత్ సర్కార్ సయ్యద్ ముహమ్మద్ బాబా తాజుద్దీన్ తాజుల్ ఔలియా మహాత్ముల 104వ ఉర్స్ జెండా గంధ మహోత్సవం ఈ నెల 10 నుండి 16 వరకు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు బాబె ఎ బాగ్దాద్ అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా బాబా ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి, పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీబాబా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10న మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడ రైల్వే స్టేషన్ నుండి ట్రైన్ నెం.03252 ధనాపూర్ ఎక్స్‌ప్రెస్ నాగ్‌పూర్‌కు బయలుదేరుతున్నట్లు ఖాజా మొహియుద్దీన్ తెలిపారు. భారతదేశం నలుమూలల నుండి ప్రభావిత దేశాల్లో వివిధ ప్రాంతాల నుండి లక్షలాదిగా ఈ ఉర్స్ జెండా గంధ మహోత్సవంలో పాల్గొంటారని ఈ నెల 11 నుండి 15 వరకు కులమతాలకతీతంగా వచ్చే బాబా భక్తులకు నిరతాన్నదానం మహాదివ్య అన్నసమారాధన నాగ్‌పూర్ షరీఫ్‌లో నిర్వహిస్తున్నట్లు చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా ప్రకటనలో తెలిపారు.

## చీమలపాడులో ఘనంగా వైఎస్సార్ జయంతి

ఎ కొండూరు, జులై 8, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి వేడుకలు వైసిపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు భూక్యా గనియా, పార్టీ సీనియర్ నాయకుడు మోర్ల సాంబశివరావు, గ్రామ వైసిపి అధ్యక్షుడు ఎం.చినలక్ష్మయ్య, మాజీ సర్పంచ్ మోర్ల లక్ష్మి, చీపు సత్యనారాయణ, పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ జరిపారు.

## డాక్టర్ వైఎస్సార్ జనహృదయనేత.. వైసిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్‌నేత నరెడ్ల వీరారెడ్డి

ఎ కొండూరు, జులై 8, ప్రభాతవార్త :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఎ కొండూరు మండలం కంభంపాడు అట్లప్రగడ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ నాయకులు నరెడ్ల వీరారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా గనియా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి, గనియా నాయక్‌లు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పేద ప్రజల సంక్షేమానికి చేసిన కృషి మరువలేనిదని నేటికి డాక్టర్ వైఎస్సార్ పేద ప్రజల గుండెల్లో కొలువై వున్నాడని పేర్కొన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్, ముస్లీం మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్‌లు మానసపుత్రిక ఆరోగ్యశ్రీ లాంటి ఎన్నో వినూత్న పథకాలు ప్రవేశపెట్టిన జనహృదయనేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని వీరారెడ్డి గనియా తెలిపారు.

## డాక్టర్ వైఎస్సార్ యుగం స్వర్ణయుగం

ఎ కొండూరు, జులై 8, ప్రభాతవార్త : దివంగత మహానేత మాజీ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడని ఆరోగ్యశ్రీ వైఎస్సార్ మానసపుత్రిక అని ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి బిసి సెల్ ఉపాధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్డు) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు సెంటర్ బుధవారం డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాడ్డు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ యుగం స్వర్ణయుగమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పేద ప్రజల సంక్షేమానికి డాక్టర్ వైఎస్సార్ చేసిన కృషి అజరామరమని వైఎస్సార్ మనస్సున్న మారాజు అని రాడ్డు పేర్కొన్నారు. వైసిపి మండల యూత్ కన్వీనర్ చిమట రామకృష్ణ (రేజా) ఎంపిటిసి మెంబర్ మాజీ సర్పంచ్ కోట పుల్లారావు మాజీ సర్పంచ్ గంధం వెంకన్న చౌదరి గొల్లమందల ఎంపిటిసి మెంబర్ పిన్నిబోయిన మల్లేశ్వరరావు ధారావతు విజయ్, మాజీ జడ్పీటిసి మెంబర్ పాలం ఆంజనేయులు గ్రామ వైసిపి అధ్యక్షుడు కాలసాని వెంకటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ మర్సకట్ల వెంకటేశ్వరరావు మాజీ ఎంపిటిసి మెంబర్లు సర్పంచ్‌లు వైసిపి నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొని కేక్ కట్‌చేసి డాక్టర్ వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## డి.పి.ఆర్.ఓ.గా తలుపుల నాగేశ్వరరావు

విజయవాడ, జూలై 8 (ప్రభాతవార్త): సమాచార, పౌర సంబంధాల శాఖఎన్‌టీఆర్ జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డీపీఆర్‌వో)గాతలుపుల నాగేశ్వరరావు నియమితులయ్యారు. గతంలో మచిలీపట్నం, కాకినాడ జిల్లాలలో సమాచార, పౌర సంబంధాల శాఖలో వివిధ హోదాలలో పని చేసిన నాగేశ్వరరావు పశ్చిమగోదావరి జిల్లాలో సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు. పదోన్నతిపై ఎన్‌టీఆర్ జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డీపీఆర్‌వో)గా నియమితులై బుధవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నూతన డీపీఆర్‌వోకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రభుత్వం-ప్రజల మధ్య సమర్థవంతమైన వారధిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ విధానాలను వేగవంతంగా, కచ్చితంగా, విస్తృతంగా ప్రజలకు చేరవేసేలా కృషి చేయాలని సూచించారు. డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, వీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేయాలి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

విజయవాడ, జూలై 8 (ప్రభాతవార్త) : ఎస్సీ మోర్చాను రాష్ట్రంలో మరింత బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ మోర్చా చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించారు.ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూరాబోయే రోజుల్లో దళిత సాధికారత, సామాజిక న్యాయం, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మరింత చురుకుగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.దళితులను కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నాలురాష్ట్రంలో జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. దళితుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయ డప్పు కళాకారులు, వారి కళను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.

## పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే సంగం ధ్యేయం

పొన్నూరు, జూలై 8,ప్రభాతవార్త: పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా సంగం డెయిరీ పనిచేస్తోందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. జగ్గాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎంపిఎంఏసిఎస్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల రెక్కలతో ఏర్పాటైన సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. సంగం డెయిరీని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తూనే రైతు సంక్షేమాన్ని కూడా కొనసాగిస్తున్నామన్నారు. రైతుల ప్రయోజనం కోసమే అనేక సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులకు నాణ్యమైన సవేలందించడంతోపాటు ఈ నెల 11వ తేదీ నుంచి 10శాతం వెన్న గల పాలకు రూ.84నుండి రూ.86, ఆవుపాలకు ధర కేజీ ఘన పదార్థంకు రూ.310నుండి రూ.325కు పెంచడం జరిగిందన్నారు. పాల ఉత్పత్తిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగ్గాపురం పాల సొసైటీ భవన నిర్మాణానికి సంగం డెయిరీ నుండి రూ.4.50లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. జగ్గాపురం పాల సేకరణ కేంద్రంలో పాలు పోస్తున్న ఒక పాల ఉత్పత్తిదారుడు అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులకు సంగం డెయిరీ తరపున ప్రమాదబీమా కింద రూ.50వేలు, మట్టిఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందజేయడం జరిగిందన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సంగం డెయిరీ రూ.2,200కోట్లు టర్నోవర్‌కు తీసుకెళ్ళిన ఘనత నరేంద్రకుమార్‌కే దక్కుతుందన్నారు. సంగం డెయిరీ తరపున అనేక పాల పదార్థాలను తయారు చేసి మార్కెట్లో విక్రయాలు జరపడం శుభపరిణామమన్నారు. సంగం డెయిరీ అభివృద్ధికి ధూళిపాళ్ళ కుటుంబం చేస్తున్న మేలు ఎన్నటికీ మరవలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ డైరెక్టర్ పావులూరి శ్రీనివాసరావు, రీజినల్ మేనేజర్ పాతూరి ఆదినారాయణ, పాలకేంద్రం అధ్యక్షుడు ఎం.సాంబశివరావు తదితరులున్నారు.



## రెండు రోజుల పాటు ఆహార కమిషన్ విస్తృత తనిఖీలు

బాపట్ల,జులై8,ప్రభాతవార్త:ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ రెండు రోజుల పాటు జిల్లాలో పలు ప్రభుత్వ సంక్షేమ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలు, ప్రాథమిక పాఠశాలలు, జడ్పీ హైస్కూల్లు, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లు, కేజీబీవీ హాస్టళ్లు, బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించి ఆహార నాణ్యత, నిల్వలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.తనిఖీల్లో భాగంగా బుధవారం బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించారు.ఈ తనిఖీలలో విద్యార్థులు అందిస్తున్న భోజనం రుచిగా లేదని, తినేందుకు ఇబ్బందిగా ఉందని ఫిర్యాదు చేశారు. స్టాక్‌ను పరిశీలించగా సుమారు 250 గుడ్లు నాణ్యత కోల్పోయిన స్థితిలో ఉండటం గుర్తించారు. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరారు.కేజీబీవీ బాలికల హాస్టల్‌లో విద్యార్థులతో నేరుగా మాట్లాడిన జక్కంపూడి కిరణ్‌కు అన్నం గట్టిగా ఉంటోందని, సాంబార్ నాణ్యత బాగా లేకపోవడంతో భోజనం సరిగా తినలేకపోతున్నామని విద్యార్థులు తెలిపారు.ఈ అంశాలను అత్యంత సీరియస్‌గా తీసుకున్న జక్కంపూడి కిరణ్, పూర్తి స్థాయి విచారణ నిర్వహించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశంలో జక్కంపూడి కిరణ్ మాట్లాడుతూ, 2022లో నిర్ణయించిన మెస్ ఛార్జీలతో ప్రస్తుతం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం అందించడం కష్టసాధ్యమవుతోందని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని మెస్ ఛార్జీలను తక్షణమే పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం, నాణ్యమైన భోజనం అందించాలంటే మెస్ ఛార్జీల సవరణ అవసరమని ఆయన అన్నారు.ఈ పర్యటనలో సివిల్ సప్లైస్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, విద్యాశాఖ (డీఈఓ), వెల్ఫేర్ హాస్టల్స్ ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

పిట్టలవానిపాలెం,జులై08,ప్రభాతవార్త: పిట్టలవాని పాలెం మండల కేంద్రంలోని వైయస్ఆర్ ఐలాండ్ సెంటర్ నందు గాదె యువసేన ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆ మహనీయుని సేవలు నిరంతరం ప్రజల కోసం తపించిన తీరును గుర్తు చేసుకున్నారు. అనంతరం బాణాసంచా కాల్చి,అభిమానులకు మిఠాయిలు పంచి పెట్టారు. తదనంతరం పిట్టలవానిపాలెం ఎంపిడివో ఆఫీస్ నందు, మరియు పరిశవారిపాలెం, డేగలవారిపాలెం గ్రామాలలో ఉన్న స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ లు కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్,కుంచల వీర రాఘవరెడ్డి,డేగల రవి రెడ్డి, మెరుగు ధర్మారావు,నర్రా నాగశీను,అలవల అశోక్ రెడ్డి, పులుగు సుబ్బారెడ్డి,తుమ్మ శివారెడ్డి,కుంచల కిరణ్ కుమార్ రెడ్డి,గోవతోటి అజయ్ దొంతి మాను వెంకట రెడ్డి, బాల శివకృష్ణారెడ్డి వైయస్ఆర్ అభిమానులు,జగనన్న అభిమానులు మరియు గాదె యువసేన, వివిధ గ్రామాల పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## వైఎస్సార్ 77వ జయంతి

పిట్టలవానిపాలెం,జులై8,ప్రభాతవార్త: పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని బుధవారం వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దెందుకూరి సీతారామరాజు, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరు లీల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ చేబ్రోలు కృపానందం, రాష్ట్ర ఎస్సీ నాయకులు మండే విజయ్ కుమార్ పాల్గొని వైఎస్సార్ ప్రజాసేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆయన ప్రజలకు అందించిన సంక్షేమ పాలన, రైతులు, పేదల సంక్షేమానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు షేక్ మోలాలి, ఉపాధ్యక్షులు మురళి, బొలగాని సుబ్బారావు, వాలి శివారెడ్డి, ప్రసన్నరాజు, మహమ్మద్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వై.ఎస్.ఆర్. జయంతి వేడుకలు..

కర్లపాలెం,జులై08,ప్రభాతవార్త: కర్లపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బుధవారం ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం అయ్యిన కర్లపాలెం మార్కెట్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మండల కన్వీనర్ ఏడుకొండలు, వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం మండల



పరిధిలోని నర్రవారిపాలెం, గణపవరం, చింతాయపాలెం, పేరలి, యాజలి, బిదరుదిబ్బ, పాత నందాయపాలెం, కొత్త నందాయపాలెం, ఎం.వి.రాజుపాలెం, సమ్మెట వారి పాలెం తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల పార్టీ కన్వీనర్లు నాయకులతో కలిపి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన రాష్ట్ర కార్యదర్శి జయ భరత్ రెడ్డి, మండల యువజన అధ్యక్షుడు సాగర్, ప్రముఖ వ్యాపారవేత్త పేరాల వెంకట సురేష్, బెనర్జి, తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో 69.07 శాతం ఓటర్ల డిజిటలైజేషన్



రేపల్లె, జూలై 8, ప్రభాతవార్త:భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు ఓటర్ల నుండి పూర్తిచేసిన ఫారాలను స్వీకరించి 69.07 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేశారని ఎన్నికల నమోదు అధికారి, రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి తెలిపారు.బుధవారం ఆమె మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గంలో 2 లక్షల 28 వేల 161 మంది ఓటర్లు ఉండగా లక్షా 57 వేల 594 మంది ఓటర్లకు సంబంధించి డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని వివరించారు.రేపల్లె రూరల్ మండలంలో 74.65 శాతం,రేపల్లె అర్బన్‌లో 62.93 శాతం,నిజాంపట్నం మండలంలో 66.82 శాతం,నగరం మండలంలో 70.16 శాతం,చెరుకుపల్లి మండలంలో 69.51 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని ఆమె తెలిపారు.2 లక్షల 28 వేల 161 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారములు పంపిణీ చేసినందున సరిచూసుకుని బిఎల్‌వోలకు అందజేస్తే నిర్ణీత వ్యవధిలో డిజిటలైజేషన్ కార్యక్రమం పూర్తవుతుందని ఆమె కోరారు.



# సెమీ ఫైనల్‌కు జోకోవిచ్

**న్యూఢిల్లీ:** ది ఛాంపియన్‌షిప్స్‌లో అత్యంత సుదీర్ఘమైన క్వార్టర్‌ఫైనల్‌ను గెలిచిన తర్వాత, నోవాక్ జోకోవిచ్ తీవ్రంగా పోరాడి తన 55వ గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్‌కు, వింబుల్డన్‌లో వరుసగా ఎనిమిదవ సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. ఫెలిక్స్ ఆగర్‌అలియాసిమ్ నుండి గట్టి పోటీని తట్టుకుని, ఐదు గంటల పదిహేను నిమిషాల పోరులో 7-6(10), 3-6, 6-3, 6-7(4), 7-6(104) తేడాతో నాటకీయ విజయాన్ని సాధించడం ద్వారా జోకోవిచ్ రికార్డు స్థాయిలో 15వ సారి వింబుల్డన్ సెమీఫైనల్స్‌కు తిరిగి వచ్చాడు.

జోకోవిచ్ తన మొదటి వింబుల్డన్ సెమీఫైనల్ చేరిన 19 సంవత్సరాల తర్వాత, 39 సంవత్సరాల 51 రోజుల వయస్సులో తన 15వ సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. 1974లో ది ఛాంపియన్‌షిప్స్ ఫైనల్‌కు 39 సంవత్సరాల 246 రోజుల వయస్సులో చేరుకున్న ఆస్ట్రేలియాకు చెందిన కెన్ రోజ్‌వాల్ తర్వాత, ఓపెన్ శకంలో చివరి నలుగురిలోకి చేరిన రెండవ అత్యంత వయస్సు గల ఆటగాడిగా కూడా అతను నిలిచాడు. 24 సార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన 39 ఏళ్ల అతను, గత 50 ఏళ్లలో అత్యంత వయసున్న సెమీఫైనలిస్ట్‌గా నిలిచాడు. ఓపెన్ ఎరాలో 39 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉండి వింబుల్డన్ సెమీఫైనల్స్‌కు చేరిన కెన్ రోజ్‌వాల్ తర్వాత ఇతను కేవలం రెండవ వ్యక్తి మాత్రమే. అతను ఇప్పుడు ది ఛాంపియన్‌షిప్స్‌లో 107 మ్యాచ్ విజయాలు సాధించాడు. గత ఏడాది జరిగిన సెమీఫైనల్ పునరావృతంలో, జోకోవిచ్ ఇప్పుడు శుక్రవారం సిన్నర్‌ను ఎదుర్కోనున్నాడు.



ఆట

# వింబుల్డన్ జూ. క్వార్టర్స్‌కు అర్నవ్

**న్యూఢిల్లీ:** వింబుల్డన్ జూనియర్స్ 2026లో అర్నవ్ పాపర్‌కర్ బాలుర సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్ లోకి దూసుకెళ్లి, గత 36 ఏళ్లలో ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. 1990లో వింబుల్డన్ జూనియర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన చివరి భారత బాలుర సింగిల్స్ ఆటగాడు లియాండర్ పేస్. ఆ తర్వాత పేస్, ఫైనల్‌లో మార్కోస్ ఒండ్రుస్కాను 7-5, 2-6, 6-4 తేడాతో ఓడించి బాలుర సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. 18 ఏళ్ల పాపర్‌కర్ బుధవారం జరిగిన రౌండ్ ఆఫ్ 16లో జపాన్‌కు చెందిన ర్యో తబటాను ఓడించాడు. ఈ భారత ఆటగాడు కేవలం 52 నిమిషాల్లోనే వరుస సెట్లలో 6-2, 6-1 తేడాతో సునాయాస విజయాన్ని నమోదు చేశాడు.

అంతకుముందు, రౌండ్ ఆఫ్ 32లో అమెరికాకు చెందిన ప్రపంచ నంబర్ 3 కీటన్ హాన్స్‌ను 6-2, 6-3 తేడాతో ఓడించి పాపర్‌కర్ టెన్నిస్ వర్గాలను ఆశ్చర్యపరిచాడు. అతను గ్రేట్ బ్రిటన్‌కు చెందిన జోషువా క్రేజ్‌పై 6-2, 6-2 తేడాతో గెలిచి తన 2026 వింబుల్డన్ జూనియర్స్ ప్రచారాన్ని ప్రారంభించాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఒక్క సెట్‌ను కూడా కోల్పోలేదు. క్వార్టర్ ఫైనల్స్‌లో పాపర్‌కర్ తదుపరి అమెరికాకు చెందిన జోర్డాన్ లీ లేదా తనిష్క్ కొండూరిలలో ఒకరిని ఎదుర్కోనున్నాడు. వింబుల్డన్ జూనియర్స్‌లో బాలుర సింగిల్స్ టైటిల్‌ను కేవలం ముగ్గురు భారతీయులు రామనాథన్ కృష్ణన్ (1954), రమేష్ కృష్ణన్ (1979), పేస్ (1990) మాత్రమే గెలుచుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఫామ్‌తో పాపర్‌కర్ ఇప్పుడు ఆ వరుసలో తర్వాతి స్థానం కోసం బరిలోకి దిగాడు.



## వరల్డ్ నం.3 స్థానానికి మానవ్-మనుష్

**న్యూఢిల్లీ:** టేబుల్ టెన్నిస్‌లో భారత్ జోడీ మానవ్ థక్కర్-మనుష్ షా ప్రపంచ నెం. 3 స్థానానికి ఎగబాకారు. తాజా ర్యాంకింగ్‌లలో ఠక్కర్, షా ఒక స్థానం మెరుగుపడి, ఈ క్రీడా చరిత్రలోనే అత్యధిక ర్యాంకు సాధించిన భారతీయ ప్యాడ్లర్లుగా నిలిచారు. మొత్తం 3560 పాయింట్లతో ఠక్కర్, షా ఇప్పుడు ర్యాంకింగ్స్‌లో చైనాకు చెందిన లిన్ షిడాంగ్‌హువాంగ్ యుజెంగ్ (5510), ఫ్రాన్స్‌కు చెందిన అలెక్సిస్ లెబ్రూన్‌ఫెలిక్స్ లెబ్రూన్ (4058)ల తర్వాత స్థానంలో ఉన్నారు. ఇప్పటివరకు ప్రపంచ నెం.4 ర్యాంకుతో అత్యధిక ర్యాంకు సాధించిన భారతీయులుగా రికార్డు సృష్టించిన మణికా బాత్రా, అర్చన కామత్‌ల మాజీ మహిళల డబుల్స్ జోడీని అధిగమించి, గుజరాత్‌కు చెందిన ఈ ద్వయం ఇప్పుడు భారత టేబుల్ టెన్నిస్‌లో ఒక సరికొత్త స్థాయికి చేరుకుంది. నాలుగేళ్ల క్రితం 2022లో వారు ఈ ఘనతను సాధించారు. మరోవైపు, బాత్రా సత్యన్ జ్ఞానశేఖరన్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రపంచ నెం.5 ర్యాంకును కూడా సాధించాడు. ఠక్కర్ మరియు షా యొక్క ర్యాంకింగ్ పాయింట్లలో అధిక భాగం 2026 సింగపూర్ స్మాష్ నుండి వచ్చాయి, అక్కడ వారు సెమీఫైనల్‌కు చేరుకుని 900 పాయింట్లను సాధించారు. వారు ఇటీవల జరిగిన 2026 యూఎస్ స్మాష్ టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు కూడా చేరుకున్నారు, దీనివల్ల వారికి అదనంగా 580 పాయింట్లు లభించి ప్రపంచ ర్యాంకుకు ఎగబాకారు. వారి ఇతర ముఖ్యమైన ఫలితాలలో 2025 డబ్ల్యూటిటి స్టార్ కంటెండర్ ఫోజ్ డో ఇగువాకులో రన్నరప్ స్థానం (420 పాయింట్లు), మరియు 2026 కంటెండర్ లాగోస్‌లో టైటిల్ విజయం (400 పాయింట్లు) ఉన్నాయి.

# శాంసన్‌కు కీలక బాధ్యతలు

## అర్ధరాత్రి బిసిసిఐ సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు చారిత్రాత్మక పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ ఘోర ఓటమి క్రికెట్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడిన తర్వాత భారత జట్టు ప్రదర్శన నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లు, ఆ తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి మూడు మ్యాచ్‌లు, ఇలా వరుసగా ఐదు పోరాటాల్లో కనీసం ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేక చతికిలపడింది.

ముఖ్యంగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20లో కేవలం 76 పరుగులకే కుప్పకూలి, 125 పరుగుల భారీ తేడాతో అవమాన పాలవడం భారత క్రికెట్ చరిత్రలోనే ఒక చేరని మచ్చగా మిగిలిపోయింది. ఈ ఘోర వైఫల్యంపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రస్తుత టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ల వ్యూహాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. మూడో టీ20 ఓటమి వెంటనే, బీసీసీఐ అర్ధరాత్రి ఆన్‌లైన్ వేదికగా అత్యవసరంగా సమావేశమయ్యారు. జట్టును మళ్లీ విజయాల బాట పట్టించడం ఎలా అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించి జట్టులో పెను మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రపంచకప్ లాంటి ఒత్తిడితో కూడిన టోర్నీలో అద్భుతంగా రాణించి, భారత్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన సంజూ శాంసన్‌ను అసలు జట్టు నుంచి ఎందుకు పక్కన పెట్టారంటూ సెలెక్టర్లను గట్టిగా ప్రశ్నించినట్లు సమాచారం.

దీంతో పాటు, ప్రస్తుత ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీలు కనీసం సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్ట్రైక్ రొటేట్ చేయలేకపోతున్నారని, కేవలం భారీ షాట్లకే పరిమితమవుతున్నారని విమర్శలు వచ్చాయి. అలాగే జట్టులో శ్రేయస్ అయ్యర్ మినహా మిగిలిన ప్రధాన బ్యాటర్లంతా ఎడమచేతి వాటం వారే కావడం కూడా జట్టు సమతుల్యతను దెబ్బతీస్తోందని బోర్డు అభిప్రాయపడింది.


దీంతో సంజూ శాంసన్‌కు ఇకపై టీ20 తుది జట్టులో (ప్లేయింగ్ 11) నిరంతరం అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. మూడో స్థానం (వన్ డౌన్) నుంచి ఇషాన్ కిషన్‌ను తప్పించి, ఆస్థానంలో సంజూను బరిలోకి దించనున్నారు.



శాంసన్ పిచ్ పరిస్థితిని బట్టి అటు క్లాస్ ఇన్నింగ్స్, ఇటు మాస్ హిట్టింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పగల సమర్థుడు. అంతేకాకుండా, బ్యాటింగ్ ఆర్డర్‌లో కుడి, ఎడమచేతి వాటం కలయిక (రైట్‌లెఫ్ట్ కాంబినేషన్) కుదురుతుందని బీసీసీఐ భావిస్తోంది. ఇకపై టీ20 జట్టు ఎంపికలో ప్రధాన కోచ్, కెప్టెన్ల జోక్యం అస్సలు ఉండకూడదని బీసీసీఐ కరాఖండిగా తేల్చిచెప్పింది.



# ఐసిసి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాల్లో ఇషాన్, అభిషేక్



**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ ఆధిపత్యం ప్రదర్శించడంతో పలువురు ఆటగాళ్లు గణనీయంగా పురోగతి సాధించినప్పటికీ, తాజా ఐసీసీ పురుషుల టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ అగ్ర రెండు స్థానాలను నిలబెట్టుకున్నారు.

ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ర్యాకింగ్స్‌లో రెండో టీ20లో 46 బంతుల్లో అజేయంగా 76 పరుగులు చేసి ఇంగ్లండ్‌ను విజయపథంలో నడిపించిన జాకబ్ బెథెల్, టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏడు స్థానాలు ఎగబాకి 8వ స్థానానికి చేరుకున్నాడు. దీంతో అతను అత్యంత వేగంగా పురోగమించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. రెండో మ్యాచ్‌లో 3/33తో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత, మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఘనవిజయంలో అజేయంగా 41 పరుగులు చేయడంతో సామ్ కర్రన్ మూడు విభాగాల్లోనూ పురోగతి సాధించాడు. అతను టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 12 స్థానాలు ఎగబాకి 108వ స్థానానికి, బౌలర్లలో మరో 12 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 71వ స్థానానికి, మరియు ఆల్‌రౌండర్ల జాబితాలో ఆరు స్థానాలు ముందుకు వెళ్లి సంయుక్తంగా 13వ స్థానానికి చేరుకున్నాడు.

మూడో టీ20లో 2/14 గణాంకాలు నమోదు చేసిన సీనియర్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్, టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం పైకి ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. ఈ సిరీస్‌లో బంతితో రాణించిన విల్ జాక్స్ కూడా పురోగతి సాధించి, ఆరు స్థానాలు ఎగబాకి 7వ స్థానంతో టాప్ 10లోకి ప్రవేశించాడు. టెస్టులో ఏకైక ఐదు వికెట్ల ప్రదర్శనను నమోదు చేసిన ఫాస్ట్ బౌలర్ అసిథా ఫెర్నాండో, బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరుకున్నాడు.

## ఇపిఎఫ్ చందాదారులకు వడ్డీచెల్లింపులు

**న్యూఢిల్లీ,జులై 8:** ఈపీఎఫ్‌వో ఖాతాదారులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వడ్డీ చెల్లింపుప్రారంభించింది. ఈపీఎఫ్ లబ్ధిదారులకు 8.25 శాతం వడ్డీని సంస్థ చెల్లిస్తోంది. ఈ పాటికే కొందరి ఖాతాల్లోకి వడ్డీ జమ అయింది. దశలవారీగా ఈ వడ్డీ చెల్లింపు జరుగుతున్నట్లు ఈపీఎఫ్‌వో సంస్థ తెలిపింది. దాదాపు 8 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ వడ్డీ జమకానుంది. ఖాతాదారులకు



దీనికి సంబంధి' జమ అయిన నగదును తమ ఖాతాల్లో చూసుకోవచ్చు. అందరికీ జమ కావడానికి కాస్త సమయం పడుతుందని సంస్థ తెలిపింది. వార్షిక వడ్డీ 8.25 శాతం చెల్లించాలని సంస్థ క్షేత్రస్థాయి ఆఫీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ ఎవరి ఖాతాలో అయినా వడ్డీ జమకాకుంటే కంగారు పడాల్సిన అవసరం లేదని, దశలవారీగా వడ్డీ జమ అవుతుందని వివరించింది. వడ్డీ జమ అయిన తర్వాత తమ కార్పస్‌లో పెరిగిన నగదును చూసుకోవచ్చు. ఖాతాదారులు తమవడ్డీ, బ్యాలెన్స్ వివరాల్ని ఇలా చెక్‌చేసుకోవచ్చు. యూఏఎన్ నెంబర్, పాస్‌వర్డ్ ద్వారా ఈపీఎఫ్‌వో మెంబర్ పాస్‌బుక్ పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి వివరాలు తెలుసుకోవచ్చు. అలాగే, ఉమాంగ్ యాప్ ద్వారా పాస్‌బుక్ సెక్షన్‌లోకి వెళ్లి బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. ఈపీఎఫ్‌వో బ్యాలెన్స్ చెక్ చేసుకోవడానికి మిస్డ్ కాల్ అలర్ట్ కూడా ఉంది. ఖాతాదారులు తమ రిజిష్టర్డ్ మొబైల్ ద్వారా 9966044425 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ఎస్ఎంఎస్ రూపంలో బ్యాలెన్స్ సమాచారం అందుతుంది.

అలాగే, 77382 99899 నెంబర్‌కు రిజిష్టర్డ్ మొబైల్ నుంచి మెసేజ్ పంపడం ద్వారా కూడా బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. అయితే, దీనికోసం ముందుగా యూఏఎన్ నెంబర్‌ను పాన్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వంటి వివరాలతో లింక్ చేసుకుని ఉండాలి.

**వాణిజ్యం**



## అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం:

# స్టాక్ మార్కెట్లలో భారీ పతనం

### ఇన్వెస్టర్లకు రూ.7.89 లక్షల కోట్ల నష్టం

**ముంబయి,జులై 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిందని ప్రకటించిన వెనువెంటనే ప్రపంచ మార్కెట్లపై ఒత్తిడిపెరింగింది. భారతీయ స్టాక్ మార్కెట్లపైనా తీవ్ర ప్రభావం చూపాయి. బుధవారం దేశీయ ఈక్విటీ సూచీలు మార్చి 30 తర్వాత అత్యంత భారీ ఒక్కరోజు పతనాన్ని నమోదు చేయగా, పెట్టుబడిదారుల సంపద సుమారు రూ.7.89 లక్షల కోట్లు ఆవిరైంది.బీఎస్ఈ గణాంకాల ప్రకారం, బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో ఇన్వెస్టర్ల మార్కెట్ విలువ రూ.7.89 లక్షల కోట్లు తగ్గింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 సూచీ 516.65 పాయింట్లు కోల్పోయి 23,882.05 వద్ద ముగిసింది. అదే సమయంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,677.12 పాయింట్లు క్షీణించి 76,503.60 వద్ద స్థిరపడింది. మార్కెట్ పతనంలో ప్రధానంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాల షేర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీ పతనానికి అత్యధికంగా కారణమైన షేర్లలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టీ), భారతి ఎయిర్‌టెల్ ఉన్నాయి.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక్కటే నిఫ్టీ సూచీ నుంచి 66.38 పాయింట్లు తగ్గించగా, ఐసీఐసీఐ బ్యాంక్ 55.64 పాయింట్లు, రిలయన్స్ ఇండస్ట్రీస్ 50.30 పాయింట్లు, ఎల్ అండ్ టీ 26.79 పాయింట్లు, భారతి ఎయిర్‌టెల్ 23.53 పాయింట్లు తగ్గించాయి.మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతాయన్న ఆందోళనలతో పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలకు దిగడంతో సూచీలు ఒక్కరోజులోనే భారీ నష్టాలను చవిచూశాయి. బుధవారం ట్రేడింగ్‌లో దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టాలతో ముగిశాయి.నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ అత్యధికంగా 2.72 శాతం క్షీణించింది. నిఫ్టీ బ్యాంక్ 2.51 శాతం పడిపోయింది. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 2.49 శాతం నష్టపోయింది.నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 2.45 శాతం,నిఫ్టీ రూరల్ 2.34 శాతం,నిఫ్టీ మీడియా 2.31 శాతం,నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ చెరో 2.23 శాతం,నిఫ్టీ కన్సంప్షన్ 2.07 శాతం క్షీణించాయి. నిఫ్టీ రియాల్టీ 1.87 శాతం, నిఫ్టీ ఇండియా డిఫెన్స్ 1.67 శాతం, నిఫ్టీ ఐటీ 1.37 శాతం, నిఫ్టీ ఎనర్జీ 1.26 శాతం, నిఫ్టీ ఫార్మా 0.97 శాతం, నిఫ్టీ మెటల్ 0.91 శాతం నష్టాలతో ముగిశాయి. ఓఎన్‌జీసీ, బజాజ్ ఆటో, హిందాల్కో షేర్లు స్వల్ప లాభాలు నమోదు చేసినప్పటికీ, విస్తృత స్థాయి అమ్మకాల ఒత్తిడిని తట్టుకోలేకపోయాయి. అమెరికాఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో మార్కెట్లలో ఆందోళనలు మరింత పెరిగాయి.

## ఒక్కనెలలో 60 కోట్లకుపైగా యుపిఐ లావాదేవీలు




**న్యూఢిల్లీ,జులై 8:** స్మార్ట్‌ఫోన్‌లలోని వేలిముద్ర, ముఖ గుర్తింపు ద్వారా యూపీఐ చెల్లింపులకు అనుమతి ఇచ్చే బయోమెట్రిక్ ధృవీకరణ ఫీచర్ ఎంతో మేలుచేస్తోందని ఎన్‌పిసిఐ వెల్లడించింది. యూపీఐ చెల్లింపుల్లో బయోమెట్రిక్ ధృవీకరణ వినియోగం పెరుగుతుండటం, సులభమైన, వేగవంతమైన మరియు సమర్థవంతమైన చెల్లింపు విధానాలపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నదానికి నిదర్శనమని ఎన్‌పీసీఐ గ్రోత్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోహిని రాజోలా పేర్కొన్నారు.జూన్ నెలలో ఈ విధానం ద్వారా 60 కోట్లకు పైగా లావాదేవీలు నమోదయ్యాయని, యూపీఐలో రుపే క్రెడిట్ కార్డు చెల్లింపులతో పాటు పలు వినియోగాల్లో ఈ సదుపాయానికి మంచి ఆదరణ లభిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇప్పటికే అనేక బ్యాంకులు, యూపీఐ యాప్‌లు తమ వినియోగదారులకు బయోమెట్రిక్ ధృవీకరణ సౌకర్యాన్ని అందిస్తున్నాయని, భద్రతతో పాటు సౌలభ్యం కారణంగా మరింత మంది ఈ విధానాన్ని ఎంచుకుంటారని ఎన్‌పీసీఐ ఆశాభావం వ్యక్తం చేసింది. ఎన్‌పీసీఐ ప్రకారం, రోజువారీ డిజిటల్ చెల్లింపుల కోసం యూపీఐ వినియోగదారులు బయోమెట్రిక్ ఆధారిత ధృవీకరణను వేగంగా స్వీకరిస్తున్నారు. దీంతో డిజిటల్ చెల్లింపులు మరింత వేగవంతంగా, సులభంగా, వినియోగదారులకు అనుకూలంగా మారుతున్నాయి.వ్యక్తులమధ్య, వ్యక్తులనుంచి వ్యాపారులకు జరిపే యూపీఐ చెల్లింపులు ఎంతో సులువుగా జరుగుతున్నట్లు తెలిపింది. యూపీఐ ద్వారా జరిగే రుపే క్రెడిట్ కార్డు చెల్లింపులకు కూడా బయోమెట్రిక్ ధృవీకరణను అందుబాటులోకి తీసుకురావడంతో, యూపీఐ పిన్ నమోదు చేయాల్సిన అవసరం లేకుండానే క్రెడిట్ కార్డు చెల్లింపులను పూర్తి అవుతాయి. దీంతో సేవింగ్స్ ఖాతా చెల్లింపుల మాదిరిగానే క్రెడిట్ లావాదేవీలు కూడా వేగంగా పూర్తవుతున్నాయి.

## కృత్రిమమేధ ఖర్చులతో మైక్రోసాఫ్ట్ పొదుపు మంత్రం

**శాన్‌ఫ్రాన్సిస్కో,జులై 8:** ఏఐ ఖర్చుల భారం అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ పొదుపు కార్యాచరణ అనుసరిస్తోంది. మైక్రోసాఫ్ట్ గత కొంతకాలంగా తన యాప్స్‌లో ఓపెన్ ఏఐ, ఆంత్రోపిక్ సంస్థల ఏఐ మోడల్స్‌ను వినియోగిస్తోంది. అయితే, ఇటీవల వీటిని పక్కన పెట్టి సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్‌ను యాప్స్‌లో వినియోగిస్తున్నట్టు సమాచారం. ఎక్సెల్, ఔట్‌లుక్ వంటి వాటిల్లో ప్రస్తుతం ఎమ్ఏఐ మోడల్ యూజర్ల ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నట్టు తెలుస్తోంది. అయితే, ఈ వార్తలపై మైక్రోసాఫ్ట్ ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. మైక్రోసాఫ్ట్ సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్ ప్రస్తుతం సంస్థలోని కొన్ని పనులను మాత్రమే చేస్తున్నాయి. సొంత ఏఐ మోడల్స్ వైపు మైక్రోసాఫ్ట్ మళ్లుతోందంటే వాటి సామర్థం గతంలో కంటే మెరుగైనట్టేనని నిపుణులు చెబుతున్నారు. మరింత తక్కువ ఖర్చుతో వీటిని మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేయగలుగుతోందని అంటున్నారు. సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్ వినియోగాన్ని పెంచుతున్నామని మైక్రోసాఫ్ట్ ఏఐ విభాగం చీఫ్ సులేమాన్ జూన్ లోనే వెల్లడించారు.





## పసిడి, వెండి ఇటిఎఫ్‌లకు ట్రంప్ షాక్!

**ముంబయి,జులై 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలతో ప్రపంచ ఆర్థిక మార్కెట్లు ఒక్కసారిగా ఒత్తిడికి గురయ్యాయి. సురక్షిత పెట్టుబడులుగా భావించే బంగారం, వెండి ఆధారిత ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో భారీ అమ్మకాలు జరిగి 3 శాతం వరకు క్షీణించాయి. దలాల్ స్ట్రీట్‌లో విస్తృత స్థాయిలో అమ్మకాల ఒత్తిడి, పెట్టుబడిదారుల ఆందోళన ఈ పతనానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.బంగారం ఈటీఎఫ్‌లలో ప్రుడెన్షియల్ గోల్డ్ ఈటిఎఫ్ 1.6 శాతం క్షీణించి రూ.121.01 వద్ద ట్రేడవగా, కోటక్ గోల్డ్ ఈటిఎఫ్ 1.44 శాతం పడిపోయి రూ.118కు చేరుకుంది. డీఎస్పీ గోల్డ్ ఈటిఎఫ్ కూడా 1.53 శాతం తగ్గి రూ.137.27 వద్ద ట్రేడైంది. వెండి ఈటీఎఫ్‌లలో నష్టాలు మరింత తీవ్రంగా కనిపించాయి. మోతీలాల్ ఓస్వాల్ సిల్వర్‌ఈటిఎఫ్ 3.19 శాతం పడిపోయి రూ.216.93కు చేరుకోగా, మిరాయ్ అసెట్ సిల్వర్ ఇటిఎఫ్ 3 శాతానికి పైగా క్షీణించి రూ.213.48 వద్ద ట్రేడైంది. డీఎస్పీ సిల్వర్ ఈటిఎఫ్ కూడా 3.17 శాతం తగ్గి రూ.211.17కు చేరింది. డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మూలధన, ఈక్విటీ, కమోడిటీ, ఆర్థిక మార్కెట్లపై తీవ్రభారం మోపాయి. బ్యారెల్‌కు 70 డాలర్ల దిగువకు చేరిన ముడి చమురు ధరలు మళ్లీ ఒక్కసారిగా పెరిగాయి. అంతర్జాతీయ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ ధర 6.5 శాతం పెరిగి బ్యారెల్‌కు 78.9 డాలర్లకు చేరుకోగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ధర 6.49 శాతం పెరిగి బ్యారెల్‌కు 75.01 డాలర్ల వద్ద ట్రేడైంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ఆగస్టు గోల్డ్ ఫ్యూచర్స్ ధర 10 గ్రాములకు రూ.2,240 లేదా 1.5 శాతం తగ్గి రూ.1,43,037కు చేరుకుంది. సెప్టెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ కిలోకు రూ.7,307లేదా క్షీణించి రూ.2,23,550వద్ద ట్రేడయ్యాయి.

## రాబడులు పెరిగినా లాభాల మార్జిన్‌లపై ఒత్తిళ్లు

### మోర్గాన్‌స్టేన్లీ, జెఫరీస్ బ్రోకరేజెస్ అంచనాలు

**న్యూఢిల్లీ,జులై 8:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత కార్పొరేట్ సంస్థలరాబడులు వృద్ధిపెరుగుతాయని అయితే ఇంధనం మరియు ముడిసరుకు ధరల పెరుగుదల కారణంగా పలు రంగాల్లో లాభాల మార్జిన్లు ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు జెఫరీస్ , మోర్గాన్ స్టాన్లీ తమ త్రైమాసిక అంచనాల్లో పేర్కొన్నాయి. జెఫరీస్ అంచనా ప్రకారం, చమురుగ్యాస్, లోహాలు, ఆర్థిక సేవల రంగాలను మినహాయించి తమ కవరేజ్‌లో ఉన్న కంపెనీల ఆదాయ వృద్ధి వార్షిక ప్రాతిపదికన 16 శాతానికి చేరుకునే అవకాశం ఉంది. ఇది గత 13 త్రైమాసికాల్లో అత్యధిక వృద్ధి. త్రైమాసిక ప్రాతిపదికన కూడా ఆదాయం 2 శాతం పెరగవచ్చని అంచనా వేసింది. ఇదే సమయంలో చమురు గ్యాస్, లోహాలను మినహాయించి కంపెనీల లాభాలు వార్షికంగా 12 శాతం వృద్ధి నమోదు చేసే అవకాశం ఉందని తెలిపింది.




బ్యాంకింగ్ రంగంలో ట్రెజరీ ఆదాయాన్ని మినహాయిస్తే కీలక రాబడులు సుమారు 15 శాతం పెరగనున్నాయని జెఫరీస్ అంచనా వేసింది. రుణాల పంపిణీ బలంగా ఉండటం, చెడు రుణాల వ్యయం తగ్గడం దీనికి ప్రధాన కారణాలుగా పేర్కొంది. అయితే నికర వడ్డీ మార్జిను స్వల్పంగా తగ్గుతాయి. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు కూడా బలమైన ఫలితాలు నమోదు చేయనున్నాయని, గృహ రుణ సంస్థలు, ఎస్‌బీఐ కార్డ్స్‌ను మినహాయిస్తే లాభాలు 25 శాతానికి పైగా పెరగవచ్చని అంచనా వేసింది. రుణాల వృద్ధి, స్థిరమైన నికర వడ్డీ మార్జిన్లు, తగ్గిన క్రెడిట్ వ్యయాలు దీనికి దోహదం చేయనున్నాయని పేర్కొంది.

టెలికాం రంగంలో భారతి ఎయిర్‌టెల్ మరోసారి బలమైన పనితీరును కొనసాగిస్తూ సుమారు 15 శాతం వృద్ధి అంచనావేసింది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో మార్కెట్ ఒడిదుడుకులు పెరగడంతో ఫ్యూచర్స్, ఆప్షన్స్ ట్రేడింగ్ వాల్యూమ్స్ పెరిగాయని, దీని ఫలితంగా బీఎస్ఈ, ఎంసీఎక్స్ వంటి ఎక్స్ఛేంజ్‌ల లాభాలు గత ఏడాదితో పోలిస్తే 1.6 నుంచి 2 రెట్లు పెరిగే అవకాశం ఉందని జెఫరీస్ పేర్కొంది.క్విక్ కామర్స్ వ్యాపారాల లాభదాయకత మెరుగుపడటంతో ఇంటర్నెట్ కంపెనీల మార్జిన్లు కూడా పెరగనున్నాయి. ఎటర్నల్, నైకా కంపెనీలకు ఇది అనుకూలంగా ఉండగా, పీబీ ఫిన్‌టెక్‌పై ఆపరేటింగ్ లెవరేజ్ ప్రభావం కొంత ప్రతికూలంగా ఉండవచ్చని అంచనా వేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14